www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
మంగళవారం 25 ఫిబ్రవరి 2025
సంపుటి :06 సంచిక : 268 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH



సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్

2 లో..

## భారత్ మాటలే కాదు..చేతల్లో చూపిస్తున్నాం

- వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న దేశం
- ప్రపంచ బ్యాంక్ వ్యాఖ్యలను గుర్తు చేసిన ప్రధాని
- గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్‌లో ప్రధాని మోడీ

2 లో..

భోపాల్,ఫిబ్రవరి24( వెలుతురు):
భారత్ మాటలకే పరిమితం కావడం లేదని, చేతల్లోను చూపిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. భారత్ ఆర్థికరంగంలో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా కొనసాగు తోందని ప్రపంచ బ్యాంకు చెప్పిందని గుర్తుచేశారు.







# ఎస్సీ వర్గీకరణలో చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం

- తెలంగాణ పనుల్లో మోకాలడ్డుతున్న బిజెపి
- కెసిఆర్ అప్పలకుప్ప చేసి వెల్లారు
- కెసిఆర్ అరెస్ట్ కాకుండా అడ్డుకుంటున్నారు
- ఎమ్మెల్సీ ప్రచారంలో సిఎం రేవంత్ విమర్శలు

కరీంనగర్,ఫిబ్రవరి24( వెలుతురు):
ఎస్సీ వర్గీకరణ అంశంలో చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో పట్టభద్రులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాజీ ముఖ్యమంత్రి



కేసీఆర్ హయాంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా దిగజారిందో వివరించారు. మిగులు బడ్జెట్‌తో ఉన్న

- నరేందర్‌రెడ్డి పట్టభద్రులకు ప్రభుత్వానికి వారధిగా ఉంటాడు
- కాంగ్రెస్ పార్టీని బలహీనపర్చేందుకు కుట్రలు
- ఫామ్‌హౌస్‌కే కేసీఆర్ పరిమితం
- బీఆర్ఎస్ ఎవరికి ఓటు వేయాలో బహిర్గతం చేయాలి
- పోటీకి నిలపడనివారే ఎలా ప్రశ్నిస్తారు : సీఎం రేవంత్‌రెడ్డి

తెలంగాణను కేసీఆర్ పాలనలో రూ.7 లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అప్పుల వల్ల రాష్ట్రం ప్రతినెలా రూ.600 కోట్ల వడ్డీ చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇది గత ప్రభుత్వ నిర్లక్ష్య పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఉద్యోగులకు ఎప్పుడూ మొదటి తేదీన వేతనాలు ఇవ్వలేదని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయకుండా, కొత్త నోటిఫికేషన్లు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేశారని అన్నారు. ఆయన పాలనలో నిరుద్యోగ యువత తీవ్రంగా నష్టపోయిందని, వారికి ఉద్యోగ అవకాశాలు

2 లో..

# ప్రపంచ అగ్రశ్రేణి నగరాల్లో ఒకటిగా హైదరాబాద్

- ఆమ్ జెన్ రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం
- ఆమ్‌జెన్ రాకతో టెక్నాలజీ హబ్‌గా మరింత బలపడిన హైదరాబాద్ నగరం
- మాదాపూర్ లో ఆమె జెన్ ఇండియా ఫెసిలిటీ సైట్ ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

( రాపర్తి భాస్కర్ గౌడ్)
వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 24:
బయోటెక్నాలజీ రంగంలో అగ్రశ్రేణి సంస్థ ఆమ్‌జెన్ ఇండియా ఫెసిలిటీ



సైట్‌ను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రారంభించారు. గత ఆగస్టులో అమెరికా పర్యటించిన సందర్భంగా ఆమ్‌జెన్ తో ప్రభుత్వం ఒప్పందం చేసుకోగా, తాజాగా మాదాపూర్‌లో ఆమ్‌జెన్ ఇండియా ఫెసిలిటీ సైట్‌ను ప్రారంభించింది. ఈ సెంటర్‌ను ప్రారంభించిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రపంచంలో ప్రఖ్యాతిగాంచిన బయోటెక్నాలజీ కంపెనీల్లో ఒకటైన ఆమ్‌జెన్ తన మొట్టమొదటి అభివృద్ధి కేంద్రాన్ని హైదరాబాద్‌లో స్థాపించడం ఎంతో గర్వంగా ఉందని అన్నారు.

2 లో..



## వన్యప్రాణుల సంరక్షణకు కట్టుబడి ఉన్నాం

- 8వ రాష్ట్ర వన్యప్రాణుల సంరక్షణ బోర్డు సమావేశంలో మంత్రి కొండా సురేఖ.

హైదరాబాద్, వెలుతురు 24 ఫిబ్రవరి 2025:
అటవీ, పర్యావరణ , దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గారి అధ్యక్షతన సోమవారం రాష్ట్ర సచివాలయంలో 8వ రాష్ట్ర వన్యప్రాణుల సంరక్షణ బోర్డు (ఎస్ బి డబ్ల్యూ ఎల్) సమావేశం జరిగింది. ఈ

# చేసిన అభివృద్ధిని విస్మరించి విమర్శలా..?

- కెసిఆర్‌పై బురదజల్లడమే కాంగ్రెస్ పనా
- తెలంగాణ విముక్తి తరహాలో కాంగ్రెస్ విముక్తి
- కెసిఆర్ ఎత్తిన పిడికిలితోనే ఇది సాధ్యం
- బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వెల్లడి

నిజామాబాద్,ఫిబ్రవరి24( వెలుతురు):
తెలంగాణకు విముక్తి దక్కినట్లే కాంగ్రెస్ పాలన నుంచి ముక్తి కలగాల్సి ఉందని బిఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కవిత అభిప్రాయపడ్డారు. కేవలం ఏడాది కాలంలోనే తెలంగాణ ఆగమయ్యిందని అన్నారు. అభివృద్ధి వెనక్కి పోయిందన్నారు.

2 లో..



# మీరు విచారణ చేస్తూ... మమ్ముల్ని అరెస్ట్ చేయమంటారా?



- దోషులందరినీ బొక్కలో వేస్తాం
- ఓటమి భయం సీఎంలో కన్పిస్తోంది
- సర్వేలన్నీ కాంగ్రెస్ కు 3వ స్థానమేనని తేల్చేశాయి
- అందులో ఓడినా, గెలిచినా పోయేదేమీ లేదంటున్నారు
- దమ్ముంటే బీఆర్ఎస్ స్కాంలన్నీ సీబీఐకి అప్పగించండి
- బీసీ జాబితాలో ముస్లింలందరినీ కలిపి బీసీలకు అన్యాయం చేస్తూ కూడా మేలు చేసినట్లు అబద్ధాలాడతారా?
- మీరు చీకటి ఒప్పందాలు చేసుకుని మాపై బురద చల్లుతారా?
- సర్కార్ కు ధోకా లేకుంటే ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి ఎందుకొచ్చినట్లు?
- 51 శాతమున్న బీసీలను 46 శాతానికి తగ్గించి బుకాయిస్తారా?
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్

2 లో..

కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 24:
ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చేసిన ప్రసంగమంతా పచ్చి అబద్దాలు, అర్ధ సత్యాలతో నిండిపోయింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి ఓటమి భాయమనే భయం ఆయనలో స్పష్టంగా కన్పిస్తోంది. ఇంటెలిజెన్స్ సహా అన్ని సర్వే సంస్థలన్నీ బీజేపీ గెలుపు




# మానసిక క్షోభలో రాష్ట్ర ఉద్యోగులు

- రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ చెల్లించలేని దుస్థితి
- ఫీజు రియంబర్స్‌మెంట్‌లో పూర్తి వివక్ష
- 14నెలల మీ పాలనలో ఏ వర్గం సంతృప్తిగా లేదు
- ఇదంతా వదిలి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు ఎలా అడుగుతారు
- సిఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసిన కిషన్ రెడ్డి

9 లో..

హైదరాబాద్,ఫిబ్రవరి24( వెలుతురు):
రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ చెల్లించకుండా ఉద్యోగులను మానసిక క్షోభకు గురిచేయడం ఎంతవరకు న్యాయమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణలో 14 నెలల కాంగ్రెస్

# ప్రతిపక్షహోదా అడిగితే వచ్చేది కాదు

- ప్రజలు ఇస్తేనే అది వస్తుంది
- జగన్ తీరుపై మండిపడ్డ పవన్ కళ్యాణ్

అమరావతి, ఫిబ్రవరి24
( వెలుతురు):
ఆరోగ్యం బాగాపోయినా గవర్నర్ సభకు వచ్చి ప్రసంగిస్తే వైసీపీ అడ్డుకోవాలనుకోవటం హేయమని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మండిపడ్డారు. ప్రతిపక్ష హోదా అడిగితే వచ్చేది కాదు ప్రజలు ఇస్తేనే వస్తుందన్నారు.

2 లో..



# సంక్షేమం, అభివృద్ధి జోడెడ్లుగా పయనం

- ఐటి నుంచి ఎఐ రివల్యూషన్ దిశగా అడుగులు
- రూ. 6.5 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం
- గత ఐదేళ్ల పాలనలో అన్నీ అధ్వాన్న పరిస్థితులు
- రాష్ట్రాన్ని గాడిలో పెట్టే ప్రయత్నాలు ముమ్మరం చేశాం
- విశాఖ స్టీల్ ప్రైవేటీకరణను నిలువరించాం
- పెన్షన్ నాలుగువేలకు పెంచి ఠంచన్‌గా ఇస్తున్నాం
- సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు మేలు
- బడ్జెట్ సమావేశాల్లో ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం
- మధ్యలోనే సభనుంచి నిష్క్రమించిన జగన్,వైకాపా సభ్యులు

9 లో..



అమరావతి,ఫిబ్రవరి24( వెలుతురు):
సంక్షేమం, అభివృద్ధి సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని ఎపి గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ ఉభయసభలను ఉద్దేశించి అన్నారు. 2047 నాటికి స్వర్ణాంధ్ర కల సాకారం దిశగా అడుగులు వేస్తున్నట్టు చెప్పారు. 'పెన్షన్లు రూ. 4 వేలకు పెంచాం. ఏడాదికి రూ. 3 సిలిండర్లు ఫ్రీగా ఇస్తున్నాం. పోలవరంను పట్టాలెక్కించాం. స్టీల్ ప్లాంట్

# గవర్నర్ ప్రసంగాన్ని బాయ్‌కాట్ చేసిన వైకాపా

- ప్రతిపక్ష హోదా ఇచ్చేందుకు విముఖం
- అందుకే సభకు హాజరయ్యేది లేదు
- పార్టీ నేతలతో వైకాపా అధినే జగన్ స్పష్టీకరణ

అమరావతి,ఫిబ్రవరి24( వెలుతురు):
ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైన రోజే సమావేశాలను బాయ్ కాట్ చేసింది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. గవర్నర్ ప్రసంగం సమయంలో.. వైసీపీకి ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటూ నినాదాలు చేసి.. ఆ తర్వాత పోడియం వద్ద నిరసన వ్యక్తం చేసిన వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు.. అనంతరం గవర్నర్ ప్రసంగం



9 లో..

(మొదటి పేజీ తరువాయి..)

## సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు ఫిబ్రవరి 24:**
ఆదిలాబాద్ రామ్ లీలా మైదానంలో ఏర్పాటు చేసిన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సేవాలాల్ మహరాజ్ చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సభలో వారు మాట్లాడారు. సమాజాన్ని మంచి మార్గంలో నడిపించడానికి సేవాలాల్ మహారాజ్ చేసిన సేవలు మరువలేనివి అన్నారు. బంజారా కులస్తుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరు ఆచరించాలని పేర్కొన్నారు.

## ప్రపంచ అగ్రశ్రేణి నగరాల్లో ఒకటిగా హైదరాబాద్

ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబుతో కలిసి గత ఆగస్టులో శాన్‌ఫ్రాన్సిస్కోలో ఆమ్‌జెన్ ఆర్ అండ్ డీ సెంటర్‌ను సందర్శించినప్పుడు సైంటిఫిక్ ఇన్నొవేషన్, రీసెర్చ్, బయో టెక్నాలజీ, ఫార్మా ఆవిష్కరణలలో కంపెనీ నిబద్ధతను గమనించామని చెప్పారు.ఆమ్‌జెన్ ఇక్కడకు రావడంతో బయోటెక్నాలజీ, లైఫ్ సైన్సెస్ రంగాల్లో ఇన్నొవేషన్, టెక్నాలజీ హబ్‌గా ఉన్న హైదరాబాద్ నగరం మరింత బలపడిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం లైఫ్‌సైన్సెస్ , ఫార్మా, బయోటెక్నాలజీ రంగాల్లో ముందంజలో ఉందన్నారు. ట్రిలియన్ డాలర్ల జీడీపీ రాష్ట్రంలో ఎదగడం, ప్రపంచంలో చైనా ప్లస్ వన్ గమ్యస్థానంగా హైదరాబాద్‌ను ప్రపంచంలోని అగ్రశ్రేణి నగరాల్లో ఒకటిగా మార్చాలన్న లక్ష్యంతో తమ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ఆమ్‌జెన్ భవిష్యత్తులో మరింత పురోభివృద్ధి సాధించడానికి అవసరమైన సహకారాన్ని అందించడానికి తెలంగాణ కట్టుబడి ఉందని చెప్పారు. పరిశోధనా రంగంలో, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, అకడమిక్ భాగస్వామ్య రంగాల్లో ఆమ్‌జెన్ మరిన్ని పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబుతో పాటు ఆమ్‌జెన్ చైర్మన్, సీఈవో రాబర్ట్ ఎ. బ్రాడ్‌వే , హైదరాబాద్‌లోని అమెరికా కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ , ఆమ్‌జెన్ సీనియర్ వైస్-ప్రెసిడెంట్ డెరిక్ మిల్లర్ తో పాటు ఇతర ముఖ్యులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పలు కీలక వ్యక్తులు పాల్గొన్నారు,

## భారత్ మాటలే కాదు..చేతల్లో చూపిస్తున్నాం

మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో జరుగుతోన్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో సోమవారం మాట్లాడిన ఆయన.. సదస్సులో పాల్గొన్న వారికి క్షమాపణలు తెలియజేశారు. తాను ఆలస్యంగా రావడానికి గల కారణాన్ని చెప్పారు. 10,12 తరగతి విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్నాయి. ఈ పరీక్ష ప్రారంభమయ్యే సమయం.. నేను రాజ్‌భవన్ నుంచి బయల్దేరే సమయం ఒకటే. అప్పుడు నేను వస్తే భద్రతా కారణాల దృష్ట్యా ట్రాఫిక్ జామ్ కావొచ్చు. దాంతో విద్యార్థులు ఇబ్బందిపడే అవకాశం ఉంది. అందుకే వారంతా పరీక్షా కేంద్రాలకు వెళ్లిన తర్వాత రాజ్‌భవన్ నుంచి బయల్దేరాలనుకున్నాను. దాంతో 15-20 నిమిషాలు ఆలస్యమైంది. ఇక్కడ మీకు అసౌకర్యం కలిగించినందుకు క్షమాపణలు కోరుతున్నానని మోదీ మాట్లాడారు. భారత ఆర్థిక వ్యవస్థపై ప్రపంచం ఆశాభావంతో ఉందని మోదీ అన్నారు. జనాభాపరంగా మధ్యప్రదేశ్ ఐదో అతిపెద్ద రాష్ట్రం. వ్యవసాయం, ఖనిజాల పరంగా ముందువరుసలో ఉంది. రెండు దశాబ్దాలుగా ఈ రాష్ట్రంలో ఎన్నో మార్పులు సంభవించాయి. ఇక్కడ భాజపా నేతృత్వంలోని ప్రభుత్వం సుపరిపాలనపై దృష్టిసారించింది. 20 సంవత్సరాలకు ముందు ఇక్కడికి రావాలంటే పెట్టుబడిదారులు ఆలోచించేవారు. కానీ ఇప్పుడు పెట్టుబడుల పరంగా ముందువరుసలో ఉంది. అలాగే సౌరశక్తిలో భారత్ సూపర్ పవర్‌గా మారిందని ఐక్యరాజ్యసమితికి చెందిన ఓ విభాగం కీర్తించింది. ఇతర దేశాలు మాటలతో ఆగిపోతుంటే.. భారత్ చెప్పింది చేసి చూపించిందని ఆ సంస్థ పేర్కొంది. ఈ వ్యాఖ్యలు పెట్టుబడిదారుల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు. మంగళవారం కూడా ఈ సమ్మిట్ జరగనుంది. దీనికి 60 దేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, ఆయా దేశాల దౌత్యవేత్తలు పాల్గొన్నారు. భారత వ్యాపారరంగ ప్రముఖులు కుమార్ మంగళంబిర్లా, గౌతమ్ అదానీ, నాదిర్ గోద్రెజ్ తదితరులు హాజరయ్యారు.

## చేసిన అభివృద్ధిని విస్మరించి విమర్శలా..?



ఆరు గ్యారెంటీలతో మభ్య పెట్టిన నేతలకు ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. మళ్లీ తెలంగాణను గాడిలో పెట్టడం కెసిఆర్‌తో మాత్రమే సాధ్యమని అన్నారు. ఇప్పుడు కెసిఆర్ యుద్ధం మొదలు పెట్టారని, ఆయన ఏ పని మొదుల పెట్టినా విజయం సాధించే వరకు వదలరని ఆమె ఆర్ఎన్ఎతో మాట్లాడుతూ అన్నారు. తెలంగాణ పురోగించినట్లే దేశం కూడా ముందుకు సాగాల్సి ఉందన్నారు. మోడీ పదేళ్ల పాలనలో దేశానికి ఒరిగిందేమీ లేదని ఆమె అన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత కెసిఆర్ ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చేసి గుర్తింపు తీసుకుని వచ్చారని అన్నారు. తెలంగాణ బ్రాండ్ క్రియేట్ చేశారని అన్నారు. కానీ నేటి రేవంత ప్రభుత్వం కేసీఆర్‌పైనా బురదజల్లే కార్యక్రమం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతల విమర్శలను రానున్న రోజుల్లో పార్టీ కార్యకర్తలే తిప్పికొట్టాలని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ సింహం లాంటిదని ప్రజల గుండెల్లో ఎప్పుడు రారాజుగా నిలుస్తుందన్నారు. ఆనాటి అభివృద్ధి సంక్షేమ పథకాలను బిఆర్ఎస్ కార్యకర్తలే తీసుకుని వెళ్లాలని ఎమ్మెల్సీ కవిత సూచించారు. తెలంగాణ రైతాంగం కోసం కాళేశ్వరం లాంటి భారీ సాగునీటి ప్రాజెక్టలను నిర్మించి, కోటి ఎకరాలకు సాగునీరు అందించిందని అన్నారు. ఈ ప్రాజెక్టును సక్రమంగా వినియోగించుకోలేని నేతలు పాలకులుగా ఉన్నారని అన్నారు. రైతు బీమా, రైతుబంధు, 24 గంటల ఉచిత కరెంట్ సరఫరా చేస్తూ రైతన్నలకు అన్నం పెట్టిన ఘనత కెసిఆర్‌దని అన్నారు. అయితే ఇప్పుడు రేవంత్ ప్రభుత్వం రైతాంగానికి సున్నం పెడుతుందని ఎమ్మెల్సీ కవిత తీవ్రంగా మండిపడ్డారు. ఏటా కోటి ఉద్యోగాలు అంటూ మభ్యపెట్టి ఇప్పుడు మొహం చాటేస్తున్నారని మోఈపై విమర్శలు గుప్పించారు. ఈ విషయాలపై బీజేపీ నేతలను గ్రామాల్లో నిలదీయాల్సిన బాధ్యత తమ కార్యకర్తలపై ఉందన్నారు. కెసిఆర్ ప్రభుత్వం కాళేశ్వరం సాగునీటి ప్రాజెక్టను ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిర్మించిందని, దీన్ని అడ్డుకునేందుకు ప్రతిపక్ష నేతలు ఎన్నో ప్రయత్నాలు చేశారన్నారు. మల్లన్న సాగర్ ప్రాజెక్ట్ పూర్తికావడంతో లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. ఇదే మల్లన్న సాగర్ నుంచి నిజాంసాగర్‌కు కాళేశ్వరం జలాలను మళ్లించి ఉమ్మడి నిజామాబాద్ జిల్లాను సస్యశ్యామలం చేయడం కోసం కెసిఆర్ ప్రణాళికలు రచించారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల నిజామాబాద్ కూడా లబ్ధి పొందుతుందని భావించారని అన్నారు. ప్రాజెక్ట్‌ను పూర్తిచేసి తెలంగాణ రైతులకు గోదావరి జలాలతో పంటలు పండేవిధంగా చూశారని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు దేశంలో ఎక్కడా జరగడం లేదని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అనేక పనులు చేసినప్పటికీ తెలంగాణలోని కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు విషం చిమ్మే కార్యక్రమం చేస్తున్నారని అన్నారు. తెలంగాణను అవమానించిన, నిధులు ఇవ్వకపోవడాన్ని రాష్ట్రంలోని బీజేపీ నేతలు అధిష్టానాన్ని ఎందుకు నిలదీయడం లేదని కవిత ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల జిల్లా వ్యవసాయరంగ ముఖచిత్రం మారిందని అన్నారు. రూ.300 కోట్లతో నిజాంసాగర్ ప్రాజెక్ట్ కాలువలను ఆధునికీకరించామని అన్నారు. కాళేశ్వరం ప్యాకేజీ 22 ద్వారా రూ.1500 కోట్లతో నాలుగు నియోజకవర్గాలకు 1 లక్ష 82 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు పనులు చేపట్టామని అన్నారు. మంజీరాపై రూ.476 కోట్లతో నాగమడుగు ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేశామన్నారు. ఇలా జిల్లాను వ్యవసాయ రంగంలోనే కాకుండా అన్ని రంగాల్లో అభివృద్ధి చేసామని అన్నారు. కాంగ్రెస్ ఎంపీలు ఉన్నా ప్రజల పక్షాన పార్లమెంట్‌లో బీజేపీ ప్రభుత్వాన్ని నిలదీసే ధైర్యం ఏ ఒక్కరికీ లేకపోయిందన్నారు. తెలంగాణ ప్రజల పక్షాన కాకుండా దేశ ప్రజల సమస్యలపైన టీఆర్ఎస్ కేంద్రంనైన, ప్రధాని నరేంద్రమోదీనైనా నిలదీసేందుకు వెనకాడబోమని కవిత అన్నారు.

# ఎస్సీ వర్గీకరణలో చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం

కల్పించేందుకు ఏ చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఎన్నికల సమయంలో నోటిఫికేషన్ల హామీలు ఇచ్చినా, అధికారంలో ఉన్నప్పుడు వాటిని అమలు చేయకపోవడం ప్రజలను మోసం చేసినట్లేనని ఆయన అభిప్రాయపడ్డారు.ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్,మంచిర్యాలలో మాట్లాడిన సీఎం.. పీఎం మోదీ హైదరాబాద్ వచ్చి మందకృష్ణ మాదిగను కౌగిలించుకుంటారని, కానీ వర్గీకరణ మాత్రం చేయరని విమర్శించారు. తాము వర్గీకరణపై అసెంబ్లీ తీర్మానం చేసి ఆమోదింపజేశామని గుర్తు చేశారు. హైదరాబాద్ మెట్రోకు అనుమతి రాకుండా కేంద్రంపై కిషన్ రెడ్డి ఒత్తిడి తెచ్చారని మండిపడ్డారు. మూసీ ప్రక్షాళనకు నిధులు రాకుండా అడ్డుకున్నారు, నాకు క్రెడిట్ వస్తదని తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. సట్టభద్రులు అండగా నిలబడండి.. కేంద్రంతో కొట్లాడి నిధులు తెస్తానని సిఎం అన్నారు. కేటీఆర్ ను అరెస్టు చేయకుండా బీజేపీ అడ్డుకుంటోంది. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం బీఆర్ఎస్ ను బీజేపీ బ్లాక్ మెయిల్ చేస్తోందన్నారు. కేటీఆర్ అరెస్టు కాకుండా చూస్తున్నందుకు బీజేపీకి బీఆర్ఎస్ సహకరిస్తోంది. కార్ రేసులో కేటీఆర్ ను ఈడీ ఎందుకు అరెస్ట్ చేయలేదు.. ప్రభాకర్ రావు, శ్రవణ్ రావును ఎప్పుడు విదేశాల నుండి రప్పిస్తారు. బండి సంజయ్ శాఖ పనే కదా ఇది..? సారు రాగానే బొక్కలో వేస్తాం.. వారితో చీకటి ఒప్పందాలు చేసుకుని కాపాడుతున్నారు. ఈగితాలు ఇచ్చి డ్రామాలు చేస్తున్నారని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేవలం ఏడాది వ్యవధిలోనే 55,163 మందికి ఉద్యోగాలు ఇచ్చామని, ఇందులో 11,000 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కూడా చేపట్టామని వెల్లడించారు. అంతేకాదు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు కూడా పూర్తిస్థాయిలో సేవా నిధులు అందించలేని స్థితికి రాష్టాన్ని కేసీఆర్ ప్రభుత్వం నెట్టివేసిందని విమర్శించారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు రూ.8 వేల కోట్ల పెండింగ్ బకాయిలు ఉండగా, తమ ప్రభుత్వం వచ్చాక వాటిని చెల్లించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్ల పాటు ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలను నిర్లక్ష్యం చేసిందని, దీని వల్ల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపాధ్యాయుల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని, పదోన్నతులు, బదిలీలను అమలు చేసినట్లు వివరించారు. రాహుల్ గాంధీ ఆశయాల మేరకు తెలంగాణ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఎవరూ చేయలేని సాహసం చేసి, కులగణనను చేపట్టిందని ప్రకటించారు. వందేళ్లుగా జరగని కులగణనను సమర్థవంతంగా నిర్వహించి, సామాజిక న్యాయం కోసం తమ ప్రభుత్వం పాటుపడుతోందని స్పష్టం చేశారు. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కులగణనను మరింత విస్తృతంగా అమలు చేస్తామని అన్నారు. కేసీఆర్‌పై తన విమర్శలను మరింత తీవ్రతరం చేసిన రేవంత్ రెడ్డి, ప్రజలు ఆయనను తిరస్కరించినప్పటికీ ఆయనలో మార్పు రాలేదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో ఓడిపోయినా, ప్రజల తీర్పును గౌరవించకుండా కేసీఆర్ కుట్ర రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కేసీఆర్ ప్రజా సేవను విడిచిపెట్టి ఫామ్ హౌస్ రాజకీయాల్లో మునిగిపోయారని, తెలంగాణ ప్రజలకు అతనిలో ఇక నమ్మకం లేదని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంతో పేగు బంధం తెంచుకొని పార్టీ పేరు కూడా మార్చుకోవడం రాజకీయ దివాళా తీయడమేనని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం ఏడాది కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని, ప్రజలు వాటిని గమనించి మద్దతు ఇవ్వాలని రేవంత్ రెడ్డి కోరారు.

### నరేందర్‌రెడ్డి పట్టభద్రులకు ప్రభుత్వానికి వారధిగా ఉంటాడు

ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ప్రభుత్వానికి, పట్టభద్రులకు మధ్య వారధిగా ఉంటారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీని బలహీన పర్చే కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్‌ను ప్రజలు తిరస్కరిస్తే కేసీఆర్ ఫామ్ హౌస్‌లో పడుకున్నారని.. బీఆర్ఎస్ నాయకులు ఏ అభ్యర్థికి ఓటు వేయాలని చెబుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌ను గెలిపించవద్దని ప్రచారం చేస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి నిలబడని బీఆర్ఎస్ రాజకీయ పార్టీఏ కాదన్నారు. పోటీకి నిలబడని వారు కాంగ్రెస్‌ను ఎలా ప్రశ్నిస్తారని నిలదీశారు. తమకు పరిపాలించే అవకాశం తక్కువగా వచ్చిందని.. అయినా 55,163 ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పుకొచ్చారు. స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని.. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నిజామాబాద్‌కు చెందిన బాక్సర్ నిఖత్ జరీన్‌కు గ్రూప్ వన్ పోస్టు ఇచ్చామన్నారు. వరంగల్‌కు చెందిన దీప్తికి గ్రూప్ 2 ఉద్యోగం ఇచ్చినట్లు చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులను ముప్పుతిప్పలు పెట్టారని.. పదేళ్ల పాటు కోచింగ్ సెంటర్ల చుట్టూ తిప్పారని విమర్శించారు. "నేను చెప్పింది నిజమైతేనే మాకు ఓటు వేయండి" అని కోరారు. నిజామాబాద్ రైతులు పంజాబ్ రైతులతో పోటీపడి పంటలు పండిస్తారన్నారు. రైతు రుణమాఫీ చేశామని.. రైతు భరోసా ఇచ్చామని తెలిపారు. కేసీఆర్ సర్కారు చేసిన అప్పుకు ఇంత వరకు 75 వేల కోట్ల వడ్డీ కట్టామన్నారు. తాను సీఎం అయ్యాక ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతీనెల ఒకటో తేదీన జీతం ఇస్తున్నామన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ 8 వేల కోట్లు బకాయి పెట్టారని.. రాబోయే రోజుల్లో నెలకు వెయ్యి కోట్ల చొప్పున చెల్లిస్తామని ప్రకటించారు. 'బండి సంజయ్ బడా బీసీ అంటున్నాడు. మీరు పదేళ్లలో కులగణన ఎందుకు చేయలేదు. మీకోసం లెక్కలు తేల్చి నేను కొట్లాడుతున్నా. బలహీన వర్గాల లెక్కలు తప్పైతే ఆధారాలతో చూపండి. సొల్లు మాటలు వద్దు. గుజరాత్‌లో 29 కులాల ముస్లింలు బీసీ రిజర్వేషన్లు అనుభవిస్తున్నారు. మాదిగ ఉప కులాల వర్గీకరణ చేసి చట్టసభల్లో ఆమోదించాం. మోదీ, కృష్ణ మాదిగను కౌగిలించుకున్నాడు కానీ వర్గీకరణ చేయలదన్నారు. జర్నలిస్టుల సమస్యలు పట్టించుకుని పరిష్కరిస్తున్నామని తెలిపారు. టెలిఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులు అరెస్ట్ కాకుండా అడ్డుకుంటుంది బండి సంజయ్, కిషన్ రెడ్డి. ఈ కార్ రేసులో కేటీఆర్‌ను ఈడీ ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్నించారు.మూసీ ప్రక్షాళనకు నిధులు రాకుండా అడ్డుకుంటున్నారన్నారు. పట్టభద్రులు అండగా నిలబడండి.. కేంద్రంతో కొట్లాడి నిధులు తెస్తా" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దూరదృష్టి ఉన్న నాయకుడు రేవంత్ రెడ్డి అని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ అన్నారు. పట్టభద్రుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రేవంత్ ధైర్యంతో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారన్నారు. 9 మాసాల్లో 56 వేల ఉద్యోగాలు ఇచ్చారని చెప్పారు. బీజేపీ కేంద్ర మంత్రులు కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తెచ్చింది సున్నా అంటూ వ్యాఖ్యలు చేశారు. ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. పట్టభద్రులు ఆలోచించి ఓట్లు వేయాలని మహేష్ కుమార్ కోరారు.

# వన్యప్రాణుల సంరక్షణకు కట్టుబడి ఉన్నాం

సమావేశంలో వన్యప్రాణుల సంరక్షణ, అటవీ, పర్యావరణ పరిరక్షణ అంశాలకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ జరిగింది.
ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ వన్యప్రాణుల సంరక్షణ విషయంలో ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని స్పష్టం చేశారు. అటవీ, జీవవైవిధ్య నిర్వహణ మెరుగుపరిచే దిశగా నిపుణుల సూచనలను ఆమె స్వాగతించారు. 7వ ఎస్ బి డబ్ల్యూ ఎల్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలుపై సమీక్షించిన మంత్రి.. జాతీయ వన్యప్రాణుల సంరక్షణ మండలి (ఎస్ బి డబ్ల్యూ ఎల్) సమీక్షకు పంపిన పలు రాష్ట్ర ముఖ్య ప్రాజెక్టులపై ఆరా తీసారు.
సమావేశంలో ప్రధాన అటవీ సంరక్షణాధికారి మాట్లాడుతూ 1972 వన్యప్రాణుల సంరక్షణ చట్టం ప్రకారం రాష్ట్ర వన్యప్రాణుల సంరక్షణ బోర్డు ఏర్పాటు తప్పనిసరిగా జరగాల్సిన అంశమని వివరించారు. జి.ఓ. Ms. No. 52, 02.12.2024 ద్వారా తెలంగాణలో ఎస్ బి డబ్ల్యూ ఎల్ అధికారికంగా ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు.

**సమావేశంలో తీసుకున్న ప్రధాన నిర్ణయాలు:**

1. పోచారం వన్యప్రాణుల అభయారణ్యం నుంచి వెళ్లే మెదక్-యల్లారెడ్డి రహదారి విస్తరణకు



అనుమతి మంజూరు.
2. అటవీ ప్రాంతాల్లో ఓ ఎఫ్ సి లైన్ల ఏర్పాటు ప్రతిపాదనలపై చర్చ.
3. ములుగులో 11 కేవీ విద్యుత్ సబ్-స్టేషన్ నిర్మాణం, నాగార్జునసాగర్ డివిజన్‌లో పెద్దగట్టు ఎత్తిపోతల పథకానికి అనుమతి.
4. యానిమల్ పాసేజ్‌ల మార్పుల కోసం 18 ప్రతిపాదనలు, మొబైల్ టవర్ల కోసం 13 ప్రతిపాదనలపై సమీక్ష. ఎస్ బి డబ్ల్యూ ఎల్ పంపే ముందు అవసరమైన సవరణలపై చర్చ.
5. మీ-సేవ ద్వారా యానిమల్-మ్యాన్ కాంఫ్లిక్ట్ బాధితులకు పరిహారం చెల్లించడానికి కార్పస్ నిధి గురించి చర్చించారు.
6. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌ల నుంచి 1,088 కుటుంబాల పునరావాసం వివరాల పై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్న మంత్రి.
7. కమ్యూనిటీ ఆధారిత ఎకో టూరిజం ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష. అలాగే కవ్వాల్ టైగర్ రిజర్వ్‌లో భారీ వాహనాల రాకపోకలపై నిషేధాన్ని తొలగించే అంశాల పరిశీలన.
8. రాష్ట్రవ్యాప్తంగా జంతు ప్రదర్శనశాలలు, జాతీయ పార్కులు, ఇంకా పట్టణ పార్కుల అభివృద్ధి కోసం ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయాలని మంత్రి సూచన. స్థానిక సేంద్రీయ చెట్లను ప్రాధాన్యతగా పెంచి, సహజ అటవీ వ్యవస్థను పరిరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

సమావేశం చివర్లో బోర్డు సభ్యుల సూచనలను మంత్రి కొండా సురేఖ అభినందించారు. ఈ సమావేశంలో ఎస్ బి డబ్ల్యూ ఎల్ సభ్యులు, ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, రామ్‌దాస్ నాయక్, ముఖ్య కార్యదర్శి నదీమ్, పిసిసిఎఫ్ దోబ్రియాల్, ఎలు సింగ్, మంత్రి పీఎస్ ఏం ఎస్ ఎస్ సోమరాజు, ఓఎస్డి ఎన్. సుమంత్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మీరు విచారణ చేస్తూ... మమ్ముల్ని అరెస్ట్ చేయమంటారా?

తథ్యమని తేల్చేశాయి. కాంగ్రెస్ 3వ స్థానానికి పడిపోతుందని నివేదికలివ్వడంతో దిక్కుతోచని ముఖ్యమంత్రి హడావుడిగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి వచ్చి ఒకే రోజు 3 జిల్లాల్లో 3 మీటింగ్ ల్లో పాల్గొంటూ అబద్దాలాడుతూ, ఓటర్లను బ్లాక్ మెయిల్ చేసేలా మాట్లాడుతూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. గెలిచినా ఓడినా ప్రభుత్వానికి ధోకా లేదు... నాకేం ఫరఖ్ లేదని బుకాయిస్తున్నడు. అంత ధీమా ఉంటే ఎన్నికల ప్రచారానికి ఎందుకు వచ్చినట్లు? చరిత్రలో ఇంతవరకు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఏ ముఖ్యమంత్రి కూడా పాల్గొన్న దాఖలాల్లేవు. ఓటమి భయం పట్టుకుంది కాబట్టే ఎన్నికల్లో పాల్గొంటూ డబ్బు, అధికార బలంతో ఎలాగైనా గెలవాలని చూస్తున్నారు. దీనికితోడు ఓడిపోతే మీ సమస్యలను పరిష్కరించబోనంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారు.
ఇయాళ రేవంత్ రెడ్డి గారు ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ రేస్, గొర్రెల స్కాంలపై మాట్లాడిన వ్యాఖ్యలు చూస్తే... ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నారా? లేక మేము ఉన్నామా? అనే అనుమానం వస్తోంది. లా అండ్ ఆర్డర్ రాష్ట్రం పరిధిలోనిది. కేసీఆర్ కుటుంబం, బీఆర్ఎస్ నేతలు స్కాంలు చేసింది రాష్ట్రంలోనే... దొచుకున్న సొమ్మంతా తెలంగాణ ప్రజలదే. విచారణ చేస్తున్నది రాష్ట్ర ప్రభుత్వమే. కొంత మంది నిందితులను అరెస్ట్ చేసింది ప్రభుత్వమే. లా అండ్ ఆర్డర్ మీ చేతిలో పెట్టుకుని మీరేందుకు అరెస్ట్ చేయలేదని కేంద్రాన్ని నిందించడం చూస్తుంటే నవ్వొస్తుంది. ప్రభాకర్ రావు, శ్రవణ్ విదేశాలకు పోతే.... కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు సహా ఆయా స్కాంల సూత్రధారులు తెలంగాణలోనే ఉన్నారు కదా? మరి వాళ్లను ఇన్నాళ్లుగా ఎందుకు అరెస్ట్ చేయలేదు?
అన్ని ఆధారాలున్నాయని చెబుతూ రాధాకిషన్ రావుసహా కొందరు అధికారులను అరెస్ట్ చేసి 10 నెలలకుపైగా జైల్లో ఉంచిన మీరు కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్ట్ చేయలేదు? పైకి తిడుతున్నట్లుగా ఉంటూ నటిస్తూ కేసీఆర్ కుటుంబంతో చీకటి ఒప్పందాలు చేసుకుంటూ అరెస్ట్ కాకుండా కాపాడుతూ ఆయా కేసులను నీరుగారుస్తున్నది మీరు కాదా? మీకు నిజంగా నిజాయితీ ఉంటే ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ రేస్, గొర్రెల స్కాం, కాళేశ్వరం, కేటీఆర్ బామ్మర్థి డ్రగ్స్ వ్యవహారంపై సీబీఐ విచారణ జరపాలని లేఖ రాయండి. ఆయా కేసుల్లో దోషులెవరైనా అరెస్ట్ చేసి బొక్కలో వేయించే బాధ్యత కేంద్రం తీసుకుంటది. రాష్ట్ర ప్రభుత్వం కోరకుండా న్యాయ స్థానాల ఆదేశాలు లేకుండా సీబీఐ తనంతట తాను విచారణ జరిపే అధికారం లేదని తెలిసి ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి కేంద్రంపై బురద చల్లడం ఆయన దివాళాకోరుతనానికి నిదర్శనం.
బీసీ రిజర్వేషన్ల విషయంలోనూ ముఖ్యమంత్రి అర్ధ సత్యాలు, అబద్దాలతోనే ప్రజలను మభ్యపెడుతున్నారు. సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల జనాభా 51 శాతం ఉందని, ఆ సంఖ్యను 46 శాతానికి ఎట్లా తగ్గిస్తారని అసెంబ్లీ సాక్షిగా నాటి ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్న కేటీఆర్, హరీష్ రావులే చెప్పారు. మరి ఆనాడెందుకు ముస్లిం జనాభా గురించి సీఎం నిలదీయలేదు? రాష్ట్రంలో ఉన్న ముస్లింల్లో 80 శాతం మందిని బీసీ జాబితాలో చేర్చి రిజర్వేషన్లు అమలు చేసి నిజమైన బీసీ బిడ్డల పొట్టకొడుతుంటే చూస్తూ ఊరుకోవాలా? బరాబర్ మతపరమైన రిజర్వేషన్లను వ్యతిరేకిస్తాం. బీసీ జాబితా నుండి ముస్లింలను తొలగించి బీసీ బిల్లు పంపితే కేంద్రాన్ని ఒప్పించే బాధ్యత మేం తీసుకుంటాం.

## ప్రతిపక్షహోదా అడిగితే వచ్చేది కాదు

ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తున్న సమయంలో వైసీపీ నేతలు నినాదాలు చేస్తూ.. కాసేపటికి సభ నుంచి వాకౌట్ చేశారు. దీనిపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందిస్తూ.. సభలో వైసీపీ వ్యవహారశైలిపై మండిపడ్డారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద పవన్ మాట్లాడుతూ.. శాసనసభలో గవర్నర్ ప్రసంగం సమయంలో ప్రతిపక్ష సభ్యులు వ్యవహరించిన తీరు సరైంది కాదన్నారు. గవర్నర్‌కు ఆరోగ్యం సరిగా లేకపోయినా ప్రభుత్వ సంక్షేమ పథకాలు కార్యక్రమాల గురించి చెప్పారని తెలిపారు. ఇప్పుడు అసెంబ్లీలో రెండో అతిపెద్ద పార్టీ జనసేన అని చెప్పుకొచ్చారు. జనసేన కంటే ఒక్క సీటు ఎక్కువ వచ్చినా ప్రతిపక్ష హోదా వైసీపీకి వచ్చేదన్నారు. సభలో రెండో అతిపెద్ద పార్టీ జనసేన అని వైసీపీ గుర్తించాలన్నారు. 11 సీట్లు మాత్రమే ఉన్న వైసీపీకి ప్రతిపక్ష హోదా వస్తుందని ఎలా ఊహిస్తున్నారని ప్రశ్నించారు. ఈ ఐదేళ్లలో వైసీపీకి ప్రతిపక్ష హోదా రాదు అని.. అది నిశ్చయం అయిపోయిందని స్పష్టం చేశారు. ఈ 5ఏళ్ళు ప్రతిపక్ష హోదా తమకు రాదని వైసీపీ మానసికంగా ఫిక్స్ అయితే మంచిదని హితవుపలికారు. హోదా అనేది సీఎం , స్పీకర్ ఇచ్చేది కాదన్నారు. వైసీపీ హుందాగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సూచించారు. వైసీపీ నేతలు సభకు వస్తే, ఆ పార్టీకి ఉన్న బలం బట్టి ఎంత సమయం కేటాయించాలో కేటాయిస్తారని తెలిపారు. డిప్యూటీ సీఎంగా నేనేమీ బ్రేక్ చేయడం లేదు. ఉదయం గవర్నర్‌ను ఆహ్వానించే సమయంలో నన్ను పిలిచినా ప్రోటోకాల్ కాదని నేను సున్నితంగా తిరస్కరించా. ఓట్లు శాతం గురించి మాట్లాడే వైసీపీ నాయకులు జర్మనీకి వెళ్లిపోవచ్చు. మన దేశ నిబంధనల మేరకు వారికి ప్రతిపక్ష హోదా సాధ్యం కాదని స్పష్టం చేశారు. సనాతన ధర్మం కోసం తమిళనాడు ప్రభుత్వం కూడా పోరాడుతోందన్నారు. వక్ఫ్ బోర్డు ఉన్నప్పుడు సనాతన ధర్మం బోర్డు ఉంటే తప్పా అని ప్రశ్నించారు. సనాతన ధర్మంపై మార్చి 14 న




మాట్లాడతానని తెలిపారు. రాష్ట్రంలో మిర్చి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై సీఎంతో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు. తన యూపీ పర్యటనపై వస్తున్న ఆరోపణలపై అంతగా స్పందించాల్సిన అవసరం లేదన్నారు. 'వెనక ఉండి మాట్లాడటం కాదు నేరుగా ముందుకు వచ్చి మాట్లాడాలి. నేనేంటో చూపిస్తా . రాజకీయాల్లోకి వచ్చినప్పుడే అన్నిటికీ సిద్ధపడి రావాలని పవన్ పేర్కొన్నారు.

# 317 జీఓ పై కట్టుబడి ఉన్నాం

- మంత్రి పొన్నం ప్రభాకర్



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 24:**
317 జీవో పై ఎమ్మెల్సీ ఎన్నికల్లో బండి సంజయ్ ప్రస్తావిస్తున్నారు. కానీ 317 జీవో సబ్ కమిటీ సభ్యుడిగా ఇప్పటికే స్పౌజ్ కేసులు గానీ , హెల్త్ , మ్యూచువల్ కి సంబంధించిన వారిని ట్రాన్స్ఫర్ చేసినట్లుగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు,స్థానికత్వం అంశం కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉందని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు,దానికి సంబంధించి రాబోయే శాసన సభ సమావేశాల్లో ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వానికి నివేదిస్తూ జోనల్ మార్పులకు సంబంధించి నివేదిక ఇవ్వబోతున్నామనీ ఆయన చెప్పారు, ఉద్యోగులు ,నిరుద్యోగులరా ఇది కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు, 317 సమస్య పరిష్కారం చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చాం ఈరోజు కూడా మా మీద విశ్వాసం ఉంచండి అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు,ఇప్పటికే దాని మీద దామోదర రాజనర్సింహ నాయకత్వంలో శ్రీధర్ బాబు ,నేను 317 జీవో పైన అనేక సమావేశాలు ఏర్పాటు చేశామనీ మంత్రి తెలిపారు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మా బాధ్యత నిర్వహిస్తున్నామన్నారు, ఇటువంటి సున్నితమైన అంశాన్ని ఎన్నికల్లో రాజకీయాలకు ఉపయోగించుకోవడం పట్ల అప్రమత్తంగా ఉండండి అని ఆయన పేర్కొన్నారు,అధికారంలో ఉన్నాం మా బాధ్యత ఎట్టి పరిస్థితుల్లో మీకు అనుకూలంగా ఉండేలా చేసేలా బాధ్యత మాది అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు,.

# సభ్యత్వ నమోదు లో దేశం లోనే మొదటి స్థానం

- జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లంబా





(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 24:**
రాష్ట్ర మహిళా కాంగ్రెస్ 1,04,000 సభ్యత్వ నమోదు తో ,దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మహిళా కాంగ్రెస్ మొదటి స్థానంలో నిలిచినందున, సోమ వారం నాడు గాంధీభవన్లో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు అధ్యక్షతన నారీ న్యాయ సమ్మేళన్ కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ ప్రెసిడెంట్ అల్కలంబ మరియు తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి పాల్గొన్నారు. అలాగే జిల్లా ప్రెసిడెంట్లు స్టేట్ బాడీ కమిటీ మరియు మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు. శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తో పాటు పలువురు మహిళా కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ సీఎంపై మంత్రి కొండా సురేఖ సెటైర్

**హైదరాబాద్,ఫిబ్రవరి24( వెలుతురు):**



కేసీఆర్ తెలంగాణ అసెంబ్లీకి రాకపోవడంపై మంత్రి కొండా సురేఖ తనదైన శైలిలో సెటైర్ వేశారు. నిన్న జరిగిన భారత్-పాక్ క్రికెట్ మ్యాచ్లో కోహ్లీ బద్దలు కొట్టిన రికార్డును ప్రస్తావిస్తూ మాజీ సీఎంపై మంత్రి కొండా సురేఖ పలు వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ప్రజలకు అందుబాటులో లేకపోవడం పెద్ద రికార్డే కదా అంటూ సెటైర్ వేశారు. దుబాయ్ వేదికగా పాకిస్థాన్తో జరిగిన మ్యాచ్లో టీం ఇండియా ఘన విజయం సాధించడం హర్షణీయమన్నారు. 6 వికెట్ల తేడాతో భారత్ బంపర్ విక్టరీ కొట్టిన విషయం అందరం టీవీలో చూసి సంబురపడ్డామన్నారు. 14 వేల రన్నులు కొట్టి విరాట్ కోహ్లీ రికార్డు బద్దలు కొట్టగా... మన రాష్ట్ర ప్రతిపక్ష నేత కేసీఆర్ కూడా దాదాపు ఈ 14 నెలల కాలంలో 14 రోజులు కూడా అసెంబ్లీకి రాలేదన్నారు. ప్రజా సమస్యలపై ప్రజలకి అందుబాటులో ఉండకపోవడం దేశ రాజకీయ చరిత్రలో పెద్ద రికార్డే కదా అంటూ ఎద్దేవా చేశారు. 14 వేల రన్నులు చేసిన విరాట్ కోహ్లీ ఒకవైపు వార్తల్లో పతాక శీర్షికలలో నిలిస్తే... 14 నెలలుగా ఇంకా విరాట పర్వం వీడని ప్రతిపక్ష నేత కేసీఆర్ కూడా వార్తల్లోకి ఎక్కడం ఆలోచించాల్సిన విషయం కాదా? అంటూ మంత్రి సురేఖ ట్వీట్ చేశారు.

# ఎమ్మెల్సీ కోటా ఎన్నికల షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్,ఫిబ్రవరి24( వెలుతురు):**
తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఏపీలోని ఐదుగురు, తెలంగాణలోని ఐదుగురు ఎమ్మెల్సీల ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ను ప్రకటించింది. తాజా షెడ్యూల్ ప్రకారం మార్చి 3వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుంది. మార్చి 20వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నారు. తెలంగాణలో మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, శేరి సుభాశ్ రెడ్డి, మల్లేశం ఎగ్గే, మీర్జా రియాజుల్ హాసన్ ఎఫెందీ.. ఏపీలో కృష్ణమూర్తి, దువ్వారపు రామారావు, పరచూరి అశోక్ బాబు, బి. తిరుమల నాయుడు, యనమల రామకృష్ణుడు పదవీకాలం మార్చి 30వ తేదీతో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఆయా స్థానాల ఎన్నికలకు ఈసీ షెడ్యూల్ను ప్రకటించింది. షెడ్యూల్ ప్రకారం మార్చి 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల కానుంది. 10వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరిస్తున్నారు. 11వ తేదీన స్క్రుటినీ ఉంటుంది. మార్చి 13వ తేదీలోపు నామినేషన్లను ఉపసంహరించుకునేందుకు గడువునిచ్చారు. ఇక మార్చి 20 వ తేదీన ఉదయం 9 గంటల నుంచి 4 గంటల వరకు ఎన్నికలు నిర్వహిస్తారు. అదే రోజు సాయంత్రం ఐదు గంటలకు కౌంటింగ్ చేపడతారు. మార్చి 24వ తేదీలోపు మొత్తం ఎన్నికల ప్రక్రియ పూర్తి కానుంది.

# 8 మందిని గుర్తించే ప్రక్రియ వేగవంతం

- ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ తో పాటు నేవీ, ఆర్మీ రంగంలోకి
- 'ఆక్వా ఐ' పరికరాన్ని పంపించిన నేవీ
- కొనసాగుతున్న సహాయక చర్యలు
- నాలుగైదు అడుగుల మేర బురద, నీరు చేరిక
- పరిస్థితిపై సీఎం రేవంత్ ఆరా

**నాగర్ కర్నూలు,ఫిబ్రవరి24( వెలుతురు):**
శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం (SLBC Tunnel) లోపల చిక్కుకున్న 8 మందిని గుర్తించే ప్రక్రియ వేగవంతం చేశారు. లోపల చిక్కుకున్న వారిని గుర్తించేందుకు నేవీ టీమ్ "ఆక్వా ఐ" పరికరాన్ని టన్నెల్ లోపలికి పంపించింది. గత మూడు రోజులుగా టన్నెల్ లోపల చిక్కుకున్న వారిని బయటకు తెచ్చేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఎస్-ఎల్బీసీ టన్నెల్ లోపల నాలుగైదు అడుగుల మేర బురద, నీరు ఉన్న కారణంగా వారి వద్దకు చేరుకోవడం కష్టంగా మారింది. నాగర్ కర్నూలు జిల్లాలోని దోమలపెంట సమీపంలో SLBC టన్నెల్ లోపల 14వ కిలోమీటర్ వద్ద టన్నెల్ బోరింగ్ మెషిన్ తో వర్క్ చేస్తుంటే ఒక్కసారిగా మూడు మీటర్ల మేర పైకప్పు కూలిపోవడంతో విషాదం నెలకొంది. ఆ సమయంలో దాదాపు 50 మంది ఉండగా.. బోరింగ్ మెషీన్ అవతల వైపున ఉన్న అధికారులు, కార్మికులు మొత్తం 42 మంది రెండు, మూడు కిలోమీటర్లు వరకు పరిగెత్తి.. అక్కడి నుంచి లోకో ట్రైన్ ద్వారా ప్రయాణించి సొరంగం ఎంట్రీ పాయింట్ కు చేరుకుని ప్రాణాలు కాపాడుకున్నారు. టన్నెల్ బోరింగ్ మెషీన్ లోపలి వైపున ఉన్న ప్రాజెక్టు ఇంజినీర్లు, కార్మికులు కలిసి మొత్తం 8 మంది టన్నెల్ లోపల చిక్కుకుపోయారు. వారిని బయటకు తెచ్చేందుకు మొత్తం 9 టీమ్స్ రంగంలోకి దిగాయి. అటు ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ తో పాటు నేవీ, ఆర్మీ ఇతర సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొన్నారు. టన్నెల్ లోపల బురద, నీరు పేరుకుపోయిన పరిస్థితుల్లో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ర్యాట్ హెూల్స్ మైనర్స్ను రంగంలోకి దింపనుంది. వాస్తవానికి ర్యాట్ హెూల్ మైనింగ్ అనేది ప్రమాదకరమైన విధానం కాగా, ఏం చేయలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఆ విధానానికి మొగ్గు చూపింది. బొగ్గు గనుల నుండి బొగ్గును వెలికి తీయడంలో ర్యాట్ హెూల్ మైనింగ్ టెక్నిక్ వినియోగిస్తారని తెలిసిందే. ర్యాట్ హెూల్ టెక్నిక్ ద్వారా బొగ్గు గనుల్లో సన్నని, సమాంతర మార్గం ఏర్పాటు చేసి.. బొగ్గు వరకు చేరుకుని దాన్ని బయటకు తీసేందుకు గుంతలను తవ్వుతారు. ఈ విధానంలో సమస్య ఏంటంటే.. ఆ గుంతలు 4 అడుగుల వెడల్పు ఉండటంతో, ఒకసారి ఒక వ్యక్తి మాత్రమే



అందులో నుంచి వెళ్లడానికి సాధ్యపడుతుంది. కార్మికులు గనులలోకి ప్రత్యేక పనిముట్లతో, నిచ్చెనల సాయంతో, మరింత సురక్షితంగా లోపలికి ప్రవేశించి జాగ్రత్తగా పనులు చేపడుతుంటారు. శ్రీశైలం కొండను తవ్వుతున్న బోరింగ్ మెషీన్ అటూఇటూగా ఇలాగే ఉంటుంది. %ూాదీజ% భూగర్భాన్ని తొలిచేస్తూ, టన్నెల్ను నిర్మించడంలో బాహుబలి వంటి ఈ బోరింగ్ మెషీనే కీలకం. శ్రీశైలం దగ్గర దోమలపెంటలో ఉన్న %ూాదీజ% టన్నెల్ నిర్మాణానికి వాడుతున్న అర్ధచంద్రాకారంలో ఉన్న సిమెంట్ దిమ్మెలు ఇవే. వీటిని ఉపయోగించి సొరంగాన్ని వృత్తాకారంగా ఇలా పకడ్బందీగా నిర్మిస్తున్నారు. 10 మీటర్ల వ్యాసంతో ఉన్న టన్నెల్ నిర్మించాలంటే, ఈ కొండల్లోని శిలలను తవ్వాలి. ఇది మనుషులు చేసే పనికాదు. భారీ యంత్రాలను ఉపయోగించి తవ్వాలి. అయితే ఇవి మార్కెట్లలో లభించేవి కావు. తవ్వాల్సిన టన్నెల్ కోసం, అక్కడి భూమి, శిలలు వంటి భౌగోళిక స్వరూపానికి తగ్గట్లుగా టన్నెల్ బోరింగ్ మెషీన్ను ప్రత్యేకంగా తయారు చేయాల్సి ఉంటుంది. బోరింగ్ మెషీన్ ఇలా భారీ పైప్లా ఉంటుంది. ఇది కొండను తొలుస్తుంది. అతి భారీ నిర్మాణంతో ప్రత్యేకంగా రూపొందించిన ఈ బోరింగ్ మెషీన్ ముందున్న బ్లేడ్స్- బండరాళ్లు, మట్టిన తొలుచుకుంటూ ముందుకు వెళుతుంది. ప్రస్తుతం SLBC ఇన్లెట్ పాయింట్ నుంచి 14 కిలోమీటర్ల వరకు ఇలాంటి యంత్రమే తవ్వింది. ఈ బోరింగ్ మెషీన్ కొండను తొలుస్తున్న సమయంలో వచ్చే మట్టిపెళ్లలు, బండరాళ్లను ఇలాంటి కన్వేయర్ బెల్ట్ ద్వారా బయటకు తరలిస్తారు. మట్టిని బయటకు పంపించిన తర్వాత, టన్నెల్ని నిర్మించడానికి ప్రత్యేకంగా సిమెంట్ బ్లాక్స్ను తయారుచేస్తారు. ఆ సిమెంట్ బ్లాక్స్ను ఇలా టన్నెల్కు కవచంగా ఫిట్ చేస్తారు. తద్వారా భూ ఉపరితలం నుంచి వచ్చే ఒత్తిడిని ఈ సిమెంట్ బ్లాక్స్ తట్టుకునేలా నిర్మాణం సాగుతుంది. అలాగే భూమి పొరల నుంచి లీక్ అయ్యే నీటిని ఇవి అరికడతాయి. నీటి ఊట వల్ల ఈ సొరంగం దెబ్బతినకుండా ఈ సిమెంట్ బ్లాక్స్ రక్షణ కవచంగా నిలుస్తాయి. కాగా.. శ్రీశైలం లెఫ్ట్ బ్రాంచ్ కెనాల్ టన్నెల్ తెలంగాణలోని మహబూబ్నగర్ జిల్లాలో ఉంది. ఈ కెనాల్ పూర్తయితే నల్గొండ జిల్లాకు సాగు నీరు అందించవచ్చు. శ్రీశైలం బ్యాక్ వాటర్ను కెనాల్ ద్వారా మళ్లించి నల్గొండకు తాగునీరు అందించడం ద్వారా ఆ జిల్లాలో నెలకొన్న ఫ్లోరైడ్ సమస్యను పరిష్కరించాలనేది ఆలోచన. ఈ ప్రాజెక్టు ప్రారంభించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి. 2004లో 1925 కోట్ల అంచనాతో శ్రీకారం చుట్టగా 2007లో పనులు ప్రారంభమయ్యాయి. షెడ్యూల్ ప్రకారం నాలుగేళ్లలో పూర్తి కావల్సి ఉంది. ఈ ప్రాజెక్టు ద్వారా 4.15 లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుంది. 516 గ్రామాలకు సురక్షిత మంచి నీరు లభిస్తుంది. వాస్తవానికి నాలుగేళ్లలో ఈ ప్రాజెక్టు పూర్తి కావల్సి ఉంది. ఈ ప్రాజెక్టులో కీలకమైంది 43.93 కిలోమీటర్ల సుదీర్ఘమైన టన్నెల్ మార్గం. ఇదే అత్యంత ముఖ్యమైంది. టన్నెల్ బోరింగ్ మిషన్ నిర్మాణ సంస్థ పనులు చేపట్టింది. 2 చోట్ల సొరంగాలు, హెడ్ రెగ్యులేటర్, రెండు లింక్ కెనాల్స్, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఉన్నాయి. ఇప్పటి వరకూ శ్రీశైలం జలాశయం ఇన్లెట్ నుంచి 13.93 కిలోమీటర్లు పనులు పూర్తి కాగా అటు నుంచి అంటే మన్నెవారి పల్లె నుంచి 20.43 కిలోమీటర్లు పూర్తయింది. మధ్యలో 9.55 కిలోమీటర్ల టన్నెల్ తవ్వాల్సి ఉంటుంది. మధ్యలో మిషన్ సాంకేతిక సమస్యలతో కొద్దికాలం ఆగిపోయింది. 2019లో భారీ వర్షాలు, వరదల కారణంగా ఇన్లెట్ టన్నెల్లో పెద్దఎత్తున నీళ్లు రావడంతో మరోసారి ఆగిపోయాయి. భౌగోళిక కారణలు, మెషిన్ చెడిపోవడంతో పనులు ముందుకు సాగలేదు. తాజాగా ఈ పనులు మరోసారి ప్రారంభమయ్యాయి. చెడిపోయిన మిషన్ బేరింగులను అమెరికా నుంచి కొనుగోలు చేసి ప్రత్యేక నౌక ద్వారా ఇండియాకు రప్పించారు. చెన్నై పోర్టు నుంచి రోడ్డు మార్గం ద్వారా %ూాదీజ% ప్రాంతానికి చేర్చాల్సి ఉంది. ఈ క్రమంలో రెండు వైపులా తవ్వకాలు పునరుద్ధరించేందుకు ఏర్పాట్లు జరుగుతుండగా పైకప్పు కూలిపోయింది. ప్రాజెక్టు ప్రస్తుతం అంచనా వ్యయం 4,637 కోట్లు కాగా ఇప్పటి వరకూ 2,689 కోట్ల పనులు పూర్తయ్యాయి. 2026 నాటికి పూర్తవుతుందని అంచనా ఉంది. భౌగోళిక, సాంకేతిక కారణాలతో ఈ ప్రాజెక్టు నిరంతరం ఆలస్యం అవుతూనే ఉంది.

# ఇందిరమ్మ రాజ్యంలో ప్రాణాలకు విలువ లేదు

*ఒక పక్క ప్రమాదం జరిగితే... ఎన్నికల ప్రచారానికి సీఎం రేవంత్ : కేటీఆర్*

**హైదరాబాద్,ఫిబ్రవరి24( వెలుతురు):**
ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలు, కూలీల ప్రాణాలకు విలువ లేదని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. రోమ్ తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్టు.. ఎనిమిది మందిని బలిపీఠం ఎక్కించి, గ్రాడ్యుయేట్స్కు గాలం వేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి సిద్ధమయ్యారని కేటీఆర్ విమర్శించారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ కుప్పకూలి ఎనిమిది మంది ఆచూకీ తెలియని ఈ విపత్కర పరిస్థితుల్లో ముఖ్యమంత్రి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో మునిగితేలడం దిగజారుడు రాజకీయమేనని మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రికే జరిగిన ఘోర దుర్ఘటనపై సీరియస్నెస్ లేకపోతే, ఇక అధికార యంత్రాంగానికి ఎక్కడ ఉంటది, రెస్క్యూ ఆపరేషన్ ఎలా ముందుకు సాగుతదని ప్రశ్నించారు. ఓట్ల వేటలో జిల్లాలకు జిల్లాలు చుట్టి వచ్చేందుకు ముఖ్యమంత్రికి సమయం ఉంది కానీ.. ఒక్కసారి క్షతగాత్రుల ఆర్తనాదాలతో మిన్నంటుతున్న ఎస్ఎల్బీసీ టన్నెల్కు వెళ్లే టైమ్ లేదా అని నిలదీశారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల ప్రాణాలకు ఇచ్చే విలువ ఇదేనా అంటూ ధ్వజమెత్తారు. ప్రజాపాలన అంటే నోట్ల వేట.. ఓట్ల వేట మాత్రమేనా అని ఆగ్రహం వ్యక్తంచేశారు.



ఓవైపు సహాయక చర్యలు కొలిక్కి రాకముందే, ఇరుక్కున వారు బతికుండే అవకాశం కనిపించడం లేదని సర్కారు చేతులెత్తేస్తున్న తీరు, మరోవైపు సహాయక చర్యలను పర్యవేక్షించి, బాధితుల కుటుంబాలకు భరోసా ఇవ్వాల్సిన బాధ్యత మరిచి ఎన్నికలే మా తొలి ఎజెండా అనే ముఖ్యమంత్రి, సర్కారుకు కనీస మానవత్వం కూడా లేదా అన్నారు. రోమ్ తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్టు, ఎనిమిది మందిని బలిపీఠం ఎక్కించి గ్రాడ్యుయేట్స్ కు గాలం వేసేందుకు సిద్ధమైన సీఎంను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు. సరైన సమయంలో కాంగ్రెస్కు కర్రుగాల్చి వాత పెడ్తారని ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఇరు రాష్ట్రాలు తేల్చుకోండి

- ఇరురాష్ట్రాల సీఈలు నిర్ణయానికి రావాలి
- కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ప్రత్యేక సమావేశం

**హైదరాబాద్,ఫిబ్రవరి24( వెలుతురు):**
కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ప్రత్యేక, అత్యవసర సమావేశం జరిగింది. ప్రస్తుత నీటి సంవత్సరంలో మిగిలిన కాలానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు నీటి వాటాలపై చర్చించేందుకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కేఆర్ఎంబీ ఛైర్మన్ అతుల్ జైన్ నేతృత్వంలో హైదరాబాద్ జలసౌధలో సమావేశం జరిగింది. ఆంధ్ర ప్రదేశ్ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, తెలంగాణ నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శితో బోర్డు ఛైర్మన్ సమావేశానికి హాజరయ్యారు.ప్పటికే ఏపీ ఎక్కువ నీటిని వినియోగించుకున్నందన్న తెలంగాణ శ్రీశైలం నుంచి ఏపీ నీటి వినియోగాన్ని పూర్తిగా ఆపాలని డిమాండ్ చేసింది. నీటి అవసరాలపై ఇరురాష్ట్రాల సీఈలు నిర్ణయానికి రావాలన్న కేఆర్ఎంబీ సాగర్ కింద పంటల దృష్ట్యా నిర్ణయం తీసుకోవాలని కోరింది. ప్రస్తుత ఏడాది కృష్ణా జలాల్లో తెలంగాణకు 131, ఆంధ్రప్రదేశ్ కు 27 టీఎంసీలు మిగిలి ఉన్నాయని ఇటీవల బోర్డు తేల్చింది. ఈ నెల11 వ తేదీ వరకు నాగార్జున సాగర్?లో 510 అడుగుల పైన 63, శ్రీశైలంలో 834 అడుగుల పైన 30 టీఎంసీల నీరు మిగిలి ఉంది. రెండు జలాశయాల్లో నీటి నిల్వలు, జూన్ - జూలై వరకు తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని వివిధ ఔట్ లెట్ల నుంచి నీరు తీసుకునే ప్రణాళిక వివరాలు ఇవ్వాలని రెండు రాష్ట్రాలను ఇప్పటికే బోర్డు కోరింది. అటు ఆంధ్రపదేశ్ ఎక్కువ నీటిని ఉపయోగించుకుంటోందని, తెలంగాణ ప్రభుత్వం బోర్డు కేంద్ర ప్రభుత్వానికి కొన్ని రోజులు క్రితం ఫిర్యాదు చేసింది.

# మూసీ సుందరీకరణ అడ్డుకుంటున్న కిషన్ రెడ్డి

- హైదరాబాద్ మెట్రో విస్తరణకు అడ్డుపుల్ల
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- నిజామబాద్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న సిఎం
- బిఆర్ఎస్, బీజేపీలపై తీవ్ర ఆగ్రహం

**హైదరాబాద్,ఫిబ్రవరి24( వెలుతురు):**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. ఒకరు కేటీఆర్ అరెస్ట్ను అడ్డుకుంటుంటే, మరొకరు హైదరాబాద్ మెట్రో విస్తరణ, మూసీ సుందరీకరణ అడ్డుకుంటున్నారని ఆరోపించారు. నిజామబాద్లో శాసనమండలి ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న రేవంత్ రెడ్డి మాట్లడుతూ బిఆర్ఎస్, బీజేపీపై విరుచుకుపడ్డారు. ముఖ్యంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. హైదరాబాద్ మెట్రో విస్తరణ విషయంలో కేంద్రం సహకరించకుండా తెలంగాణకు చెందిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు రేవంత్. మెట్రో విస్తరణకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వేగంగా కార్యచరణ మొదలుపెట్టింది. నిధులు కొరత ఉన్నప్పటికీ సొంత నిధులతోనైనా ముందుకు సాగేందుకు విశ్వప్రయత్నాలు చేసింది. అయితే భూసేకరణతోపాటు మెట్రో విస్తరణకు అవసరమైన వేలకోట్ల రూపాయలు నిధులు రాష్ట్ర ప్రభుత్వానికి భారంగా మారాయి. అందులోనూ ఉచిత బస్సు, రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ మెట్రోను విస్తరించడం భారంగా మారింది. ఈ నేపథ్యంలో కేంద్రంపై ఆధారపడక



తప్పలేదు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి . కిషన్ రెడ్డిపై చేసినవి ఆరోపణలు కాదని, తనకు బీజేపీ మంత్రులతో పరిచాయాలున్నాయని, వాళ్లే చెప్పారని రేవంత్ అనడం మాట్లడటం రాజకీయ దుమారం రేపుతోంది.నిధులు విడుదల చేసి, మెట్రో విస్తరణకు సహకరిస్తే, రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పేరు వస్తుందే కానీ, బీజేపీకి రాదు అని కిషన్ రెడ్డి చెప్పారని రేవంత్ రెడ్డి అన్నారు. మెట్రో ముందుకు వెళ్లకుండా ఆపుతున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ అభివృద్ధి చెందడం కిషన్ రెడ్డికి ఇష్టం లేదంటూనే తీవ్ర స్థాయిలో విమర్శించారు. మూసీ ప్రక్షాళన, సుందరీకరణ ప్రాజెక్టు విషయంలో కేంద్రం నుంచి ఏమాత్రం సహకారం రాకపోవడానికి ప్రధాన కారణం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డేనని ఆరోపించారు రేవంత్. యూపిలో గంగా, గుజరజాత్లో సబర్మతి, ఢిల్లో యమున ఇలా అనేక నదులు ప్రక్షాళన చేసిన కేంద్రానికి అదే హైదరాబాద్లో మూసి ప్రక్షాళన ఎందుకు కనిపించడలేదన్నారు. మూసీ సుందరీకరణకు కేంద్రం నుంచి నిధులు రాకుండా, పర్యావరణ అనుమతులు ఇవ్వకుండా కావాలనే అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. పాలమూరు ఎత్తిపోతల పథకంతోపాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు కేంద్రం సహకారం లేకుండా నిలిచిపోతున్నాయంటే దానికి ప్రధాన కారణం కిషన్ రెడ్డి మాత్రమేనని రేవంత్ ఆరోపించారు. సిఎం హెూదాలో ఉండి ఓ కేంద్రమంత్రిపై అందులోనూ ఇదే రాష్ట్రానికి చెందిన సినీయర్ బిజెపి నేతపై చేసిన వ్యాఖ్యలు పెను దుమారం రేపుతున్నాయి. హైదరాబాద్లో మూసీ పరివాహక ప్రాంత ఓటర్ల ఓట్లతో గెలిచిన కిషన్ రెడ్డి అదే మూసీ అభివృద్ధిని ఎందుకు ఓర్వలేకపోతున్నారని నిప్పులు చెరిగారు రేవంత్. కేవలం ఆరోపణలు చేయడమే కాదు, అదే పార్టీకి చెందిన మంత్రులు చెప్పారని అనడం మరింత అగ్గి రాజేసింది.

# సంపాదకీయం..

## యుద్ధాలతో పాఠాలు నేర్వని అగ్రదేశాలు!

ఉక్రెయిన్ యుద్దానికి మూడేళ్లు పూర్తయ్యాయి. ఉక్రెయిన్ యుధ్ధం కారణంగా ఈ మూడేళ్లలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపింది. అనేక దేశాలు ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రభావితం అయ్యాయి. రష్యా అధినేత పుతిన్ అహంకారం, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ మూర్ఖత్వం కారణంగా ఇరు దేశాల ప్రజలు కూడా తీవ్రంగా నష్టపోయారు. అయినా యుద్ధం అయిపోయిదంనడానికి లేకుండా పోయింది. అడపాదడపా దాడులు సాగుతూనే ఉన్నాయి. అలాగే ఇజ్రాయిల్, పాలస్తీనా యుద్ధం కూడా తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రస్తుతానికి నివురుగప్పిన నిప్పులా ఉంది. ప్రపంచంలో రాజ్యాధినేతల కారణంగా చిన్నచిన్న దేశాలు చిగురుటాకులా వణుకుతున్నాయి. ఒక్క ఉక్రెయిన్ యుద్ధం కారణంగానే ప్రపంచం ఎంతగా నష్ట పోయిందీ అందరికీ తెలుసు. ప్రధానంగా ధరలపై విపరీత ప్రభావం చూపింది. ఆర్తిక వ్యవస్థలు చిన్నాభిన్నం అయ్యాయి. ఈ సమయంలో అన్ని దేశాలు ఉమ్మడి నిర్ణయం తీసుకుని భవిష్యత్ యుద్దాల నివారణకు పూనుకోవాలి. మధ్యయుగాల్లో దాడులతో ఆయా దేశాలను కబళించిన రాజ్యకాంక్ష ఉన్న నేతల తరహాలోనే నేటి అగ్రరాజ్యాలు వ్యవహరిస్తున్నాయనడానికి ఎలాంటి సంకోచం అవసరం లేదు. ఇలా సైనిక పాటవం ఉన్న దేశాలు ఇదిగో యుద్ధం అదిగో యుద్ధం అంటూ పరిస్థితులను వేడెక్కించడం కారణంగా ప్రజల బతుకులు ఛిద్రం అవుతున్నాయి. ఇలాంటి పరిస్థితి కొనసాగితే ఇప్పుడు ప్రతి దేశం సైనికంగా బలపడాలి. అలాగే చుట్టుపక్కల ఉన్న దేశాలు సైనిక కూటమిగా ఏర్పడాలి. ఇతరదేశాల దాడులను తట్టుకునేందుకు సైనికంగా బలమైన వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరాన్ని ఉక్రెయిన్ యుద్ధం పాఠాలు నేర్పు తోంది. లేకుంటే ఉక్రెయిన్‌లా లొంగిపోక తప్పదు. ఇటీవలె అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఉక్రెయిన్ అధినేత జెలెన్÷–స్కీనే తప్పుపట్టారు. ఆయన టర్మ్ అయిపోయిన నేతగా ప్రకటించారు. అలాగే గాజాను ఆక్రమించు కుంటామని అన్నారు. ఉక్రెయిన్‌తో యుద్దాన్ని ఆపడానికి రష్యాను కట్టడి చేయడానికి ప్రపంచదేశాల్లో ఏ ఒక్కటీ ప్రయత్నించలేదు. అగ్రరాజ్యాలు తలచుకుంటే ఏ దేశం మీదయినా దాడులు చేయవచ్చని తాజాగా ఉక్రెయిన్ యుద్దంతో మరోమారు తేలిపోయింది. సైనికపరంగా..ఆర్థికంగా బలంగా ఉంటే చాలని రష్యా, అమెరికాలు తేల్చేశాయి. ఇక అణు సామర్థ్యం ఉంటే అంతే సంగతులు. రేపు చైనా కూడా ఇదే నీతిని అవలంబిస్తుందని వేరుగా చెప్పనక్కర లేదు. పక్కనే ఉన్న తైవాన్ తమ భూభాగమే అని వాదిస్తోంది. అనేకమార్లు దాన్ని ఆక్రమించుకునేందుకు ప్రయత్నాలు చేసింది. భారత్‌తో గిల్లి కజ్జాలు పెంచు కుంటోంది. భారత్‌లో ఉన్న అరుణాచల్ తమదే అంటోంది. టిబెట్‌ను అప్పనంగా ఆక్రమించుకుంది చాలక, పాక్‌ను ఎగదోస్తోంది. రెండో ప్రపంచ యుద్ధం తరువాత ప్రపంచం అత్యంత ప్రమాదకరపరిస్థితిలో ఉందని తాజా ఘటనలు రుజువు చేశాయి. గత ప్రపంచ చరిత్రను పరిశీలిస్తే అగ్రరాజ్యాలుగా ఎదిగిన అమెరికా, రష్యాలు దాడులకు తెగగబడుతూనే వచ్చాయి. అమెరికన్లు 1975లో వియత్నాం నుంచి నిష్క్రమించారు. 28 సంవత్సరాల అనంతరం 2003లో ఇరాక్‌ను ఆక్రమించారు. సోవియట్ యూనియన్ సైన్యం 1989లో అఫ్ఘానిస్తాన్ నుంచి వెనక్కి వెళ్లిపోయింది. తరవాత తాలిబన్లను అణచివేసే క్రమంలో అమెరికా అఫ్గాన్‌లో పాగా వేసి చేయి కాల్చు కుంది. 33సంవత్సరాల అనంతరం రష్యా సైన్యం ఉక్రెయిన్‌ను దురాక్రమించింది. అమెరికా రష్యాల అగ్రరాజ్య అభిజాత్యాలకు సమస్త ప్రపంచమూ, ముఖ్యంగా వియత్నాం, అఫ్ఘానిస్తాన్, ఇరాక్, ఉక్రెయిన్‌లు భయానక మూల్యాన్ని చెల్లించుకుంటూనే ఉన్నాయి. ఏ చిన్న కారణం దొరికినా అగ్రరాజ్యాలు తమ ప్రతాపం చూపిస్తున్నాయి. రష్యా, అమెరికాల సరసన ఇప్పుడు చైనా కూడా చేరబో తున్నది. తన ప్రతాపం చూపేందుకు అది అడపాదడపా యత్నిస్తూనే ఉంది. భారత్ వంటి పెద్ద దేశాన్ని కూడా అది భయపెడుతూనే ఉంది. ఇలా పొరుగు దేశం ఉక్రెయిన్‌ను రష్యా దురాక్రమించడమే ఇందుకు తాజా ఉదాహరణగా చెప్పుకోవాలి. అగ్రరాజ్యాలు గతంలో పాల్పడిన సైనిక దుస్సాహసాల గురించి ప్రపంచం ఇప్పుడు ఆలోచించాలి. వియత్నాం, ఇరాక్‌లో అమెరికా, అఫ్ఘానిస్తాన్‌లో సోవియట్ యూనియన్ ఇటువంటి దుస్సాహసాలకే పాల్పడ్డాయి. ఆ మూడు సైనిక జోక్యాలు అంతిమంగా విఫలమయ్యాయి. దురాక్రమించుకున్న దేశంలో ప్రజల జీవితాలను ఛిద్రం చేశాయి. ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర ప్రతికూల పర్యవసానాలకు ఈ దురాక్రమణలు దారితీశాయి. 1965లో అధ్యక్షుడు లిండన్ జాన్సన్ వియత్నాంలో అమెరికా జోక్యంతో మొదల య్యింది. అయితే వియత్నాం అమెరికాను నిలువరించడంలో గట్టిగానే పోరాడింది. క్యూబా విషయంలోనూ అమెరికాకు గట్టి ఎదురుదెబ్బే తగిలింది.1979 డిసెంబర్‌లో అఫ్ఘాని స్తాన్‌ను ఆనాటి సోవియట్ యూనియన్ ఆక్రమించుకుంది. అఫ్ఘాన్‌లో సోవియట్ యూనియన్ ఒక దశాబ్దం పాటు తిష్ఠవేసింది. అయితే రష్యాను వ్యతిరేకించే క్రమంలో అమెరికా తాలిబన్లను సృష్టించింది. విషాద మేమిటంటే సోవియట్ వ్యతిరేక పోరు మత ఛాందసవాదతత్వాన్ని సంతరించుకుంది. అంతర్యుద్ధం కారణంగా అఫ్ఘాన్ శిథిలం అయ్యింది. వియత్నాం నుంచి అమెరికా నిష్క్రమించినట్టుగానే సోవియట్ అఫ్ఘాన్ నుంచి నిష్క్రమించక తప్పలేదు. అఫ్ఘాన్ అనంతరం ఇరాక్‌ను దురాక్రమించేందుకు అమెరికా దాడులు చేసింది. ఇరాక్ వద్ద అణ్వాయుధాలు ఉన్నాయనే కట్టుకథను అమెరికన్ పాలకులు ప్రచారం చేశారు. నిజానికి ఇరాక్‌ను దురాక్రమించుకోవడం అగ్రరాజ్య దురహంకార చర్య తప్ప మరోటి కాదు. అలా అక్కడి సద్దాం ప్రభుత్వాన్ని కూలదోయడమే గాకుండా అతడిని ఉరితీసే వరకు నాటి అధ్యక్షుడు బుష్ నిద్రపోలేదు. ఇలా జరిగిన ఘటనలన్నీ ఇప్పటికీ ప్రపంచాన్ని కలవరపెడుతూనే ఉన్నాయి. వియత్నాం, ఇరాక్‌లు అమెరికాకు భౌగోళికంగా వేల కిలోమీటరల్ దూరంలో ఉన్నాయి. అఫ్ఘానిస్తాన్ సోవియట్ యూనియన్ సరిహద్దులకు సమీపంలో ఉన్న దేశం. ఉక్రెయిన్, రష్యన్ ఫెడరేషన్‌కు పొరుగు దేశం. తాను ప్రపంచ ఏకైక అగ్ర రాజ్యాన్ని కనుక ఎక్కడైనా సరే ఎవరూ తన మాటను జవ దాటకూడదనే అహంకారమే ఇరాక్ ఆక్రమణకు అమెరికాను పురిగొల్పింది. వియత్నాం, అఫ్ఘాన్, ఇరాక్, ఉక్రెయిన్లలో అగ్రరాజ్యాల దాడులు అన్నీ అహంకారపూరితంగా సాగినవే అని చెప్పాలి. అలాగే 1979లో అఫ్ఘాన్‌ను సోవియట్ యూనియన్, ఇప్పుడు ఉక్రెయిన్‌ను రష్యా దురాక్రమించడం పూర్తిగా న్యాయవిరుద్ధం. అధికారంలో ఉన్న అమెరికా, రష్యా నేతల అహంకారమే అందుకు పురిగొల్పాయని భావించాలి. తమకంటే చిన్న వైన, సైనికం గా అంతగా శక్తిమంతం కాని దేశాలను ఆక్రమించుకోవడం తమ హక్కుగా అగ్రరాజ్యాలు భావించడం వల్లనే ఇలాంటి విపత్కర పరిస్థితులను ఇప్పుడు ప్రపంచ దేశాలు చూడాల్సి వస్తోంది. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో ప్రపంచ దేశాలు భవిష్యత్ గురించి ఆలోచించాలి. ఐక్యరాజ్య సమితి ఉత్సవ విగ్రహంలా కాకుండా నిర్ణయాత్మక పాత్ర పోషించాలి. ఐక్యరాజ్యసమితిని బలోపేతం చేయడంతో పాటు, అన్ని దేశాలకు సమాన ప్రాతినిధ్యం దక్కేలా చేయాలి.

# వడివడిగా ఇక అమరావతి అడుగులు

- రాజధాని నిర్మాణాలకు నిర్ణీత కాలవ్యవధి

**అమరావతి,ఫిబ్రవరి24( వెలుతురు):**

అమరాతి విషయంలో సిఎం జగన్ తప్పటడుగులు వేశారని కోర్టులు, కేంద్రం చెప్పినా జగన్ ప్రభుత్వం మాత్రం తప్పుదిద్దుకునే ప్రయత్నం చేయకపోవడంతో రాజధాని అన్నదఇ లేకుండా ఆంధ్రప్రదేశ్ ఐదేళ్ల పాటు అంధకారంలో మగ్గింది. ఇది ఓ మూర్ఖ చక్రవర్తి కారణంగానే ఇలా జిగిందని చెప్పుకోవాలి. విశాఖ రాజధాని అని చెబుతూ వచ్చి ప్రజలు నమ్మించే ప్రయత్నంలో విలాసవంతమైన భవనాలు నిర్మించుకున్నారు. అధికారంలోకిరాగానే ఐదేళ్ల క్రితమే ఆ పని చేసివున్నా ఈ పాటికి ఎపికి ఓ రాజధాని అనేది ఉండేది. విశాఖను కూడా రాజధాని చేసుకుంటే అడ్డుకునే వారు ఉండేవారు కాదు. కానీ మూడు రాజధానుల పేరుతో ఆడిన నాటకాలు ఎపి పురోభివృద్ధిని పూర్తిగా దెబ్బతీసాయి. రాజధాని అన్నది లేకుండా చేశాయి. అందుకే దానిని సరిదిద్దు కోవాలని అధికార టిడిపి సంకల్పించింది. కేంద్రం కూడా నిధులు సమకూరుస్తోంది. చంద్రబాబు రాకతో మళ్లీ అమరావతి పనుల్లో వేంగ పుంజుకుంది. పనులు ప్రారంభించడానికి ముమూర్తం కూడా కుదిరింది. త్వరగా పూర్తి చేయాలనే వివిధ పార్టీల నేతలు అభిప్రాయపడుతున్నారు. గత ఐదేళ్ల పాలపా కాలంలో జగన్ ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా మూడు రాజధానులతో ప్రజలను గందరగోళంలోకి నెట్టేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కూడా రాజధాని అమరావతి నిర్మాణానికి దోహదపడి ఉంటే బాగుండేది. అమరావతికి సంబంధించి చంద్రబాబు నాయుడు పట్టుదలతో ముందుకు



సాగుతున్నారు. ఈ విషయాన్ని తేలికగా తీసుకోవద్దన్నారు. రాజధాని లేని రాజ్యం లాగా ఆంధ్రపద్రేవ్ కొనసాగడం ఎంతమాత్రం సరికాదన్నారు. గత ప్రభుత్వంపై కక్షతో ఇలాంటి కీలక విషయంలో తీసుకున్న నిర్ణయాలు ప్రజల భవిష్యత్‌ను అంధకారంలో పడేశాయని బాబు అన్నారు. అమరావతి కోసం కేంద్రంపై ఒత్తిడి పెంచారు. రాజధానిగా తాము అమరావతికి కట్టుబడి ఉంటామని అన్ని పార్టీల నేతలు అన్నారు. అమరావతిని పక్కన పెట్టడంతో ఎపికి పెట్టుబడులు వెనక్కి పోయాయని టిడిపి నేతలు అన్నారు. రైతుల ఆందోళనతో జై అమరావతి నినాదం హోరెత్తినా జగన్ ఊనాడు ప్యాలెస్ నుంచి బయటకు రాలేదు. అమరావతే తమ అంతిమ లక్ష్యం అంటూ అక్కడి రైతులు, మహిళలు, కూలీలు ఉద్యమ పిడికిలి బిగించి, లక్ష్యాన్ని చాటారు. ఎన్ని అవమానాలు ఎదురైనా.. అడ్డంకులు కల్పించినా.. కేసులు పెట్టినా అడుగులు వెనకకు పడవంటూ తెగేసి చెప్పారు. రైతులు, మహిళలు దీక్ష చేపట్టి జగన్‌కు కనువిప్పు కలిగించారు. ఏకైక రాజధానిగా అమరావతినే కొనసాగించాలన్న డిమాండ్‌తో ఉద్యమిస్తున్న రైతులు, మహిళలు ఓ రకంగా విజయం సాధించారని చెప్పాలి.

# గ్రామాల్లో కోతుల బెడద..నగరాల్లో కుక్కల బాధ

- పిల్లలు,మహిళలు, వృద్దులు స్వేచ్ఛగా వెళ్లలేని పరిస్థితి
- చర్యలు తీసుకోవడంలో అధికారుల విఫలం

**హైదరాబాద్,ఫిబ్రవరి24( వెలుతురు):**




గ్రామాల్లో కోతుల బెడద తీవ్ంగా ఉంది. పంటలను నాశనం చేస్తున్నాయి. ప్రజలమీద పడి రక్కుతున్నాయి. గ్రామాల్లో ప్రజలు తమ ఇంటిని ఓ జైలులాగా గ్రిల్స్‌తో నిర్మించుకుంటున్నారు. స్థానిక ఎన్నికల మడావిడిలో ఇప్పుడు చాలామండి కోతుల సమస్యను తెరపైకి తెస్తున్నారు. కోతుల నిర్మూలనకు ఏం చేస్తారో చెప్పాలని అడుగుతున్నారు. అయితే అటవీ అధికారులు మాత్రం ఇన్నేళ్లయినా కోతులను తరలించే చర్యలు చేపట్టలేదు. గతంలో కెసిఆర్ సిఎంగా ఉన్న సమయంలో కోతులు వాపస్ పోవాలని నినాదం ఇచ్చారు. ఆయన పోయారు తప్ప, కోతులు మాత్రం అక్కడే ఉన్నాయి. పాలకుల్లో చిత్తశుద్ధి లేదనడానికి ఇదే నిదర్శనం. అలాగే రేవంత్ సర్కార్ కూడా పెద్దగా పట్టించుకోవడం లేదు. అటవీశాఖ మంత్రి కొండా సురేఖ ఏనాడూ ఈ సమస్యపై కనీస విచారణ కూడా చేయలేదు. ఏదైనా ఘటన జరిగినప్పుడు హడావిడి చేయడం..తరవాత మిన్న కుండడం ప్రభుత్వాలకు పరిపాటిగా మారింది. అగ్గిప్రమాదాలు, బస్సుల ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు, కాలువల్లో కొట్టుకు పోవడం, వీధికుక్కల బారిన పడడం వంటి అనకానేక ప్రమాదాల సందర్భంగా జరుగుతున్న తీరు ఇందుకు నిదర్శనంగా చూడాలి. ప్రమాదాలు జరగ్గానే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పడం, మళ్లీ మరచి పోవడం..జరుగుతోంది. యథారాజా తథా ప్రజ అన్న చందంగా అధికారుల తీరు ఉంటోంది. అధికారులు అప్పటికప్పుడు హడావిడి చేయడం తప్ప మరోటి కానరావడం లేదు. ఎపిలో గ్యాస్ లీక్ ప్రమాదాలు కూడా ఈ కోవలోకే వస్తాయి. ఈ క్రమంలో హైదరాబాద్ నగరంలో కుక్కల గుంపులు అనేకమందిని బలి తీసుకున్నాయి. ఉదయం ఒంటరిగా వెళ్లలేని పరస్థితి ఉంది. నగరంలో దాదాపు 4 లక్షల 61 వేల కుక్కలు ఉన్నాయని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అయితే వీటికి తోడు పెంచుకుంటున్న కుక్కలు కూడా మరో ఐదు లక్షలు ఒక్క గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే ఉంటాయని తెలుస్తోంది. ఇందులో జర్మన్ షెఫర్డ్, డాబర్మెన్ లాంటిలాంటి భయంకరమైన కుక్కలు కూడా ఉన్నాయి. ఈ కుక్కలన్నీ వీధుల్లో తిరుగుతూ.. సామాన్య ప్రజలకు భయ భ్రాంతులను కలిగిస్తున్నాయి. అలాగే కుక్కల దాడితో ప్రమాదాలు జరుగతున్న ఘటనలు కూడా ఉన్నాయి. అధికారులు చేస్తున్న ఖర్చు వల్ల ప్రభుత్వ ఖాజానా గుల్ల అవుతోందే తప్ప లక్ష్యం నెరవేరడం లేదని హైదరాబాద్ డెవలప్‌మెంట్ కమిటీ ఛైర్మన్ కె. కాశీనాధ్ గతంలో అనేకమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకుని వచ్చారు. కుక్కలు పరుగెత్తుకుని వస్తున్న సందర్భాల్లో టూవీలర్‌పై పోతూ కిందపడి దెబ్బలు తాకిన వారు, ప్రమాదాలకు గురయిన వారు అనేకులు ఉన్నారు. అలాగే నడకదారిలో ఇవి అడ్డగించి కరుస్తున్న కేసులు అనేకం ఉన్నాయన్నారు. పిల్లలు వీధుల్లో లేదా పార్కుల్లో స్వేచ్ఛగా ఆడుకునే పరిస్థితి నగరంలో లేదు. మహిళలు, వృద్దులు ధైర్యంగా రోడ్డుపై అడుగు పెట్టకుండా కుక్కలు అడ్డుకుంటు న్నాయి. ఇకపోతే వీధికుక్కలకు తోడు పెంచుకుంటున్న కుక్కలు కూడా రోడ్లపైనే మలమూత్రాలు పోయడం వల్ల వీధులు ఖరాబు అవుతున్నాయని, వాటిని క్లీన్ చేయడం పారిశుధ్య సిబ్బందికి కూడా సమస్యగా ఉంది. కుక్కల పెంపకందారులు నిబంధనలు పాటించకుండా రోడ్లపైనే వాటిని మలమూత్రాలకు వదిలేస్తున్నారు. పెట్ డాగ్స్‌కు లైసెన్స్ తప్పనిసరి చేసి,నిబంధనల మేరకు పెంచుతున్నారా లేదా అన్నది కూడా చూడాల్సి ఉంది. కుక్కల కోసం నగర శివార్లలో సషెల్టర్లు ఏర్పాటు చేసి, స్టెరిలైజ్ చేయడం వల్ల మంచి ఫలితాలతో పాటు డాగ్ లవర్స్‌కు కూడా వాటిని రక్షించుకునే అవకాశం ఉంటుంది. నగరంలో ఉన్న వీధికుక్కల్లో 75 శాతం కుక్కలు అంటే 3 లక్షల20 వేల కుక్కలకు స్టేరిలైజేషన్ పూర్తి చేశామని బల్దియా వెటర్నరీ ఆఫీసర్లు చెబుతున్నారు. నగరంలో వీధి కుక్కలు, కోతుల సమస్యను పరిష్కరిం చేందుకు తోణ చర్యలు తీసుకోవాల్సి ఉంది. గతంలో కుక్క కరిచి ఓ బాలుడు చనిపోతే.. ఆ కుటుంబానికి నష్ట పరిహారం ఇవ్వకుండా ప్రభుత్వం కేవలం సారీ చెప్పి చేతులు దులుపుకుందని పీసీసీ చీఫ్‌గా ఉన్న రేవంత్ రెడ్డి ఆనాడు ఆరోపించారు. కనీస సానుభూతి చూపని రాక్షస ప్రభుత్వం ఇది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ ఇప్పుడు కనీస చర్యలకు ఆయన కూడా ఉపక్రమించడం లేదు.

# రెండేళ్లు పూర్తి చేసుకన్న రాష్ట్ర గవర్నర్

## వివాద రహితుడుగా జస్టిస్ అబ్దుల్ నజీర్

**అమరావతి,ఫిబ్రవరి24 ( వెలుతురు):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన గవర్నర్‌గా విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ రెండేళ్ల ప్రయాణం పూర్తి చేసుకున్నారు. 2023 ఫిబ్రవరి 24న ఆయన ఎపి గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. విజయవాడలోని రాజ్‌భవన్‌లో ఆయన చేత ఆనాటి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ఆనాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో పాటు ప్రతిపక్షనేత చంద్రబాబు, పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఏపీకి మూడో గవర్నర్‌గా సయ్యద్ అబ్దుల్ నజీర్ బాధ్యతలు చేపట్టారు. కర్ణాటకకు చెందిన అబ్దుల్ నజీర్.. సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పని చేయకుండానే.. దేశ అత్యున్నత న్యాయస్థానానికి ప్రమోట్ అయిన మూడో న్యాయమూర్తిగా నజీర్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. 2023 జనవరిలో పదవీ విరమణ చేసిన ఆయన ఫిబ్రవరి మాసాంతానికి ఒక రాష్ట్ర గవర్నర్ గా ప్రమాణ స్వీకారం చేయటం విశేషం. ఆనాటి ఎపి గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్



స్థానంలో జస్టిస్ అబ్దుల్ నజీర్ నియమితులయ్యారు. అప్పటి వరకు రాష్ట్ర గవర్నర్‌గా కొనసాగిన బిశ్వ భూషణ్ హరిచందన్ ఛత్తీస్‌గఢ్ గవర్నర్‌గా నియమితులు కావడంతో నజీర్ ప్రమాణం చేశారు. గత రెండేళ్లుగా నజీ÷– వివాద రహితుడి గా పేరు సంపాదించుకు న్నారు. ప్రబుత్వ కార్యక్రమాల్లో ఏనాడూ తలదూర్చలేదు. అనేక రాష్ట్రాల్లో గవర్నర్లపై విమర్శలు వస్తున్న క్రమంలో ఇక్కడ మాత్రం నజీర్ ప్రశాంతంగా ఉంటూ...తన విధుల్లో నిమగ్నమయ్యారు. 1958 జనవరి 5న కర్ణాటకలోని బెలువాయిలో జన్మించిన అబ్దుల్ నజీర్.. మంగళూరులో న్యాయవిద్యను అభ్యసించారు. 1983లో కర్ణాటక ఉన్నత న్యాయస్థానంలో అడ్వకేట్ గా ప్రాక్టీస్ మొదలు పెట్టారు. 2003 మే నెలలో కర్ణాటక హైకోర్టు అడిషనల్ న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ఆ తర్వాత అదే హైకోర్టులో పర్మినెంట్ న్యాయమూర్తిగా అవకాశం చేజిక్కించుకున్నారు. కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తిగా విధులు నిర్వహిస్తూనే 2017 ఫిబ్రవరిలో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు పదోన్నతి లభించింది. అలా సుప్రీంలో పదవీవిరమణ పొందాక నేరుగా ఎపి గవర్నర్‌గా నియమితులయ్యారు. రెండేళ్లు పూర్తి చేసుకున్న గవర్నర్ నజీ÷–కు సిఎం చంద్రబాబు సహా అంతా అభినందనలు తెలిపారు.

( ఆధ్యాత్మిక చింతన )

## ఆనందమే అసలు సిసిలు ఐశ్వర్యం !



**తిరుమల,ఫిబ్రవరి24( వెలుతురు):**

సంతోషంగా ఉండటమనేది ఎంతో అవసరం. ఎంత సంపాదించానే దానికన్నా మనం ఎంత సంతోషంగా ఉన్నామన్నదే ముఖ్యం. మనం ఎంత సంపాదించామనే దానిపై ఇది ఆధారపడి ఉండదు. సంతోషమన్నది మన మానసిక ప్రవర్తనను బట్టి ఉంటుంది. మనస్సులో ఆనందంగా ఉండాలన్న సంకల్పం ఉంటే అందుకు అడుగు పడుతుంది. ప్రతి విషయానికి ఆందోళన చెందితే...డబ్బు, స్వార్థం కోసం తంటాలు పడితే ఆనందం ఆవిరైపోయింది. ఎన్ని ఆధునిక పరికరాలు మన వద్ద ఉన్నాయనే దానిపైనా ఉండదు. అవసరాన్ని బట్టి భారమైన విషయాల్ని తేలిగ్గా భావించాలి. జీవితంలో చేసిన తప్పులన్నీ క్షమించేయాలి. స్నేహితులతో, కుటుంబ సభ్యులతో తగవులు మానాలి. మనం మానవ మాత్రులమని గుర్తించాలి. బాధ కలిగించే సంఘటనలు జీవితంలో ఎన్నో జరుగుతాయి. పగలు, ప్రతీకారాలు సంతోషాన్నివ్వవు. పగ అంటే తలపై ఎంతో భారంతో ఒక కొండ పైకి ఎక్కుతున్నట్టే! బరువంతా దింపుకొంటే కొండ ఎక్కడం తేలిక. అవసరాన్ని బట్టి మన డబ్బు, శారీరక శ్రమ, మానసిక శ్రమ, మన సమయాన్ని ఇతరులకివ్వాలి. ఇతరుల విజయం, సంతోషం కోసం పాటుపడాలి. అనాథలకు సేవ చేయడంలో సంతోషం దాగి ఉంటుంది. 'సొంత లాభం కొంత మానుకు పొరుగు వానికి తోడు పడవోయ్... అన్న గురజాడ మాటలను చేతల్లో చూపెడితే సంతోషం జాడ తెలుస్తుంది. ఇతరులు సంతోషం కోసం చెట్టు ఫలాలిస్తుంది. ఇతరుల సంతోషం కోసం ఆవు పాలిస్తుంది. ఇతరుల సంతోషం కోసం నది నీరిస్తూ ప్రవహిస్తుంది. అందుకే, ఇతరులు సంతోషం కోసం కొంతైనా మనిషన్న వాడు కృషిచేయాలి. అప్పుడే మానవ జన్మకు సార్థకత కలుగుతుంది.

## నూతన జేఎన్టీయూ వీసీ కిషన్ కుమార్ రెడ్డి ని కలిసిన బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు రవి కిరణ్



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 24:** నూతన జేఎన్టీయూ వీసీ కిషన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు రవి కిరణ్ కలిసి శాలువా కప్పి,పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేసినట్లు పేర్కొన్నారు. ఇంజనీరింగ్ కాలేజీల్లో నాణ్యమైన విద్యను అందించేవిధంగా కృషి చేయాలని కోరారు. అడ్మిషన్ల నోటిఫికేషన్ ప్రక్రియలో ఏలాంటి లోటు పాట్లు లేకుండా చూడాలని కోరారు.

## జర్నలిస్ట్ ల న్యాయమైన సమస్యలు పరిష్కారించాలి.

- బీసీ ఉద్యమ నేత జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 24:** జర్నలిస్ట్ ల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.గత కొన్ని సంవత్సరాలుగా జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు, అక్రెడిటేషన్ కార్డులు,హెల్త్ కార్డులు, పెన్షన్ స్కీం, దాడుల నివారణకు ప్రత్యేక కమిటీల ఏర్పాటు, చిన్న, మధ్య తరహా పత్రికలకు ప్రభుత్వ గుర్తింపు, జర్నలిస్టుల ప్రత్యేక రక్షణ చట్టం డిమాండ్ల కోసం వారు చేయని ప్రయత్నమంటూ లేదు.అన్ని రాజకీయ పార్టీలు రేపు మాపు అని చెప్పి చేతులు దులుపుకుంటున్నాయని అన్నారు.ఈ రాష్ట్ర ప్రభుత్వం అయినా వారి యొక్క సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి గారికి బీసీ సంక్షేమ సంఘం ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాం.తాము అధికారంలోకి రాగానే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలిస్తామని గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పును సాకుగా చూపి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా కాలయాపన చేయడం సరికాదన్నారు.

## గుడి సమస్యలను పరిష్కరించాలి

- డివిజన్‌లో కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్






**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 24:** సోమవారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ లోని దత్త నగర్ వాసులు డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ గారికి ఫోన్ చేసి పలు సమస్యలను తెలియజేయడం జరిగింది. దీనిపై వెంటనే స్పందించిన కార్పొంటర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్ అక్కడికి వెళ్లి సమస్యలను తెలుసుకున్నారు. బస్తి వాసుల సమాచారం ప్రకారం అక్కడున్న గుడి పక్కనే ఉన్న చెట్టు ఎండిపోయి కరాపు కావడంతో గుడిలో క్రాక్ రావడం వల్ల ఆ చెట్టు కూడా ఎప్పుడో కూలిపోయే స్థితిలో ఉందని తెలియజేశారు అలానే అక్కడున్న రెండు బోర్లను మరియు కమ్యూనిటీ హాల్లో సరిచేయాలని కోరారు. దీనిపై వెంటనే జిహెచ్ఎంసి ఏఈ మరియు వర్క్ ఇన్స్పెక్టర్ రాము మరియు హార్టికల్చర్ ఫియాజ్ నువ్వు పిలిచి వారి దృష్టికి సమస్యను తీసుకెళ్లి వాటిని వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా హార్టికల్చర్ డిపార్ట్మెంట్ ఆఫీసర్ ఉండడం వల్ల వెహికల్ రావడానికి ఇబ్బంది అవుతుంది కాబట్టి దానిని లేబర్ ని పెట్టి తీపియ్యడానికి ప్రయత్నించామని కోరారు. వాటర్ వర్క్స్ బిజిఎం మరియు మేనేజర్ దృష్టికి బోరింగ్ సమస్యలను తీసుకెళ్లి వాటిని వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దత్త నగర్ వాసులు తుల్జారాం అశ్విన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలి

: రాపర్తి వెంకటేష్




**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 24:** ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారులకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని నేడు దరఖాస్తుదారులతో సుందర విజ్ఞాన కేంద్రంలో సిపిఐఎం ముషీరాబాద్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం గ్రేట్ హైదరాబాద్ ముషీరాబాద్ నియోజక వర్గం కార్యదర్శి రాపర్తి వెంకటేష్ మాట్లాడుతూ ముషీరాబాద్ నియోజకవర్గం పరిధిలో సుమారు 40వేల మంది ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని వీరందరికీ మిగిలిపోయి ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని, సొంత జాగాలు ఉన్న వారికి వెంటనే 5 లక్షలు కేటాయించాలని డిమాండ్ చేశారు.సొంత జాగాలు లేనటువంటి వాళ్ళందరికీ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించి ఇళ్ళ నిర్మాణానికి డబ్బులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆలస్యం చేస్తే హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.



ముషీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని అన్ని బస్తీలలో ఇందిరమ్మ ఇళ్ల సాధన కోసం కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని లబ్ధిదారులందరూ ఇల్లు సాధించేంతవరకు ఈ పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో సిపిఎం పార్టీ ముషీరాబాద్ నియోజకవర్గ కార్యదర్శి ఆర్. వెంకటేష్ తో పాటు జోన్ కార్యదర్శివర్గ సభ్యులు కె రమేష్, హెచ్ సి ఎఫ్ నాయకులు వి విజయకుమార్, ముషీరాబాద్ జోన్ కమిటీ సభ్యురాలు వెంకటమ్మ, నాయకులు మల్లయ్య, నారాయణమ్మ, రమణమ్మ, రాజు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో విద్యకు 15 శాతం నిధులు కేటాయించాలి

- బిహెచ్ఎస్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంజమూరి రఘునందన్ డిమాండ్.



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 24:**

రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని బాలల హక్కుల సంక్షేమ సంఘం(బిహెచ్ఎస్ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంజమూరి రఘునందన్ అన్నారు. ఈ రోజు బాగ్ లింగంపల్లి, సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో దళిత బహుజన ఫ్రంట్ (డి బి ఎఫ్) జాతీయ కార్యదర్శి పి శంకర్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు.

అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మేనిఫెస్టోలో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చి విస్మరించిందన్నారు. 2024 - 25 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ లో కేవలం 7.3 శాతం నిధులు మాత్రమే కేటాయించి తమ హామీని తామే తుంగలో తొక్కిందన్నారు. మార్చిలో ప్రవేశపెట్టే రాష్ట్ర బడ్జెట్ లోనైనా ఎన్నికల హామీ ప్రకారం 15 శాతం నిధులు కేటాయించి మాట నిలబెట్టుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

ఎస్ సి, ఎస్ టి కమీషన్ ఛైర్మెన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ రౌండ్ టేబుల్ సమావేశంలో అందరూ కోరినవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ఇప్పుడున్న 7.3 శాతం నిధులు ఏమాత్రం సరిపోవని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వము మార్చిలో ప్రవేశపెట్టబోయే బడ్జెట్ లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలనీ కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి లేఖ వ్రాస్తానని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు కరువై విద్యార్థులు సమస్యల మధ్య చదువులు కొనసాగిస్తున్నారని, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, గురుకులాల్లో, సంక్షేమ వసతి గృహాలల్లో నాణ్యతతో కూడిన పౌష్టికాహారం సక్రమంగా అందించాలని కోరారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఎస్ సి, ఎస్ టి కమీషన్ సభ్యులు రాంబాబు నాయక్, కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ కె.లక్ష్మీనారాయణ,ఎంవీఎఫ్ నేషనల్ కన్వీనర్ ఆర్ వెంకట్ రెడ్డి, DBF నాయకురాలు పులి కల్పన, మామిడి నారాయణతో పాటు విద్యార్థి సంఘాల నాయకులు, తల్లుల సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## చట్ట సభల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలి

- కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని కాంగ్రెస్ జాతీయ నాయకత్వానికి విజ్ఞప్తి
- జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్క లంబకు వినతిపత్రం అందజేసిన ఇందిరా శోభన్



**వెలుతురు హైదరాబాద్, ఫిబ్రవరి 24:** చట్ట సభల్లో మహిళలకు కేటాయించనున్న 33 శాతం సీట్లలో.. బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు రిజర్వేషన్ల కల్పించాలని అఖిలభారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్క లంబాను కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ఇందిరా శోభన్ కోరారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. సోమవారం గాంధీభవన్‌లో ఆల్కలంబాను కలిసి, ఆమెకు ఇందిరా శోభన్ వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 33 శాతం సీట్లలో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించకపోతే ఆయా వర్గాల్లోని మహిళా నాయకురాళ్లకు అన్యాయం జరుగుతుందన్నారు. అగ్రవర్ణ మహిళలకు ఉన్న రాజకీయ పలుకుబడి, ఆర్థిక శక్తుల అండ, ఇతర వర్గాల్లోని మహిళలకు ఉండవన్నారు. ఈ నేపథ్యంలోనే మహిళలకు కేటాయించే సీట్లలోనూ రిజర్వేషన్లు అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. బడుగు, బలహీన వర్గాల మహిళల సాధికారతకు ప్రాధాన్యతను ఇచ్చే కాంగ్రెస్ పార్టీ, జాతీయ స్థాయిలో ఈ అంశంలో ఓ స్టాండ్ తీసుకోవాలని ఇందిరా శోభన్ విజ్ఞప్తి చేశారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం పార్లమెంటులో కొట్లాడుతున్న ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్‌గాంధీ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లాలని ఆల్క లంబాను ఇందిరా శోభన్ కోరారు. సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడిన వర్గాల మహిళలకు సాధికారత చేకూరాలంటే, చట్ట సభల్లో వారి వాటా వారికి దక్కాల్సిన అవసరం ఉందని రాహుల్‌గాంధీ గారు గ్రహించి, బీసీ ఎజెండాను ఎత్తుకున్నారు అని ఇందిరా శోభన్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. మహిళా కాంగ్రెస్ తరపున దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున కేంద్ర ప్రభుత్వంపైన ఒత్తిడి తేవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందులో భాగంగానే, తెలంగాణలో కూడా సీఎం రేవంత్‌రెడ్డి కులగణన చేయించారని ఇందిరా శోభన్ ఆమె దృష్టికి తీసుకున్నారు.

## డా.సూర్యప్రకాష్ రావుకు టాప్ మోస్ట్ హెల్త్ కేర్ లీడర్స్ గ్లోబల్ అవార్డు...






**వెలుతురు, హైదరాబాద్ 20, ఫిబ్రవరి:** కేర్ హాస్పిటల్ సీనియర్ ఇంటర్నే షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ వి. సూర్య ప్రకాషరావు టాప్ మోస్ట్ హెల్త్ కేర్ లీడర్స్ గ్లోబల్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం శివం రోడ్డులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో మాట్లాడుతూ వరల్డ్ హెల్త్ అండ్ వెల్నెస్ కాంగ్రెస్ అండ్ అవార్డ్ 2025 తొమ్మిదవ ఎడిషన్ ఈ అవా ర్డుకు తనను ఎంపిక చేసినట్లు చె ప్పారు. గత కొన్ని దశాబ్దాలుగా తా ను పదివేలకు పైగా గుండె కు సం బంధించిన ఆపరేషన్లు విజయవం తం చేసినందుకు తనకు ఈ అవా ర్డు వచ్చిందని తెలిపారు. ఈ అవా ర్డును ముంబాయిలో ఇటీవల జరిగి న అవార్డుల ప్రధానోత్సవంలో అం దుకున్నట్లు ఆయన తెలిపారు. గుం డె జబ్బులకు అధునాథనమైన పద్ద తిలో ఆపరేషన్ తో పాటు అంతర్జా తీయ సదస్సులు నిర్వహించి గుండె ఆపరేషన్ లో తీసుకోవాల్సిన జాగ్ర త్తలు మెళకవలను వివరించామని చెప్పారు. ఈ అవార్డు రావడం సం తోషంగా ఉందని ఆయన తెలిపారు.

## రాచకొండ శివాలయం పరిధిలో మద్యం మాంసాలను నిషేధించాలని చౌటుప్పల్ ఆర్డిఓ గారికి వినతిపత్రం

**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు ఫిబ్రవరి 24:**

సంస్థాన్ నారాయణపురం మండలం పరిధిలోని రాచకొండ ప్రాంతంలో మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా శివలింగానికి భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. అదే క్రమంలో శివాలయం పరిసర ప్రాంతాలలో అన్య మతం సంబంధించిన వ్యక్తులు మహాశివరాత్రి పర్వదినాన హిందువుల యొక్క మనోభావాలు దెబ్బతీస్తూ అక్కడ మద్యం మాంసాలు విక్రయిస్తూ ఉపవాసం ఉన్న భక్తులకు ఆటంకం కలిగిస్తున్నారు. శివరాత్రి యొక్క పర్వదినాన్ని ఉపవాస దీక్షకు ఆటంకం కలిగిస్తున్న మద్యం , మాంసాలను శివాలయం పరిసర ప్రాంతాలలో పూర్తిగా నిషేధించాలంటూ విశ్వహిందూ పరిషత్ సంస్థాన్ నారాయణపురం కమిటీ చౌటుప్పల్ లోని ఆర్డిఓ ఆఫీస్ లో స్థానిక ఆర్డిఓ వి శేఖర్ రెడ్డి కి వినతి పత్రం అందజేయడం జరిగింది. భక్తులకు సదుపాయాల కేటాయించాలని అన్యమత ప్రచారం జరగకుండా నిషేధించాలని తగిన చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ మండలాధ్యక్షుడు ఐతరాజు స్వామి కోరారు .ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ గోరక్షణ సమితి మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి , జిల్లా సహ కార్యదర్శి గరిషే శేఖర్ పాల్గొన్నారు.



## ఆలయాల వద్ద భక్తులకు సౌకర్యాలను కల్పించాలి: కార్పొరేటర్



**వెలుతురు, హయత్ నగర్, ఫిబ్రవరి 24:** ఆలయాల వద్ద పరిశుభ్రత పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అధికారులను కోరారు,బుధవారం నాడు మహాశివరాత్రి పురస్కరించుకొని ఆలయాల వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి సంబంధిత శానిటేషన్ జవాన్ రామ్ చందర్ కి సూపర్వైజర్లు జవాన్ మధు , వెంకట్ రెడ్డి , రాజ్ కుమార్ ,యాదయ్య తదితరులకు ఆయన సూచించారు.

## పెద్ద అంబర్ పేట్ లో పూజలను నిర్వహించిన ఎంపీ చామల



**వెలుతురు, పెద్ద అంబర్ పేట్, ఫిబ్రవరి 24:** రంగారెడ్డి జిల్లాలోని పెద్ద అంబర్ పేట్ మున్సిపల్ పరిధి ఉన్న సదాశివ హెవెన్స్ లో గల భవానీ సదా శివాలయంలో ప్రత్యేక పూజలను భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి నిర్వహించారు,స్వామివారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించినట్లుగా కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు, అలాగే ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు, అలాగే భువనగిరి పార్లమెంట్ నియోజక వర్గంలో ఉన్న అన్ని ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిందని ఆయన గుర్తు చేశారు.

## అపోలో డెంటల్ క్లినిక్ ను ప్రారంభించిన ఉప్పల్ ఏమ్మెల్యే బండారు లక్ష్మా రెడ్డి





**సైనికపూరి వెలుతురు ఫిబ్రవరి 24:** సోమవారం రోజున సైనికపూరి లో అపోలో డెంటల్ క్లినిక్ ఉప్పల్ ఏమ్మెల్యే బండారు లక్ష్మా రెడ్డి ప్రారంభించినరు ఈ కార్యమంలో డాక్టర్. ఎస్. మల్లారెడ్డి బీజేపీ నాయకులు, బిఎస్ఏ జాతీయ అధ్యక్షులు నల్ల రాధా కృష్ణ, బోసుపల్లి ప్రతాప్, డాక్టర్. రాహుల్ రెడ్డి, డాక్టర్. చందన్ కుమార్, డాక్టర్. నర్సింహా గౌడ్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ ఆంజనేయ స్వామి మరమ్మ యాడి వార్షికోత్సవాలు



**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు ఫిబ్రవరి24:** సంస్థాన్ నారాయణపురం మండలం పరిధిలోని వాచ్యతండాలో శ్రీ ఆంజనేయ స్వామి,మేరమ్మ యాడి వార్షికోత్సవాలు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ ఉత్సవాల్లో భాగంగా ఆంజనేయ స్వామి పూజ,గ్రామ ప్రజలచే ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం గ్రామస్తుల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ వాంకుడోతు బన్సీలాల్ , వాంకుడోతు సుధాకర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ, వాంకుడోతు భాగ్య , వాంకుడోతు రాజు, తెరాస పార్టీ యువజన విభాగం అధ్యక్షులు వాంకుడోతురాజు (మాజీ ఉపసర్పంచ్ ),వాంకుడోతు లచ్చు, గణేష్, మనోజ్ కుమార్, రమేష్, ప్రసాద్, గోపీచంద్, భాస్కర్, వాచ్య, సక్కు గన్న, మోహన్ , శివ రాథోడ్, సాయికుమార్, పాండు, శంకర్, శ్రీను, హనుమంతు, భీచ్య ,ప్రజలు తదితరులు, పాల్గొన్నారు.

# చిన్న మేఘా మీరు మారండి...!




- సామాన్య కార్యకర్తల హితవు...!
- హెూదా అనేది ఎవడో ఇస్తే రాదు...!
- మన కష్ట ఫలితం ప్రజా తీర్పు పై ఉంటుంది..!
- నిన్నోచ్చినోన్ని ప్రజలు ఎందుకు నమ్మారు..?
- 46ఏండ్ల నిన్ను ఎందుకు వద్దన్నారు..?
- ఇతర పార్టీల దోస్తాన్ మిమ్మల్ని చిన్న చూపు చూస్తుందా...!?
- అధికారులు భయపడకుంటే పనులు జరగవ్...!?
- అదే నిరంజన్ రెడ్డి ఇంటిదగ్గర పనులు ఎలా జరిగాయి..!?
- మీ స్థాయి చాలా గొప్పది దిగజార్చుకోకండి..!?
- పార్టీ కి కట్టుబడి ఉండటమంటే మొగుడికి కాపురం చేయటం లాంటిది...!
- రాష్ట్ర స్థాయి పదవిలో ఉంటూ ఇంటివెనక పడి చావకండి..!
- పార్టీని నవ్వుల పాలు చేసింది ఎవరు...?
- ఇరువురు కలిస్తే ప్రజలకు, కార్యకర్తలకు ఎంతో బలం
- కార్యకర్తలే మీ ఇరువురికిబలగం..

**వెలుతురు వనపర్తి ఫిబ్రవరి 24, 2025:**
వనపర్తి లో కాంగ్రెస్ నాయకుల పోరు ఇంత అంతా కాదు.. ఒక వరలో రెండు కత్తులు ఇమడవు అన్నట్టుగా చిన్నా రెడ్డి మేఘారెడ్డిల పోరు సామాన్య కార్యకర్తలకు అతిపెద్ద తలనొప్పిగా మారింది. మనోడికంటే పగోడే నయం అనే పరిస్థితికి దిగజారింది. సిగ్గుతప్పి నీతిమాలిన బజారు మనుషుల పోరుగా రోజు రోజుకు దిగజారుతుంది. బుద్ధిమాలిన మనుషుల చేతగాని తనం ఉబికిపడుతుంది. దీనంతటికి కారణం కొంతమంది చేతకాని చేవచచ్చిన మొదటి రెండు వరుసల చోటనాయకుల రెచ్చగొట్టే ధోరణి సైతం ఇద్దరినీ కలవకుండా చేస్తుంది. ఇటువంటి దొంగవెధవలను మొదట ఇద్దరూ దూరంపెడితేగాని పరిస్థితి సద్దుమనగదు అనిపిస్తుంది. కావున మీరు మారకుంటే ప్రజలు మిమ్మల్ని మారుస్తారు. రెండు కోతులు కొట్టుకుంటే పిల్లికి లాభం అన్నట్టుగా కొన్ని గుంటనక్కలు, తోడేళ్లు మీ నాశనం కోరుకుంటున్నాయని గమనించండి... లేకపోతే మీ ఖర్మకు ఎవ్వడు బాధ్యుడు కాదు..

చిన్నారెడ్డికి హితవు..!
ఇప్పుడు పెంచిన గళం గత ప్రభుత్వంపై, గత మంత్రి అరాచకంపై చూపి ఉంటే నిన్ను మించిన మొగోడు మొనగాడు ఎవ్వరూ ఉండేవాడు కాదు. అదే విధంగా సీఎం రెసులో ఉండేవాడివి. నీ చేతకాని తనం నీ చేవచచ్చిన తనం నీ పర్మనెంట్ టిక్కెట్ ఇంకొకరికి ఇచ్చేలా చేసింది. మొగుడు చచ్చాకా ముండ పత్తితు అయినట్టుగా నేటి నీ అసహనం పార్టీకే తీరని నష్టంగా మారింది. కాబట్టి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా మీ స్థాయి చాలా గొప్పది అందుకు తగ్గట్టుగా వ్యవహరిస్తే పదవికి వన్నె వస్తుంది. ఇక అధికారులను కాళ్ళు మొక్కితే పనిచేసే రోజులు గత ప్రభుత్వం ఎప్పుడో నాశనం చేసింది. ప్రస్తుతం కాళ్ళు మొక్కి పనిచేయించుకునే రోజులు పోయాయి. నిజంగా మేఘారెడ్డి అధికారులను బెదిరింపులకు పాల్పడితే యవ్వారం ఇంకోలా ఉంటది. అది కూడ విషంలేని పాముల బుసకొట్టుడు తప్ప ఏమి జరగటం లేదు. బట్ట కాల్చిమీద వేస్తె అది ఇద్దరికీ కాక పార్టీకి అత్యంత నష్టం. కావున ప్రజలకు చేయవలసిన పనుల విషయంలో అధికారులను అనగదొక్కి అరగదీసి పనిచేయించుడు మాని ముసలి కన్నీరు కారిస్తే వారు నీటిలో ఉండే ముసళ్ల వంటివారు. ఎప్పుడు ఎవరిని ఎలా అమాంతం మింగాలో అలా మింగేస్తారు. మళ్ళీ మీ పరిస్థితి అగమ్యగోచరం అని గ్రహించండి. పవర్ రాజకీయము ఇప్పుడు ఎంతైనా అవసరం రాద్ధాంతం బంద్ చేస్తే పార్టీకి ప్రజలకు కార్యకర్తలకు ఎంతోఉపయోగం.

మేఘా రెడ్డికి హితవు.... రెండు పడవల ప్రయాణం కాంగ్రెస్ పార్టీకి నాందినుండి ఉన్న నైజం. ఎమ్మెల్యేగా ప్రజాతీర్పును స్వీకరించిననాడే నియోజకవర్గంలో ఉన్న అపోజిషన్ నుండి స్వంత భార్య, కుమారుడి వరకు అందరికీ ప్రజా పాలకుడవని గ్రహించి గోరుతో పోయేదాన్ని గొడ్డలిదాకా రానివ్వకూడదు. ప్రతి ఏడుపు నీ మనుగడను వెదుక్కునే పరిస్థితికి దారి తీసుకునేలా ఉండకూడదు. ప్రతి పనిలో మూడవ వ్యక్తి ప్రభావం నీ ఉనికికే ప్రమాదం. చెప్పులో రాయి కంటిలో నలుసు నీ లక్ష్యంవైపునకు నిన్ను పోనివ్వదు. ప్రజా వ్యతిరేకత నీకు ఇచ్చిన గొప్ప అవకాశం.. దానిని ఎలా మలిస్తే అది నీవైపు అలా తిరుగుతుంది. బలమైన వాన్ని నేరుగా కొట్టలేనప్పుడు వాడి పక్కన ఉన్న బలహీనున్ని కొట్టాలి అది జరిగినప్పుడు ఎంతటి బలమైనవాడైనా దిగి రావలసిందే. అంచనాలను అనువైన సమయంలోనైనా ఉపయోగించాలి లేదా కదిలించి అయినా కడకు చేర్చుకోవాలి... పవర్ చేతిలో ఉన్నప్పుడు పాచికలు కదపటం పెద్ద కష్టంఏమి కాదు. కాబట్టి చిన్నారెడ్డిని చిదిమేస్తావో సఖ్యత పెంచుకుంటావో లేదా ప్రతి పనిలో ఇద్దరూ కలిసి పంచుకుంటారో మూడవ వాడు మన సమస్యను పరిష్కారం చేయలేడని గ్రహించుకుంటావో అలోచించి అడుగులు వేయి. చిన్నారెడ్డి అన్నట్టుగా కోట్లు ఇచ్చి టిక్కెట్ కొన్నవాడికి చిన్న కార్యకర్తలను కొనటం కష్టం ఏమికాదు. పబ్లిక్ గా అన్నప్పుడు పబ్లిక్ గానే పవర్ చూపాలి.

చిన్నా, మేఘాలకు హితవు..!?
పార్టీ మరియు పవర్ ఇవి రెండు ప్రజలుగా కార్యకర్తలు గా మేము మీకు పెట్టిన బిక్ష. మేము ఓట్లు వేస్తే మేఘారెడ్డి ఎమ్మెల్యే అయ్యారు.. మా పార్టీ కార్యకర్తల పిచ్చి గత ప్రభుత్వం పై వ్యతిరేకం చిన్నా రెడ్డి అనే నిన్ను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు అనే పదవికి అర్హున్ని చేసింది. ఈ విషయం మరిస్తే మీ బ్రతుకును నిరంజన్ రెడ్డి బ్రతుకుగా మార్చటం ప్రజలకు కార్యకర్తలకు కష్టం ఏమి కాదు. ఇతర పార్టీల తో సఖ్యత తప్పేమి కాదు కానీ మొగుడు సొత్తు తింటూ ఇతరులతో అక్రమ సంబంధం సరియైనది కాదు ఒకవేళ సరియైనది అనుకుంటే అదే పరిస్థితి కుటుంబం (పార్టీ ప్రతి కార్యకర్త )మొత్తం కొనసాగిస్తుంది.. కావున పార్టీ కి ప్రజలకు కార్యకర్తలకు సరియైన న్యాయం చేస్తూ పంథాలకు పోకుండా కలిసి మెలిసి పంపకాలకు ప్రజాపాలనకు పరిమితం అవ్వగలరు. ఇప్పుడు మాత్రమే ఇలా సున్నితంగా హెచ్చరిస్తున్నామని కార్యకర్తల అభిమతం.


డాక్టర్ మురహరి బుద్దారం
ఐఎన్టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు

# ఎల్ బి నగర్ లో పార్క్ లకు తళాలు తీయరా అంటూ ఎమ్మెల్యే ఆగ్రహం

- ఎల్ బి నగర్ నియోజక వర్గంలో పలు ప్రాంతాల్లో పార్కులకు లాక్ పై వివాదం


**వెలుతురు, ఎల్ బి నగర్, ఫిబ్రవరి 24:**
రంగా రెడ్డి జిల్లా ఎల్ బి నగర్ నియోజక వర్గంలో ఉన్న మాన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని కె.బి.ఆర్. గార్డెన్స్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పలు అంశాలను ప్రస్తావించారు. 2023 నవంబర్‌లో ఎన్నికల కోడ్ అమల్లోకి రాకముందు, నియోజకవర్గంలో 15 కొత్త పార్కులను మంజూరు చేశామని, అయితే ఎన్నికల నిబంధనల కారణంగా ప్రారంభోత్సవం వాయిదా పడిందని తెలిపారు. కొన్నింటికి కోర్టు వ్యవహారాలు కారణమని, మరో 6 పార్కులు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఇప్పటికీ 15 నెలలు గడిచినా, కొన్ని పార్కులు ప్రారంభించకుండా తాళాలు వేసి ఉంచడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు అధికారులపై ఒత్తిడి తెచ్చి ఈ పనులను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఇంచార్జ్ మంత్రి గారిచే ప్రారంభిస్తామన్నప్పటికీ, ఇప్పటివరకు కాంగ్రెస్ నాయకులకు అపాయింట్మెంట్ కూడా దొరకలేదా అని ఎద్దేవా చేశారు. ఈ పార్కులు ప్రారంభమైతే తనకు మంచి పేరు వస్తుందని కాంగ్రెస్ నాయకులు భయపడి అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారని విమర్శించారు. మరో రెండు రోజుల్లో పార్కులు ప్రారంభించకపోతే, తాము స్వయంగా వెళ్లి తాళాలు



తెరిచి ప్రజలకు పార్కుల ను అందుబాటు లోకి తీసుకువస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు నిధులు తేవడంలో విఫలమయ్యారు అని విమర్శించారు. ఎన్నికల ముందు మంజూరు చేసిన అభివృద్ధి పనులను కూడా కాంగ్రెస్ నాయకులు అడ్డుకున్నారని అన్నారు. హైదరాబాద్ అభివృద్ధిని నిర్లక్ష్యం చేయకూడదని స్పష్టం చేశారు. కామినేని ఫ్లైఓవర్ క్రింద ఆక్సిజన్ విడుదల చేసే మొక్కలు నాటించామని, వాటిని ఇప్పటికీ ప్రజలకు అందుబాటులోకి తీసుకురాలేదని గుర్తుచేశారు. అప్పటి కమిషనర్ పార్కులో టిక్కెట్ విధించాలని నిర్ణయించగా, తాను నిరాకరించానని తెలిపారు. ప్రస్తుతం ఇక్కడ విధులు నిర్వహిస్తున్న జోనల్ కమీషనర్ కాంగ్రెస్ పార్టీకి తొత్తుగా మారి కాంగ్రెస్ పార్టీ ఏజెంట్ గా వ్యవహరిస్తున్నారు అని హెచ్చరించారు. జి.ఓ.118 మరియు లారీల అడ్డా విషయంలో కాంగ్రెస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. కొన్ని రోజులుగా తన ఆరోగ్యం బాగోలేక ఇంటివద్దనే ఉండాల్సి వచ్చినప్పటికీ, నియోజకవర్గ అభివృద్ధి కోసం అధికారులకు సూచనలు, సలహాలు ఇస్తూనే ఉన్నానని తెలిపారు. ప్రజల ప్రేమ, అభిమానం, ఆశీర్వాదం వల్ల ఇప్పుడు తన ఆరోగ్యం మెరుగైందని పేర్కొన్నారు. అయితే, తన ఆరోగ్యం గురించి ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేశాయని, తనకు కాన్సర్ వచ్చిందని, తిరిగి నియోజకవర్గానికి రారని, బై-ఎలక్షన్ వస్తుందని ఆశపడ్డారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నాయకులు చిల్లర రాజకీయాలు మానుకుని, అభివృద్ధికి సహకరించాలని కోరారు. నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. తనపై బురదజల్లే ప్రయత్నాలు మానుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి, ఎల్.బి.నగర్ నియోజకవర్గ భారస పార్టీ యూత్ అధ్యక్షులు రవి ముదిరాజ్, టంగుటూరి నాగరాజు, జక్కిడి రఘువీర్ రెడ్డి, రుద్ర యాదగిరి, జగదీష్ గౌడ్, విజయ్ భాస్కర్ రెడ్డి, కడమంచి ఆనంద్, సదానంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా ప్రజావాణికి 70 ఫిర్యాదులు : కలెక్టర్ నారాయణ రెడ్డి

(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 24:**
ప్రజావాణిలో స్వీకరించిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు అందజేసిన అర్జీలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీతలతో కలసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ -36, ఇతర శాఖలకు - 34 , మొత్తం 70 దరఖస్తులు అందాయి.



అనంతరం జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే ఇంటర్మీడియట్ మరియు పదవ తరగతి పరీక్షలల్లో విద్యార్థులు ఈవిద్యా సంవత్సరంలో 100/100 శాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని విద్యాశాఖ అధికారికి సూచించారు. పదవ తరగతిలో సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ఆయా సబ్జెక్టులలో ప్రత్యేక తరగతులు నిర్వహించి మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేయాలన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాల/కళాశాల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా చర్యలు చేపట్టాలన్నారు. రానున్న వేసవిలో జిల్లాలో ఎక్కడ కూడా నీటి ఎద్దడి ఏర్పకుండా చర్యలు చేపట్టాలని, మరమ్మత్తులు ఏమైన ఉంటే వెంటనే చేపట్టి నీటి ఎద్దడిని నివారించాలని తెలిపారు. వేసవి కాలంలో నీటి సరఫరా సమస్యలు గుర్తించి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు చేపట్టాలని అన్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో మండల మున్సిపల్ పరిధిలో మరమ్మత్తులు ఉంటే చేయించి నీటి సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. గ్రామ పంచాయతీ పరిధిలో మండల మున్సిపల్ పరిధిలో అధికారులు సమన్వయంతో పనిచేసే రాబోయే వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ప్రణాళిక బద్ధంగా పని చేయాలని సూచించారు. ముఖ్యంగా ఎక్కడైతే సమస్యలు ఉన్నాయో ఆయా గ్రామాలు నీటి సరఫరా అధికారులు సందర్శించి అందుకు కావలసిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నీరు వృధా కాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్అధికారులు, మండల తహాశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# టీచర్ ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డి గారిని గెలిపించుకుందాం



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ , ఫిబ్రవరి 24 :**
ఉపాధ్యాయ,అధ్యాప సంఘాల సంయుక్త సమావేశం చౌటుప్పల్ లో నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య మాట్లాడుతూ ఈనెల 27న జరిగే నల్గొండ- వరంగల్ -ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అలుగుబెల్లి నర్సిరెడ్డి గారిని గెలిపించాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కావాలన్నా, ప్రభుత్వ విద్యా రంగం బలోపేతం కావాలన్నా ఉపాధ్యాయ,అధ్యాపకులు ఆత్మగౌరవం పెంపొందాలన్న అలుగుబెల్లి నర్సిరెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు. పెండింగ్లో ఉన్న డి ఏ లను వెంటనే చెల్లించాలని, పెండింగ్లో ఉన్న ఆర్థిక సంబంధించిన బిల్లులన్నీ క్లియర్ చేయాలని, కేజీబీవీ లలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సర్వీసు రెగ్యులరైజ్ చేయాలని, మినిమం టైమ్ స్కేల్ ను అమలు చేయాలని, గురుకుల, మోడల్ కేజీబీవీ ఉపాధ్యాయులకు జీరో వన్ జీరో కింద వేతనాలు చెల్లించాలని, హెల్త్ కార్డు మంజూరు చేయాలని, ఐదు రకాల గురుకుల పాఠశాల పనివేలలను శాస్త్రీయబద్ధంగా నిర్ణయించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరార. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి నాగమణి, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీమతి కొసనం మమత, మైనారిటీ గురుకుల పాఠశాలల రాష్ట్ర ఉపాధ్యక్షులు భరత్ గారు, యుటిఎఫ్ పూర్వ జిల్లా కార్యదర్శులు దోనూరు బుచ్చిరెడ్డి,అవ్వారు గోవర్ధన్, కుకుడాల గోవర్ధన్, చౌటుప్పల మండల టీఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు కంబాల పల్లి శ్రీను, రిటైర్డ్ ఉపాధ్యాయులు అందోజు నాగభూషణాచారి, తదితరులుపాల్గొన్నారు.

# కాంగ్రెస్ సీనియర్ నేత చిన్నారెడ్డి సంచలన వ్యాఖ్యలు

(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 24:**



పార్టీలో సీనియర్ నాయకులంటే టిష్యూ పేపర్ లాగా కనిపిస్తున్నారా? అని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత చిన్నారెడ్డి ప్రశ్నించారు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు పార్టీ లో గౌరవం లేకుండా పోయిందని ఆయన విమర్శించారు, పోలీసులు ఎమ్మెల్యే మేఘారెడ్డి ఇంటివద్ద కావలికారుల్లాగా పని చేస్తున్నారని చిన్నారెడ్డి ఆరోపించారు,మేఘారెడ్డి కేసు పెట్టమంటే పెడుతున్నారు. వద్దంటే తీసేస్తున్నారని చిన్నారెడ్డి మండిపడ్డారు,ఒక ఎమ్మెల్యేకు అధికారులు, పోలీసులు ఇంతలా భయపడటం నేనెప్పుడూ చూడలేద న్నారు,పెబ్బేరు చిన్న మార్కెట్ చైర్మన్ పదవి అడిగే అర్హత మాకు లేదా? నలభై ఏండ్లు పార్టీ కోసం పని చేసిన మాకు అర్హత లేదా? మాజీ మంత్రి,కాంగ్రెస్ సీనియర్ నేత చిన్నారెడ్డి పేర్కొంటు పార్టీ లో జరుగుతున్న పరిణామాలను పార్టీ హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన వెల్లడించారు.

# దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల లింగస్వామి



**వెలుతురు, సంస్థాన్ నారాయణ పురం, ఫిబ్రవరి 24:**
సంస్థాన్ నారాయణపూర్ మండల పరిధిలోని గుజ్జ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎర్ర వెంకటేష్ తల్లి ఎర్ర పెంటమ్మ మృతి చెందింది. వారి దశదిన కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు లింగ స్వామి మాట్లాడుతూ ఎర్ర వెంకటేష్ కు పార్టీ అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు, అలాగే పార్టీ కార్య కర్తకు ఎప్పుడు ఆపద వచ్చినా తాను అండగా ఉంటానని ఈ సందర్భంగా లింగస్వామి పేర్కొన్నారు, అలాగే మండల కేంద్రంలో ప్రజల కోసం ఉచిత వైద్య సేవలను అందించాలని అందులో భాగంగా ఉచిత అంబులెన్స్ సౌకర్యం కల్పించామని లింగస్వామి తెలిపారు, తాను ఎలవెళ్లలా ప్రజల సమస్యలను పరిష్కరిం చే దిశ గా ప్రయాణిస్తానని లింగస్వామి తెలిపారు.

# పటాన్‌చెరు కాంగ్రెస్ పార్టీలో మరోసారి భగ్గుమన్న విభేదాలు

- వేదిక పై కాటా శ్రీనివాస్ గౌడ్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిపై ఆరోపణలు

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 24:**



ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో సీతార హెూటల్లో పటాన్‌చెరు కాంగ్రెస్ ముఖ్యనాయకుల సమావేశంను నిర్వహించారు, ఈ సమావేశానికి హాజరైన ఎన్నికల ఇంచార్జ్ మెట్టు సాయి కుమార్ తదితరులు, కాగా సమావేశానికి హాజరుకాని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి,సమావేశంలో మహిపాల్ రెడ్డి పై ధ్వజమెత్తిన కాటా శ్రీనివాస్ గౌడ్ వర్గంకాంగ్రెస్నాయకులు పోలింగ్ కు రెండురోజుల ముందు సమావేశం ఏమిటని ప్రశ్న లేవనెత్తారు, ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి. ఆయన వర్గం ఎందుకు రాలేదని అడిగిన కాటా శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు, ఎమ్మెల్యే తమ్ముడు ఇండిపెండెంట్ అభ్యర్థిని బరిలో నిలిపి ప్రచారం చేస్తున్నాడని. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి కోసం ఒక్కసారి కూడా ప్రచారం చేయలేదని కాటా శ్రీనివాస్ గౌడ్ వర్గం కాంగ్రెస్ నాయకుల ఆరోపణ చేసింది, పటాన్‌చెరు కాంగ్రెస్ పార్టీ గ్రూప్ తగాదాలను చూసి తలపట్టుకున్న నియోజకవర్గం ఎన్నికల ఇంచార్జ్ మెట్టు సాయికుమార్ ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి విజయం సాధించే వరకు వర్గాలు అన్నీ కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు, ఈ మేరకు ఇక్కడి వర్గ పోరు పై రాష్ట్ర పార్టీ అధిష్టానం దృష్టి కి తీసుకొని వెళ్లనున్నట్లు సాయి కుమార్ ప్రకటించారు,

## బీజేపీ బలపరిచిన అభ్యర్థికి ఓటేయండి...



**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 24:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో పట్టణ బీజేపీ అధ్యక్షులు పూల సంతోష్ ఆధ్వర్యంలో హమాలీ కాలనీ, భవాని మందిర్ రోడ్ లలో పట్టభద్రులను కలిసి 27న జరిగే పట్టభద్రుల MLC ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటుని బీజేపీ బలపరిచిన అభ్యర్థి సి. అంజిరెడ్డికి వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ నౌబత్ జగన్నాథ్, రాష్ట్ర నాయకులు సుభాష్ రెడ్డి, గొల్ల భాస్కర్, అరుణ్ పాలింకర్, సంతోష్, అప్పం శ్రవణ్, జీవన్ జైన్, ఉప్పల శ్రీకాంత్, సురేష్ పూరి, చందు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపితోనే పట్టభద్రులకు న్యాయం జరుగుతుంది



**కొల్చారం, వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 24:**
బిజెపి తోనే పట్టభద్రులకు, ఉద్యోగస్తులకు న్యాయం జరుగుతుందని బిజెపి రాష్ట్ర నాయకులు రఘువీరా రెడ్డి, కొల్చారం బిజెపి మండల అధ్యక్షుడు హరీష్ అన్నారు. మండల కేంద్రమైన కొల్చారంలో సోమవారం బిజెపి నాయకులు పట్టభద్రులు, టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు ఫీజు రియంబర్స్మెంట్, 317 జీవో ప్రధాన సమస్యగా ఉన్నాయన్నారు. ఈ జీవో వలన జోనల్ విధానంలో చార్మినార్ జోన్లోకి వెళ్లవలసిన మెదక్ కరీంనగర్ జోన్ లో ఉందన్నారు. మెదక్ కంటే కరీంనగర్ అక్షరాస్యతలో ముందంజలో ఉండటం వల్ల మెదక్ జిల్లా వారికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఈ సమస్యల సాధనకు బిజెపి అభ్యర్థిని గెలిపించడమే చక్కని మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంగమేశ్వర్, సంతోష్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించండి

- జహీరాబాద్ టౌన్ 2 బీజేపీ అధ్యక్షులు రమేష్ రెడ్డి



**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 24:**
ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని జహీరాబాద్ టౌన్ 2 బీజేపీ అధ్యక్షులు రమేష్ రెడ్డి కోరారు. సోమవారం పట్టణంలోని శిల్పా వెంచర్, రంజోల్ లో పట్టభద్ర ఓట్లర్లను బీజేపీ పార్టీ శ్రేణులతో కలిసి వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వారికి విన్నవించారు. బ్యాలెట్ పేపర్లో వారి సీరియల్ నెంబర్ ఒకటి అని తెలియజేశారు. ప్రజల పక్షాన నిలిచే పార్టీ బీజేపీ మాత్రమేననని భరోసా కల్పించారు. పోలింగ్ ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి 4 గంటల వరకు జరుగుతుందన్నారు. పోలింగ్ బూత్ సమాచారం, ఓటు వేయడం పై ఎటువంటి సందేహాలు ఉన్నా తనను కానీ బీజేపీ శ్రేణులను కానీ సంప్రదించాలని ఓటర్లతో కోరారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు బీజేపీ మహిళా నాయకురాలు జ్యోతి పండాల్, శ్రీనివాస్ రెడ్డి, రంజోల్ నరేష్, ప్రశాంత్ కుమార్, సాయి దుర్గేశ్, దత్తు, వంశీ, వెంకట్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పవిత్ర రంజాన్ మాసం ఉపవాస దీక్షల క్యాలెండర్ ఆవిష్కరణ

ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన కాట శ్రీనివాస్ గౌడ్, మెట్టు సాయి కుమార్



**పటాన్‌చెరు వెలుతురు ఫిబ్రవరి 24:**
పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ మరియు తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ కలిసి రంజాన్ మాసం ఉపవాస దీక్షల క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ పవిత్ర మాసం అందరికీ శాంతి, ఆనందం, అభివృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు.

# కరీంనగర్,నిజామాబాద్,అదిలాబాద్ మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థి మల్క కొమరయ్యను గెలిపించాలి

- బీసీ అభ్యర్థులను గెలిపించడం ద్వారా బీసీలే రాష్ట్ర రాజకీయాలను శాసించాలి.



- జాజుల లింగంగౌడ్



పట్టభద్రుల అభ్యర్థి మల్క కొమురయ్య

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 24:**
ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలే రేపటి భవిష్యత్తులో రాష్ట్ర రాజకీయాలను శాసించనున్నాయని ఈ ఎన్నికల్లో పార్టీలకతీతంగా బీసీ అభ్యర్థులను బీసీలంత సంఘటితమై గెలిపిస్తే రెడ్ల రాజకీయాల అడ్డుకట్ట వేసి, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రానికి సీఎం కావడం ఖాయమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.బీసీల ఓటు బీసీలకే అనే నినాదంతో పార్టీలకు అతీతంగా ఉపాధ్యాయులంతా ఐక్యంగా ఉండాలని జాజుల పిలుపునిచ్చారు. కరీంనగర్, నిజామబాద్, అదిలాబాద్, మెదక్ పట్టభద్రుల నియోజకవర్గం నుండి ఉపాధ్యాయ అభ్యర్థిగా బరిలో ఉన్న విద్యావేత్త మల్క కొమురయ్య ను బీసీలంతా ఏకమై భారీ మెజార్టీతో గెలిపించి బీసీల రాజకీయ చైతన్యాన్ని, ఐక్యత ను చూపెట్టాలని ఆయన పిలుపునిచ్చారు.మల్క కొమురయ్యలు గెలుపు బీసీ రాజకీయాలకు పెద్ద మలుపు అని అన్నారు.కొమరయ్య గెలుపు బీసీ సమాజం గెలుపు గా భావించాలని, బీసీలలోని ప్రతి ఒక్క వ్యక్తి తాము గెలిచినట్లుగా భావించి అఖండ మెజార్టీతో బీసీ అభ్యర్థులను గెలిపించి ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీల వాదాన్ని నిలబెట్టాలని లింగంగౌడ్ బీసీలకు విజ్ఞప్తి చేశారు.

## పటాన్‌చెరులో మెదక్-నిజామాబాద్-అదిలాబాద్-కరీంనగర్ పట్టభద్రుల సన్నాహక సమావేశం

- పట్టభద్రుల హక్కుల కోసం డాక్టర్ వూట్కూరి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిద్దాం - మెట్టు సాయి కుమార్, కాట శ్రీనివాస్ గౌడ్



**పటాన్‌చెరు వెలుతురు ఫిబ్రవరి 24:**
మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వూట్కూరి నరేందర్ రెడ్డి గారికి మద్దతుగా, పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ గారి ఆధ్వర్యంలో సోమవారం రోజున రామచంద్రాపురం సితార గ్రాండ్ హోటల్‌లో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, తెలంగాణ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఆంక్ష రెడ్డి, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ శివాంత్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ నాయకులు, పట్టభద్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాత్రమే విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తోంది. పట్టభద్రుల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వమే సమర్థవంతమైన విధానాలను అమలు చేస్తోంది. అందుకే పట్టభద్రుల మెరుగైన భవిష్యత్తు కోసం, వారి హక్కులను కాపాడేందుకు, ఉత్తమ నాయకత్వాన్ని అందించేందుకు డాక్టర్ వూట్కూరి నరేందర్ రెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఎమ్మెల్సీగా గెలిపించుకోవడం అవసరం. ప్రతి పట్టభద్రుడు ఈ ఎన్నికలో ఓటు హక్కును వినియోగించుకుని, కాంగ్రెస్ అభ్యర్థిని విజయపథంలో నిలపాలని కోరారు.



## మార్కండేయ ఆలయ ప్రారంభోత్సవానికి సీఐకి ఆహ్వానం



**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 24 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ పట్టణ శివారులోని వెంకటాపూర్ చౌరస్తాలో నూతనంగా నిర్మించిన మార్కండేయ ఆలయ ప్రారంభోత్సవానికి నారాయణఖేడ్ సిఐ శ్రీనివాస్ రెడ్డికి పద్మశాలి కుల బాంధవులు సోమవారం ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి మూడు నుండి ఆరో తేదీ వరకు అంగరంగ వైభవంగా కొనసాగనున్న కార్యక్రమాలకు కుటుంబ సభ్యులతో కలిసి హాజరు కావాల్సిందిగా కోరారు.

## రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన ఏమాజి



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 24**
ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాద బాధితుల కుటుంబాలను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి, జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి, సీనియర్ నాయకులు కేశవరెడ్డి, జిల్లా కార్యదర్శి గోవర్ధన్ పరామర్శించారు. ఇటీవల తాండూరు మండలం రేపల్లెవాడ గ్రామానికి చెందిన కళావతి, మాదారం ఎంవికె 5 గ్రామానికి చెందిన కోట సాయి రోడ్డు ప్రమాదాల్లో చనిపోయారు. ఈ రోజు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలను పరార్శించి ఓదార్చారు. వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఏమాజీ డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## బొంపెల్లి భూమన్న అకాల మరణం సమాజానికి తీరనిలోటు

- ఎమ్మెల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్ వెలుతురు ఫిబ్రవరి 24:**
గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షులు బొంపెల్లి భూమన్న అకాల మరణం సమాజానికి తీరనిలోటని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. సోమవారం బాధిత కుటుంబాన్ని ఆదిలాబాద్ లోని వారి నివాసంలో పరామర్శించారు. ముందుగా బొంపెల్లి భూమన్న చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట బిజేపీ నాయకులు ఉన్నారు

## ప్రైవేటు బస్సు దగ్ధం... భయాందోళనల్లో ప్రయాణికులు

### తప్పిన పెను ప్రమాదం

**మహబూబ్‌నగర్,ఫిబ్రవరి24( వెలుతురు):**



మిర్యాలగూడ ఘటన మరవకముందే సోమవారం మరో బస్సు ప్రమాదం సంభవించింది. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం మల్లెబోయిన్పల్లి సమీపంలో 44వ జాతీయ రహదారిపై ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు దగ్ధమైంది. బెంగళూరు నుంచి హైదరాబాద్ వెళ్తుండగా వెనక టైరు పేలి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో బస్సులో ఉన్నవారంతా ఒక్కసారిగా తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బయటకు పరుగులు పెట్టారు. ప్రమాద సమయంలో మొత్తం 40మంది ప్రయాణికులు ఉండగా.. ఎవ్వరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని మంటలు ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం శాంతినగర్‌లో బొలెరో, ద్విచక్రవాహనం ఢీకొని ఓ విద్యార్థి మృతిచెందగా.. ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి. బుడమోర్సు గ్రామానికి చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థి మురళి పని నిమిత్తం వెళ్తుండగా వేగంగా వచ్చిన బొలెరో అతన్ని ఢీకొట్టింది. దీంతో విద్యార్థి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమురయ్య లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి...

**పట్టభద్రుల, టీచర్స్ ల సమస్యలను గాలికి వదిలేసిన కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెప్పాలి...**

**ఎన్నికల ప్రచారంలో బిజెపి నేతలు ఈనుకొండ నాగేశ్వర్ రెడ్డి, ఎడ్ల జోగిరెడ్డి, బొంతల కళ్యాణ్ చంద్ర....**



**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 24:**
ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకొని తిమ్మాపూర్ మండలంలోని అలుగునూర్, మహాత్మా నగర్, తిమ్మాపూర్ ప్రాంతాల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈనుకొండ నాగేశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఎడ్ల జోగిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి , సెంట్రల్ సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర లు సోమవారం రోజున విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో పట్టభద్రులు, టీచర్స్ లను కలిసి బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి కి, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టభద్రుల, ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి, వారి సమస్యలను గాలికి వదిలేసిందన్నారు. అందుకేనిరుద్యోగ పట్టభద్రులు , టీచర్స్ గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ తగిన గుణపాఠం చెప్పారని , అభయంతోనే నేడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయలేని పరిస్థితి ని కొనితెచ్చుకుందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గత బిఆర్ఎస్ బాటలోనే నడుస్తుందన్నారు. నిరుద్యోగ పట్టభద్రులకు ప్రతినెల రూ.4000 ఇస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిందని , నేడు 14 నెలల కాలమైనా ఏ ఒక్కరికి నిరుద్యోగ భృతి ఇవ్వలేక పోయిందన్నారు. కాంగ్రెస్ సర్కార్ ఒక్కో నిరుద్యోగి 54 వేల రూపాయలు బాకీ పడిందన్నారు. ఇక ఉద్యోగులు కనీసం రిటైర్మెంట్ బెనిఫిట్స్ పొందలేని పరిస్థితిలో ఉన్నారని, టీచర్స్ అనేక సమస్యలు ఇబ్బందులతో బాధపడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందన్నారు. పట్టభద్రుల , టీచర్స్ ల సమస్యల పరిష్కారం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నిరుద్యోగ భృతి హామీ తో నిరుద్యోగ పట్టబద్రుల ఓట్లు దండుకొని మోసం చేసిన కాంగ్రెస్ కు జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు కనీస బెనిఫిట్స్ కూడా అందించలేని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి టీచర్స్ కూడా తగిన బుద్ధి చెప్తారన్నారు. పట్టభద్రుల , టీచర్స్ ల సమస్యల కోసం కొట్లాడింది, ముఖ్యంగా 317 జీవో కు వ్యతిరేకంగా ఉద్యమించింది కేవలం బిజెపి యే నని ఈ సందర్భంగా చెప్పారు. బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి ఆశీర్వదిస్తే పట్టభద్రుల, టీచర్స్ గొంతుకను శాసనమండలిలో వినిపించి, వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు చింతం శ్రీనివాస్ , బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గడ్డం అరుణ్ , నాయకులు కొత్తూరి శ్రీనివాస్, జంగాపల్లి వినయ్ తదితరులు పాల్గొన్నారు.



## కెసిఆర్ ఇంటర్‌నెట్ సెంటర్ ఏర్పాటు


- మానుకోట జిల్లాలో ఎమ్మెల్సీ కవిత ప్రారంభం



**మహబూబాబాద్,ఫిబ్రవరి24( వెలుతురు):**
మాజీ సీఎం కేసీఆర్ వీరాభిమాని, దివ్యాంగుడైన చిర్రా సతీశ్ జిరాక్స్ సెంటర్‌ను ఎమ్మెల్సీ కవిత సోమవారం ప్రారంభించారు. కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా దివ్యాంగుడైన సతీశ్‌కు ఆర్థికంగా చేయూతనందించిన కవిత.. నేడు 'కేసీఆర్' ఇంటర్నెట్, జిరాక్స్ సెంటర్‌ను ఆరంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ రవీందర్ రావు, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్, మాజీ ఎంపీ మలోత్ కవిత పాల్గొన్నారు. మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం రామానుజపురం గ్రామానికి చెందిన ఉద్యమ కారుడు చిర్ర లింగన్న కుమారుడు సతీష్. సతీశ్‌కు చిన్నప్పటి నుంచి కేసీఆర్ అంటే ప్రాణం. 2001లో టీఆర్ఎస్ స్థాపించిన నాటి నుంచి కార్యకర్తగా ఉన్నాడు. తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారు. ఆర్థిక ఇబ్బందులు, అంగవైకల్యాన్ని ఎదిరించిన సతీష్ డిగ్రీ పూర్తి చేశారు. బీఆర్ఎస్ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నాడు. 2025 ఫిబ్రవరి 17న కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా.. ఇంటర్నెట్ సెంటర్ ద్వారా తనకు స్వయం ఉపాధికి కల్పించాలని ఎమ్మెల్సీ కవితకు విజ్ఞప్తి చేశారు. సతీష్ విజ్ఞప్తికి కవిత వెంటనే స్పందించి.. సాయం చేస్తానని హామీ ఇచ్చారు. వారం రోజుల్లోనే సొంతం ఖర్చులతో ఇంటర్నెట్ సెంటర్‌ను ఏర్పాటు చేయించారు. ఈ ఇంటర్నెట్ సెంటర్‌కు కేసీఆర్ పేరును సతీశ్ పెట్టుకున్నాడు. జిల్లా పర్యటనలో భాగంగా నేడు 'కేసీఆర్' ఇంటర్నెట్ సెంటర్‌ను ప్రారంభించారు. ఇంటర్నెట్ సెంటర్ ఏర్పాటుపై ఎమ్మెల్సీ కవిత స్పందించారు. 'కార్యకర్తలే పార్టీకి ఆయువుపట్టు. కార్యకర్తలకు అండగా ఉండడం కేసీఆర్ గారు మనకు నేర్పిన బాధ్యత. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త, కేసీఆర్ గారి వీరాభిమాని చిర్రా సతీష్ గారికి స్వయం ఉపాధి కల్పించడం నా బాధ్యతగానే భావించా. కార్యకర్తలు, వారి కుటుంబాలకు అన్ని రకాల మద్దతు ఇవ్వడంలో ముందుండే ఏకైక పార్టీ బీఆర్ఎస్. సతీష్ కేసీఆర్ ఇంటర్నెట్–జిరాక్స్ సెంటర్‌ను ప్రారంభించే అవకాశం నాకు కలగడం సంతోషంగా ఉందని కవిత పేర్కొన్నారు. తనకు ఇంత పెద్ద సాయం చేసిన కవితకు సతీష్ కృతజ్ఞతలు తెలిపారు. కేసీఆర్, కవితలకు తన కుటుంబం జీవితాంతం రుణపడి ఉంటుందని చెప్పుకొచ్చాడు.

## ప్రతిపక్షనేత హోదా కోసం అడిగాం

- అయినా స్పందించని స్పీకర్
- ప్రజా సమస్యలపై మాట్లాడాటంలే హోదా కావాలి
- వైసీపీ సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



**అమరావతి,ఫిబ్రవరి24( వెలుతురు):**
మొదటి నుంచి అసెంబ్లీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ప్రతిపక్షంగా గుర్తించాలని కోరామని మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. తమ నేత ప్రజా సమస్యలపై మాట్లాడాలని అడిగామన్నారు. అందరూ సభ్యులలాగే అసెంబ్లీలో అవకాశం ఇస్తే తమ నేత వైఎస్ జగన్ కు కూడా కేవలం ఒకటి, రెండు నిమిషాల సమయం మాత్రమే ఇస్తారన్నారు. అందుకే ప్రతిపక్ష హోదా కోసం స్పీకర్ ను అడిగామని.. కోర్టును కూడా ఆశ్రయించామన్నారు. కానీ, వారు ఇంత వరకు స్పందించలేదన్నారు. ప్రభుత్వం తమ అభ్యర్థనకు పాజిటివ్ స్పందిస్తుందనే నమ్మకం లేదన్నారు పెద్దిరెడ్డి.. అయితే, ప్రతిపక్ష హోదా వచ్చే వరకు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూనే ఉంటామంటున్న వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి .. అసెంబ్లీ బ్జడెట్ సమావేశాలు ప్రారంభమైన నేపథ్యంలో.. ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించగా.. గవర్నర్ ప్రసంగం సమయంలోనే.. సభలో ఆందోళనకు దిగిన వైసీపీ సభ్యులు.. ఆ తర్వాత గవర్నర్ ప్రసంగాన్ని బాయ్‌కాట్ చేసిన విషయం విదితమే..

## మహిళలకు ఆర్థికసాయంపై మాటతప్పిన బిజెపి

- సిఎం రేఖాగుప్తా ఆఫీసు ముందు అతిషి ధర్నా

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి24( వెలుతురు):**
మహిళలకు ప్రతినెలా రూ.2,500 ఆర్థిక సాయంపై బీజేపీ ప్రభుత్వం మొదట్లోనే మాటతప్పిందంటూ ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, విపక్షనేత అతిషి ఆరోపించారు. ఆప్ ఎమ్మెల్యేలతో కలిసి ముఖ్యమంత్రి రేఖాగుప్తా కార్యాలయం ఎదుట సోమవారంనాడు నిరసనకు దిగారు.రెండ్రోజులుగా సమయం ఇవ్వాలని సీఎంని అడిగాం. ఇవ్వలేదు. ఈరోజు అసెంబ్లీ సమావేశాల సమయంలో సీఎంను కలుస్తాం. మోదీ ఇచ్చిన హామీని క్యాబినెట్ తొలిసమావేశాల్లోనే అమలు చేయాలని సీఎంను కోరాం. వాళ్లు వాగ్దాన భంగం చేశారు. మార్చి 8వ తేదీ నుంచి మహిళా సమ్మాన్ యోజన కింద రూ.2,500 తప్పనిసరిగా ఢిల్లీ మహిళలకు చేరాలని ఆశిస్తున్నాం అని అతిషి చెప్పారు. ఖాళీ ఖజానాను తమకు అప్పగించారంటూ సీఎం రేఖా గుప్తా చెప్పడంపై అతిషి మాట్లాడుతూ, పదేళ్ల తర్వాత ఆర్థికంగా బలంగా ఉన్న ప్రభుత్వాన్ని బీజేపీకి తాము అప్పగించామన్నారు. సాకుల కోసం వెతుక్కోకుండా ఇచ్చిన వాగ్దానాలను బీజేపీ నిలబెట్టుకోవాలని సూచించారు. 2015లో ఆప్ ప్రభుత్వం ఏర్పడినప్పుడు ఢిల్లీ మొత్తం బడ్జెట్ రూ.30,000 కోట్లు మాత్రమేనని, గత పదేళ్లలో బ్జడెట్ రూ.70,000 కోట్లకు పెరిగిందని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీలు, హామీలను ఏదోసాకుతో ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తారని బీజేపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి తాను అనుకుంటూనే ఉన్నానని అన్నారు. కాగా, దీనికి ముందు రేఖాగుప్తా మీడియాతో మాట్లాడుతూ, ఆప్ ప్రభుత్వం వెళ్తూ వెళ్తూ ఖజానాను ఖాళీ చేసి వెళ్లిందని, దీనిపై అధికారులతో సమీక్ష జరిపామని చెప్పారు. సమగ్రమైన ప్రణాళికలతో మహిళా సమృద్ధి యోజన పథకాన్ని అమలు చేస్తామని స్పష్టం చేశారు.


# బ్యాలెట్ బాక్స్ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి**
**బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 24**
మెదక్–నిజామాబాద్–ఆదిలాబాద్–కరీంనగర్ నియోజకవర్గాల పట్టభద్రులు, ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుల ఎన్నికలలో భాగంగా ఈ నెల 27వ తేదీన ఉదయం 8 గం.ఎల నుండి సాయంత్రం 4 గం.ఎల వరకు జరుగనున్న పోలింగ్ కొరకు బ్యాలెట్ బాక్స్ల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణలతో కలిసి ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థుల సమక్షంలో బ్యాలెట్ బాక్స్ ర్యాండమైజేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27న జరుగనున్న శాసనమండలి సభ్యుల ఎన్నికల పోలింగ్ నిర్వహణ కొరకు ర్యాండమైజేషన్ చేయడం




జరిగిందని తెలిపారు. పట్టభద్రుల ఎన్నికల కొరకు 48 జంబో బ్యాలెట్ బాక్స్ల కేటాయించగా అందులో 8 అదనపు బాక్స్ల, 48 స్మాల్ బ్యాలెట్ బాక్స్ల కేటాయించగా అందులో 8 అదనపు బాక్స్ల, ఉపాధ్యాయుల ఎన్నికల కొరకు 44 స్మాల్ బ్యాలెట్ బాక్స్ల కేటాయించగా అందులో 8 అదనపు బాక్స్లను కేటాయించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 40 పట్టభద్రులు, 18 ఉపాధ్యాయ ఎన్నికల కొరకు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ నెల 26వ తేదీన ఉదయం 10 గం?లకు ర్యాండమైజేషన్ ప్రక్రియలో కేటాయించిన ప్రకారంగా జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో బ్యాలెట్ బాక్స్ల, ఇతర సామాగ్రి పంపిణీ చేయడం జరుగుతుందని, భద్రతా చర్యల మధ్య పోలింగ్ కేంద్రాలకు తరలించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేలా అధికారులు, ఏజెంట్లు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# నన్ను గెలిపించండి...మీ సేవలో ఉంటా

## బిజెపి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి**
**బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 24**
ఈ నెల 27న జరుగనున్న శాసన మండలి ఎన్నికల్లో నన్ను ఆదరించి గెలిపించాలని , నేను మీ సేవలో ఉంటానని బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమయిల్ అంజిరెడ్డి అన్నారు. ఈ రోజు బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలతో స్థానిక తాపీ సంఘా భవనంలో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నన్ను గెలిపిస్తే నేను ప్రభుత్వం నుండి వచ్చే వేతనాలతో పాఠశాలల్లో సౌకర్యాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. బలమైన దేశ నిర్మాణానికి నరేంద్రమోడీ నాయకత్వాన్ని సుస్థిరం చేయడానికి రానున్న శాసన మండలి ఎన్నికల్లో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని జడ్పీటిసి ఫోరం రాష్ట్ర మాజీ అధ్యక్షులు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి ఓటర్లకు పిలుపు ఇచ్చారు. దేశహితం కోసం గ్రాడ్యుయేట్లు, ఉపాధ్యాయులు ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. యావత్ దేశంలో ఎక్కడ





ఎన్నికలు జరిగినా బిజెపి గెలుస్తుందని , ఇటీవలి ఢిల్లీలో కూడా గెలుపొంది అధికారం చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణలో కూడా రాబోయే ఎన్నికల్లో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. బీజేపీని గెలిపిస్తేనే నిరుద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అవుతాయని, శాసన మండలిలో ప్రజల గొంతుక బలంగా వినిపించడానికి అవకాశం ఉంటుంది అని కొయ్యల ఏమాజి అన్నారు.ఈ నెల 27 న జరగనున్న శాసన మండలి ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమరయ్య ను శాసన మండలికి పంపాలని కొయ్యల ఏమాజి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. డిగ్రీలు పూర్తి చేసుకొని ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న గ్రాడ్యుయేట్ ల సమస్యలు పరిష్కారం కావాలంటే బిజెపి ఎంఎల్ సి అభ్యర్థి అంజిరెడ్డి నీ గెలిపించాలని కోరారు. దేశంలో మోడీ నాయకత్వాన్ని బలపర్చడానికి బిజెపిని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు వేంకటేశ్వర గౌడ్, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి, ఉపాధ్యక్షులు పులగం తిరుపతి, ప్రధాన కార్యదర్శి రజనీష్ జైన్, పట్టి కృష్ణ, కార్యదర్శి గోవర్ధన్, రజని, కన్వీనర్ సంతోష్, మహిళా మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి కమల, సంగీత, స్రవంతి, మండలాల అధ్యక్షులు రామయ్య యాదవ్, సంపత్, శేఖర్, కళ్యాణి, సీనియర్ నాయకులు కేశవరెడ్డి, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి**
**బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 24**
ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిచాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో గల మాతా–శిశు ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, ల్యాబ్, మందుల నిల్వలు, రిజిస్టర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళ–శిశువుల సంక్షేమంలో భాగంగా ప్రత్యేకంగా మాతా–శిశు ఆసుపత్రిని ఏర్పాటు చేసి సేవలు అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో ఆసుపత్రికి వచ్చే వారితో మర్యాదగా వ్యవహరిస్తూ వారికి అవసరమైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. గర్భిణుల వివరాలు నమోదు చేసుకొని సమయానుసానంగా వారికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందించడంతో పాటు



గర్భస్థ సమయంలో తీసుకోవలసిన పౌష్టిక ఆహారం, పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని తెలిపారు. పిల్లల సంక్షేమంలో భాగంగా టీకాలు, మందులు సకాలంలో అందించాలని సూచించారు. ఆసుపత్రిలో అందిస్తున్న సేవలపై ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, పారిశుద్ధ్యం విషయంలో



ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. అనంతరం కాలేజ్ రోడ్డులో నిర్మిస్తున్న మహా ప్రస్థానం (వైకుంఠధామం)ను సందర్శించి కొనసాగుతున్న పనులను పరిశీలించారు. పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.ఓ.లు, భీష్మ, శ్రీధర్, వైద్యాధికారులు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువకుడి దారుణహత్య కేసు

*నిందితులకు కోర్టు యావజ్జీవశిక్ష*

**అనంతపురం,ఫిబ్రవరి24( వెలుతురు):**
అనంతపురం జిల్లా నార్పలకు చెందిన మట్టి పవన్ కుమార్ హత్య కేసులో ఐదుగురికి జీవిత కాలపు కఠిన కారాగార శిక్ష విధిస్తూ అనంతపురం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ సోమవారం సంచలన తీర్పు చెప్పారు. కేసు పూర్వాపరాల్లోకి వెళితే, నార్పలకు చెందిన హతుడు మట్టి పవన్ కుమార్, మొదటి ముద్దాయి డిపో షాజిద్ మంచి స్నేహితులు. వారి మధ్య భేదాభిప్రాయాలు తారాస్థాయికి చేరడంతో మట్టి పవన్ కుమార్ తన తల్లిదండ్రులతో పాటు సంసారాన్ని నార్పల నుండి అనంతపురంకు మార్చారు. 12-4-2022 తేదీ మట్టి పవన్ కుమార్ అతని తండ్రి మట్టి శ్రీనివాసులు రేషన్ బియ్యం తెచ్చుకోవడం కోసం నార్పలకు వెళ్లారు. మధ్యాహ్నం తండ్రికి చెప్పకుండా మట్టి పవన్ కుమార్ నార్పల తహసీల్దార్ ఆఫీస్ వద్దకు పోయాడు. అక్కడ డిపో షాజిద్ తారసపడడంతో ఇద్దరూ ఘర్షణ పడ్డారు. ఆ క్రమంలో మట్టి పవన్ కుమార్ డిపో షాజిద్ పై కత్తితో దాడి చేయగా, అతని చేతికి గాయాలయ్యాయి. ఆ తర్వాత అదే రోజు రాత్రి డిపో షాజిద్ తన అనుచరులైన చింతాకు రమేష్, చిక్కేపల్లి నాగేంద్ర, తలారి సుధాకర్, మరియు తలారి అరుణ్ లను వెంటపెట్టుకొని మట్టి పవన్ కుమార్ కోసం వెతుకుతూ వుండగా, రాత్రి సుమారు 10-30 గంటల సమయంలో నార్పల గ్రామంలోని వడ్డే తిమ్మన్న తోట వద్ద మట్టి పవన్ కుమార్ వున్నాడన్న సమాచారం తెలుసుకున్నారు. వారందరూ తమ వెంట తెచ్చుకొన్న స్టీల్ రాడ్, కట్టెలతో అతి దారుణంగా కొడుతూ, కొట్టేటప్పుడు తలారి సుధాకర్, చిక్కేపల్లి నాగేంద్రను వీడియో తీయమని ఆదేశించాడు. ఈ వీడియో చూచి అందరూ మనమంటే భయపడాలి అని చెప్పగా నాగేంద్ర తన సెల్ నుండి మట్టి పవన్ కుమార్ ను చంపేటపుడు వీడియో తీసి, దానిని తలారి సుధాకర్ సెల్ కు ఫార్వర్డ్ చేశాడు. అందులో సుధాకర్ అంటే ఒక బ్రాండ్ అంటూ రాడ్ తో ఇష్టానుసారంగా కొట్టే దృశ్యాలు వున్నాయి. ఈ వీడియో సోషల్ మీడియాలో హల్చల్ చేసింది. పోలీసులు నాగేంద్ర మరియు తలారి సుధాకర్ సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని ఫారెన్సిక్ ల్యాబ్ కు పంపి, అందుకు సంబంధించిన బలమైన డిజిటల్ సాక్ష్యాలను కోర్టు ముందు ప్రవేశపెట్టారు. ప్రత్యక్ష సాక్షులు సాక్ష్యం చెప్పకపోయినప్పటికీ, సెల్ ఫోన్ లో నిక్షిప్తమైన సాక్ష్యంతో పాటు అధికారులు చెప్పిన సాక్ష్యం ఆధారంగా నేరం ఋజువు అయ్యింది. దీంతో ముద్దాయిలు డిపో షాజిద్, చింతాకు రమేష్, చిక్కేపల్లి నాగేంద్ర, తలారి సుధాకర్, తలారి అరుణ్ లకు జీవిత కాలపు కఠిన కారాగార శిక్ష విధిస్తూ సోమవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్ తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ తరపున రాచమల్లు హరినాథ్ రెడ్డి బలమైన వాదనలు వినిపించారు. కేసులోని ముద్దాయిలు అందరూ 25 సంవత్సరాల లోపు యువకులు, ఒక్కరు మినహా అందరూ అవివాహితులు. ఈ కేసులో అప్పటి నార్పల ఎస్సై వెంకట ప్రసాద్ కేసు నమోదు చేయగా, అప్పటి ఇటుకలపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్లు శ్రీ. విజయ భాస్కర్ గౌడ్, శ్రీ.అస్రార్ బాషా, సమగ్ర దర్యాప్తు జరిపి ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. ఈ కేసులో సాక్షులను తీసుకు రావడంలో ఎఎస్ఐ మల్లి రెడ్డి, కానిస్టేబుళ్ళు రామమోహన్, షానవాజ్ తదితరులు బాగా సహకరించారు. వీరందరిని అనంతపురం జిల్లా ఎస్పీ పి. జగదీష్ అభినందించారు. తన కొడుకును నిర్దాక్షిణంగా చంపిన ఐదుగురికి శిక్ష పడిన అనంతరం తమకు న్యాయం జరిగిందంటూ మట్టి పవన్ తల్లిదండ్రులు మీడియాతో అన్నారు.

# ఆరోగ్య శ్రీ స్థానంలో ఆరోగ్య భీమా




**విజయవాడ, ఫిబ్రవరి 24, ( వెలుతురు)**

ఆంధ్రప్రదేశ్ లో ఆరోగ్య శ్రీ పథకానికి ప్రభుత్వం స్వస్తి చెప్పేందుకు సిద్ధమయింది. ఈ మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఆరోగ్యశ్రీ ప్రభుత్వ ఖజానాకు భారంగా మారడంతో ఈనిర్ణయం తీసుకుంటున్నట్లు గతంలోనే చంద్రబాబు అధికారులతో జరిగిన సమావేశంలో ప్రస్తావించారు. అందరికీ ఉచిత బీమా సౌకర్యం కల్పిస్తే ఖజానాపై భారం తగ్గుందని, తద్వారా బీమా కంపెనీలు ఇచ్చే సొమ్ముతో ప్రజారోగ్యాన్ని పరిరక్షించవచ్చని చంద్రబాబు భావించారు. ఈ మేరకు ఆయన ఆరోగ్య బీమా అమలు చేసేందుకు సిద్ధమయ్యారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాం నుంచి ప్రారంభమైన ఆరోగ్య శ్రీ పథకం బాగా పాపులర్ అయింది. అయితే దానివల్ల కార్పొరేట్ ఆసుపత్రులకు ఏటా వందల కోట్ల రూపాయలు చెల్లించాల్సి రావడంతో ఇబ్బందిగా మారింది. ప్రస్తుతం కొత్తగా ఏర్పాటయిన కూటమి ప్రభుత్వానికి ఆరోగ్య శ్రీ తెల్లఏనుగులా తయారైంది. ప్రజల్లో బాగా పాపులర్ అయిన ఈ పథకాన్ని తొలగించాలా? వద్దా? అన్న దానిపై చాలా వరకూ సమాలోచనలు జరిపి ఏ రకంగానైనా ప్రజారోగ్యాన్నికాపాడుకోవాడానికి మరొక కొత్త పథకంతో ముందుకు వస్తే తప్ప ఈ భారం నుంచి బయటపడలేమని చంద్రబాబు భావించారు. దీనికి సంబంధించిన ప్రతిపాదనలు కూడా అధికారులు సిద్ధం చేశారు. అంతా ఓకే అయితే ఏప్రిల్ నెల నుంచి ఆరోగ్య శ్రీ స్థానంలో ఆరోగ్య బీమా పథకం అమలులోకి వచ్చే అవకాశముంది. అయితే బీమా కంపెనీలు క్లెయిమ్ ల విషయంలో ఆలస్యం చేయకుండా కూడా ముందుగానే ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటుంది.కేవలం ఆరు గంటల్లోనే క్లెయిమ్ అయ్యేలా బీమా కంపెనీలకు చంద్రబాబు క్లియర్ కట్ గా ఆదేశించారు. అయితే ఏపీని రెండు యూనిట్లుగా విభజించాలని నిర్ణయించారు. శ్రీకాకుళం జిల్లా నుంచి కృష్ణా జిల్లా వరకూ ఒక యూనిట్ గా, గుంటూరు నుంచి మిగిలిన జిల్లాలను మరొక యూనిట్ గా గుర్తించనున్నారు. ఈ రెండు యూనిట్లకు వేర్వేరుగా టెండర్లు పిలిచి బీమా కంపెనీలను ఆహ్వానిస్తారు. ఎన్టీఆర్ ట్రస్ట్ కింద ఏడాదికి 25 లక్షల వరకూ ఉచిత చికిత్సలను అందిస్తున్నట్లుగానే ఈ ఉచిత బీమాతో కూడా ఏడాదికి ఇరవై ఐదు లక్షల వరకూ ఇవ్వాలని ప్రాథమికంగా నిర్ణయించారు. ఆదాయంతో సంబంధం లేకుండా అందరికీ ఉచిత బీమా వర్తింప చేసేలా చర్యలు తీసుకునే అవకాశముంది. ఏడాదికి రెండున్నర లక్షల మేరకేఉచితంంగా వైద్య సేవలు అందుతాయి. ఆపైన అవసరమైతే ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా అందించాలని నిర్ణయించారు. మరి బీమా కంపెనీలు ఈ కొత్త విధానంలో ప్రజలను ఏ మేరకు సంతృప్తి పరుస్తాయి? ఇబ్బంది పెడతాయన్నది చూడాల్సి ఉంది. దీనికి సంబంధించి చంద్రబాబు అధికారికంగా నిర్ణయం తీసుకుంటే ఏప్రిల్ నుంచి కొత్త ఉచిత బీమా పథకం ఏపీలో అమలు కానుంది.

# పవన్ ఎక్కడా అని ప్రశ్నలు




**నెల్లూరు, ఫిబ్రవరి 24, ( వెలుతురు)**

ఏపీ వ్యాప్తంగా గ్రూప్ 2 అభ్యర్థుల ఆందోళనలు కొనసాగాయి. రాష్ట్ర విధానంలో తప్పులు సరిచేయకుండా పరీక్షలు నిర్వహించడంపై అభ్యర్థులు ఆగ్రహంతో ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేశారు. అదే సమయంలో అభ్యర్థుల ఆందోళనను పరిగణలోకి తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం దీనిపై స్పందించింది. ఏపీపీఎస్సీకి సీఎం చంద్రబాబు లేఖ రాశారు. కానీ ఆ లేఖకు ఏపీపీఎస్సీ నుంచి తగిన స్పందన రాలేదు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో.. గ్రాడ్యుయేట్స్ కు ప్రయోజనం కల్పించే నిర్ణయాన్ని తీసుకోలేమని ఏపీపీఎస్సీ కార్యదర్శి తేల్చి చెప్పినట్లు సమాచారం. అయితే సీఎం చంద్రబాబు లేఖ రాసిన స్పందించకపోవడం ఏమిటి అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. రోస్టర్ విధానంతో తమకు నష్టం జరుగుతుందని.. ఎటువంటి పోస్టులు తమకు దక్కే అవకాశం లేదని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. నోటిఫికేషన్ లో రోస్టర్ మార్చిన తర్వాతే ప్రధాన పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేస్తూ అభ్యర్థులు ఆందోళన బాట పట్టారు. అయితే ఆందోళన చేస్తున్న అభ్యర్థులపై పోలీసులు లాఠీచార్జి చేయడం ఉద్రిక్తంగా మారింది. దీనిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార అస్త్రంగా మార్చుకుంది. సోషల్ మీడియా వేదికగా పెద్ద ఎత్తున ప్రచారం చేస్తోంది.మరోవైపు దీనిపై స్పందించారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ. గ్రూప్ 2 అభ్యర్థుల వ్యవహారంపై ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ఈ గందరగోళానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఒకవైపు వాయిదా వేయిస్తున్నామంటూ చెప్పి.. మరోవైపు తమ చేతుల్లో లేదని చెప్పడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం అన్నారు. నిన్న అభ్యర్థుల అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుంటున్నట్లు విద్యాశాఖ మంత్రి ట్వీట్ చేశారని.. ఇప్పుడు మళ్లీ ఇలా అభ్యర్థుల జీవితాలతో ఆటలాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.అయితే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నెలకొన్న నేపథ్యంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎక్కడ అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ఇప్పటికే చంద్రబాబు తో వాటి లోకేష్ గ్రూప్ 2 మెయిన్స్ పరీక్ష నిలిపి వేసేందుకు ప్రయత్నం చేశారని.. కానీ జగన్ సర్కార్ చేసిన తప్పిదంతో వీలు కాలేదని టిడిపి కూటమి శ్రేణులు సోషల్ మీడియా వేదికగా రియాక్ట్ అవుతున్నాయి. అయితే ఇటువంటి క్లిష్ట సమయంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇంతవరకు ఈ అంశంపై స్పందించలేదు. దీంతో డిప్యూటీ సీఎం ఎక్కడ అని ప్రశ్నించేవారు ఎక్కువవుతున్నారు. సోషల్ మీడియాలో సైతం ఆయన పైనే ప్రశ్నలు ఎక్కువగా వస్తున్నాయి. దీనిపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించే అవకాశం ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది.2023 డిసెంబర్లో గ్రూప్ 2 పరీక్ష నోటిఫికేషన్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో విడుదలైంది. కానీ అప్పట్లో రాజకీయ ప్రయోజనాల కోసం పాకులాడారని.. రోస్టర్ విధానం పెట్టిందే జగన్మోహన్ రెడ్డి అని టిడిపి కూటమి శ్రేణులు ఆరోపిస్తున్నాయి. దీనికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రియాక్ట్ అవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం పరిధిలోనే ఏపీపీఎస్సీ ఉంటుంది కదా.. ఒక రాష్ట్రానికి సీఎం లేఖ రాస్తే ఏపీపీఎస్సీ స్పందించకపోవడం ఏంటనేది అనుమానం వ్యక్తం చేస్తున్నాయి. అదే సమయంలో ఏపీపీఎస్సీ బోర్డులో వైయస్సార్ కాంగ్రెస్ మనుషులు ఉన్నారని టిడిపి శ్రేణులు అనుమానిస్తున్నాయి. ఇటువంటి గందరగోళ పరిస్థితుల నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్ ఎలా స్పందిస్తారు అన్నది ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యింది.

# మానసిక క్షోభలో రాష్ట్ర ఉద్యోగులు

(మొదటి పేజీ తరువాయి..)

పాలన అసంతృప్తిగా ఉందన్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు, యువత, పెన్షనర్లు, కళాశాలల యాజమాన్యాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం, నిర్లక్ష్య ధోరణిపట్ల భారతీయ జనతా పార్టీ పక్షాన తీవ్ర ఆందోళనను వ్యక్తం చేస్తున్నామని కిషన్ రెడ్డి అన్నారు. 14నెలల మీ పాలనలో ఆయా వర్గాలేవీ సంతృప్తిగా లేరనేది నిస్సందేహమని, ఎన్నికల్లో వారికి ఇచ్చిన హామీలను సైతం మీరు ఉద్దేశపూర్వకంగానే నీరుగారుస్తున్నారంటూ ఆయన సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. వాళ్లకు దక్కాల్సిన న్యాయమైన హక్కులను కూడా కాలరాస్తున్నారని, ఆఖరుకు ఉద్యోగులకు, పెన్షనర్లకు రొటీన్‌గా అందాల్సిన చెల్లింపులను, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌ను కూడా చెల్లించకుండా జాప్యం చేస్తూ వారిని తీవ్రమైన మానసిక ఇబ్బందులకు గురిచేయడం దురదృష్టకరమని ఆయన లేఖలో పేర్కొన్నారు. పెండింగ్ డీఏలు, జీపీఎఫ్ బకాయిలు, మెడికల్ బిల్లులు, గ్రాట్యుటీ పెన్షన్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ పేరుతో ఉద్యోగులు, పెన్షనర్లకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించడమనేది ప్రభుత్వ పాలనలో రొటీన్‌గా జరిగే వ్యవహారమన్నారు. కానీ వాటిని కూడా మీరు చెల్లించకపోవడంవల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులకు రూ.8,200 కోట్లు బకాయి పడ్డారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల పట్ల మీరు అనుసరిస్తున్న నిర్లక్ష్యానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలని, ప్రభుత్వాన్ని నమ్ముకుని నిజాయితీగా పనిచేసే ఉద్యోగుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందో, వారికి మీరు ఏ సందేశం ఇవ్వదలచుకున్నారో ఒక్కసారి ఆలోచించండన్నారు. అంతేకాకుండా..'ఇంకా బాధాకరమైన విషయమేమిటంటే గత ఏడాది 2024లో 8 వేల మంది ఉద్యోగులు రిటైర్ అయ్యారు. ఈ ఏడాది మరో 10వేల మంది రిటైర్ కాబోతున్నరు. వారికి పదవీవిరమణకు సంబంధించిన ప్రయోజనాలను రూ.11 వేల కోట్ల రూపాయలు చెల్లించాలి. నేటి వరకు ఒక్కరికి కూడా చిల్లిగవ్వ కూడా ఇవ్వకపోవడం ఎంత వరకు సమంజసం అని అన్నారు. జీతం పైసల నుండి సొంతంగా జీపీఎఫ్‌లో దాచుకున్న సొమ్మును కూడా చెల్లించక పోవడంతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు నిత్యం మంత్రుల పేషీల చుట్టూ, అధికారుల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నారు. దశాబ్దాల తరబడి ప్రభుత్వానికి సేవలందించిన ఉద్యోగులకు మీరిచ్చే ప్రతిఫలం ఇదేనా? ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అమలులో మీరు వ్యవహరిస్తున్న నిర్లక్ష్యపూరిత విధానంతో తీరుతో లక్షలాది విద్యార్థులు, వందలాది మంది కళాశాలల యాజమాన్యాలు మానసిక క్షోభను అనుభవిస్తున్నారు. రాష్ట్రంలో ఇంటర్ నుంచి డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ, నర్సింగ్ వంటి కోర్సులను చదువుతున్న దాదాపు 13 లక్షల మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి విద్యను అభ్యసిస్తున్నారు. కానీ గత బీఆర్ఎస్ పాలకులు గానీ, ప్రస్తుతమున్న మీ ప్రభుత్వం కానీ ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయకపోవడంవల్ల దాదాపు రూ.7,500 కోట్లకుపైగా బకాయిలు పేరుకుపోయాయి. బిల్లుల చెల్లింపుల్లో జరుగుతున్న జాప్యం కారణంగా కాలేజీల నిర్వహణ భారమై రాష్ట్రవ్యాప్తంగా వందలాది కాలేజీలు మూసివేతకు సిద్దంగా ఉన్నాయి. ఇప్పటికే పదుల సంఖ్యలో కాలేజీలు మూతపడ్డాయి. 90? కాలేజీ యాజమాన్యాలు సిబ్బందికి జీతాలు సకాలంలో ఇవ్వలేని కారణంగా కాలేజీల సిబ్బంది ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. అప్పులు పెరగడంతో ఆయా కాలేజీల నిర్వహణ కూడా భారంగా మారింది. సరైన వేతనాలు చెల్లించలేకపోవడంతో..విద్యా ప్రమాణాలు కూడా దెబ్బతింటున్నాయి. ఇది రాష్ట్ర విద్యావ్యవస్థకే పెనుసవాల్‌గా మారే పరిస్థితులను సృష్టిస్తోంది. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు సంవత్సరాల తరబడి చెల్లించకపోవడంతో తమ కాలేజీలు నడవాలంటే ఫీజు రీయింబర్స్‌మెంట్ భారాన్ని విద్యార్థులే మోయాలని, లేనిపక్షంలో సర్టిఫికెట్లు ఇవ్వబోమని యాజమాన్యాలు తెగేసి చెబుతుండటంవల్ల సామాన్య, బడుగు బలహీనవర్గాల విద్యార్థులు అనేక మానసిక సమస్యలు ఎదుర్కొంటున్నారు. కొన్ని విద్యాసంస్థలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్ బిల్లుల్లో సుమారు రూ.380 కోట్ల మేరకు చెల్లిస్తామని గత ఏడాది నవంబరులో టోకెన్లను జారీ చేసినా.. ఇంతవరకు ఎటువంటి చెల్లింపులు జరపకుండా కాలేజీ యాజమాన్యాలను పాలకపార్టీ నాయకులు చుట్టూ తిప్పుకుంటున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను క్లియర్ చేస్తామని మీరు హామీ ఇచ్చి నెలలు గడుస్తున్నా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు మీరు మంచిర్యాల, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో పర్యటిస్తున్న సంగతి తెలిసింది. మీ సభలకు పెద్దమొత్తంలో తరలిరావాలని, కళాశాలలు మూసేసి.. సిబ్బందిని తీసుకురావాలని, లేకుంటే ఇబ్బంది పడతారని ఆయా జిల్లాల కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కాలేజీ యాజమాన్యాలను బెదిరిస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. మీ ప్రభుత్వ అసమర్థత కారణంగా ఇప్పటికే తీవ్రమైన మానసిక క్షోభను అనుభవిస్తున్న కాలేజీ యాజమాన్యాలు.. ఇప్పుడు మీ కార్యక్రమం కోసం బెదిరింపులు ఎదుర్కొంటుండటం దురదృష్టకరం అన్నారు. ఇది కాకుండా.. ఏప్రిల్, మే నెలల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లిస్తామని మీరు కాలేజీ యాజమన్యాలను మళ్లీ మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీ పార్టీ గట్టెక్కడానికే.. మీరు ఇలాంటి చర్యలకు పూనుకోవడం ముఖ్యమంత్రి పదవికి ఏ మాత్రం శోభను ఇవ్వదని గుర్తుంచుకోవాలి. మీ ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా యుద్ధ ప్రాతిపదికన తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను పూర్తిగా విడుదల చేయాలి. అదే విధంగా.. ఉద్యోగ, ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు చెల్లించాల్సిన పెండింగ్ డీఏలు, జీపీఎఫ్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, ఖఖీఅ బకాయిలను కూడా వెంటనే విడుదల చేయాలి. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ మొత్తాన్ని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాను.' అని కిషన్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు. నిరుద్యోగ భృతి ఆశ చూపి 14 నెలలుగా ఒక్కొక్కరికి రూ.56 వేలు బకాయిపడి యువతను దగా చేశారు. ఏమాత్రం నిజాయతీ ఉన్నా యుద్ధ ప్రాతిపదికన ఆ బకాయిలు విడుదల చేయాలి. నేడే రూ.7,500 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ సొమ్మును కాలేజీ యాజమాన్యాల ఖాతాల్లో జమ చేయాలి. ఇవన్నీ విడుదల చేసిన తర్వాతే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు అడగాలని కిషన్‌రెడ్డి హెచ్చరించారు.

# సంక్షేమం, అభివృద్ధి జోడెద్దులుగా పయనం

(మొదటి పేజీ తరువాయి..)

ప్రైవేటీకరణ ఆగింది. ఐటీ నుంచి ఏఐ రివల్యూషన్ దిశగా అడుగులు వేస్తున్నాం. ప్రజలు కోరిక మేరకు కూటమి ప్రభుత్వం ఏర్పాటైంది. గత ఐదేళ్లలో రాష్ట్రం అనేక ఇబ్బందులకు గురైంది. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రం ఎంతో నష్టపోయింది. మా ప్రభుత్వం వచ్చాక తలసరి ఆదాయం పెరిగింది. రూ. 6.5 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం. సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు మేలు చేస్తున్నాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశాం' అని గవర్నర్ తెలిపారు. సోమవారం ఉదయం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. ఉభయ సభలనుఉద్దేశించి గవర్నర్ జస్టిస్ నజీర్ ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..అన్న క్యాంటీన్లతో పేదల ఆకలి తీరిస్తున్నామని.. విద్య, వైద్య రంగాల్లో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించమని గవర్నర్ అన్నారు. 2029 నాటికి ప్రతి పేద కుటుంబానికి ఇల్లు సమకూరేలా చూస్తామన్నారు. వ్యవసాయ, పారిశ్రమిక రంగాల అభివృద్ధికి ప్రోత్సాహిస్తున్నాం. పీఎం సూర్య ఘర్ యోజన కింద.. సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. మరోవైపు ఏపీ అసెంబ్లీ సమావేశాలు హాట్‌హాట్‌గానే ప్రారంభ మయ్యాయి. గవర్నర్ ప్రసంగంపై నిరసనలకు దిగారు వైసీపీ సభ్యులు. తమకు అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటూ వైసీపీ డిమాండ్ చేసింది. వైసీపీ అధినేత జగన్ సహా అందరూ గవర్నర్ ప్రసంగానికి నిరసన తెలిపారు. కొద్దిసేపు నినాదాలు చేసిన అనంతరం సభ్యులంతా వాకౌట్ చేశారు. ఎన్నికల్లో ప్రజలు మా ప్రభుత్వానికి తిరుగులేని మెజారిటీ ఇచ్చారు. ప్రజల కోరిక మేరకు కూటమి ప్రభుత్వం ఏర్పాటైంది. గత ఐదేళ్లలో రాష్ట్రం అనేక ఇబ్బందులకు గురైంది. గత ప్రభుత్వ పాలనతో రాష్ట్రం ఎంతో నష్టపోయింది. సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు మేలు చేస్తున్నాం. అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేశాం. మెగా డీఎస్సీ దస్త్రంపై సంతకం చేశాం. అన్న క్యాంటీన్‌లు తెచ్చి పేదవాళ్ల ఆకలి తీరుస్తున్నాం.కూటమి వచ్చాక రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నాం. మా ప్రభుత్వం వచ్చాక తలసరి ఆదాయం పెరిగింది. అవకాశాలిస్తే ప్రతి ఒక్కరూ మెరుగైన సేవలు అందిస్తారని నమ్ముతున్నాం. ప్రతి నెలా ఒకటో తేదీనే ఇంటికి వెళ్లి పింఛన్లు అందిస్తున్నాం. పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తున్నాం. విద్య, వైద్యం, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాం. 2047 నాటికి స్వర్ణాంధ్ర కలను సాకారం చేస్తాం. బీసీ వర్గాలు సమాజానికి వెన్నెముక. వారికోసం ప్రత్యేక కార్యక్రమాలు. స్థానిక సంస్థలు, నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు, ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు అనేక పథకాలు ప్రవేశపెట్టాం. అర్హులైన అందరికీ సొంతిల్లు ఉండాలనేదే మా ఆకాంక్ష అని తెలిపారు. గవర్నర్ ప్రసంగిస్తూ కందుకూరి వ్యాఖ్యలను ప్రస్తావించారు. ప్రతి వ్యక్తిలో ప్రతిభ ఉంటుంది. అవకాశమిస్తే బయటకు వస్తుంది. సమాజ అభివృద్ధికి సంక్షేమం, అభివృద్ధి కలిసి కట్టుగా వెళ్లాలి. మా ప్రభుత్వం గత ఎనిమిది నెలల్లోనే గణనీయమైన పురోగతి సాధించింది. 22 కొత్త విధానాల ద్వారా సుస్థిర వృద్ధికి బాటలు వేశాం. పోలవరం, అమరావతి మళ్లీ పట్టాలెక్కించాం. విశాఖ ఉక్కు పరిరక్షణ, రైల్వే జోన్ ఏర్పాటు హామీలు నెరవేర్చాం. గూగుల్, ఆర్సెలర్ మిట్టల్, టాటా పవర్, గ్రీన్ కో గ్రూప్, బీపీసీఎల్, టీసీఎస్ కంపెనీలకు ఆకర్షించాం. ఇన్వెస్టర్లు ఇప్పటి వరకు రూ. 6.5 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టారు. ఆయా పెట్టుబడుల ద్వారా 4 లక్షల మందికి ఉపాధి అవకాశాలు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ రూ. 16 లక్షల కోట్లకు విస్తరించింది. తలసరి ఆదాయం కూడా రూ. 2.68 లక్షలకు పెరిగింది. రాష్ట్రంలో ఐటీ విప్లవానికి సీఎం శ్రీకారం చుట్టాం. అమెరికాలోని ప్రవాస తెలుగువాళ్ల తలసరి ఆదాయం ఎక్కువ. ప్రస్తుతం ఏపీ మరో విప్లవానికి నాయకత్వం వహిస్తోంది. పరిపాలన, పరిశ్రమలు, ఆర్థిక వృద్ధిలో ఏఐను వినియోగిస్తున్నాం. పీపుల్ ఫస్ట్ విధానంతో స్వర్ణాంధ్ర సాధనకు సమగ్ర రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేశాం. దేశంలోనే తొలిసారిగా మెగా పేరెంట్ - టీచర్ మీటింగ్ నిర్వహించాం. తల్లులకు చేయూత నిస్తూ 'తల్లికి వందనం' అమలు చేయబోతున్నామని గవర్నర్ వెల్లడించారు. సమావేశాలు ప్రారంభమైన 11 నిమిషాలకే ఇక చాల్లే పోదం పదండి అన్నట్లు వైకాపా సభ్యులతో కలిసి జగన్ బయటకు వచ్చేశారు. గవర్నర్ ప్రసంగం సాగుతుండగా సభలో గందరగోళం సృష్టించేందుకు వైసీపీ సభ్యులు యత్నించారు. ప్రతిపక్షంగా గుర్తించాలని ఆ పార్టీ సభ్యులు నినాదాలు చేశారు.

## గవర్నర్ ప్రసంగాన్ని బాయ్‌కాట్ చేసిన వైకాపా

(మొదటి పేజీ తరువాయి..)

కొనసాగుతుండగానే బాయ్‌కాట్ చేసి వెళ్లిపోయారు.. ఇక, తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశమైన వైఎస్ జగన్.. అసెంబ్లీ సమావేశాలకు హాజరుపై కీలక వ్యాఖ్యలు చేశారు.. వైసీపీకి ప్రధాన ప్రతిపక్ష హోదా ఇచ్చే ఆలోచనలో ప్రభుత్వం లేనందున అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకూడదని వైసీపీ నిర్ణయం తీసుకుంది.. అసెంబ్లీకి వెళ్లినా.. వెళ్లకున్నా.. ప్రజా సమస్యల పై పోరాటం చేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు..నేనింకా ముప్పై ఏళ్ల పాటు రాజకీయాల్లో వుంటాను అని మరోసారి వ్యాఖ్యానించారు వైఎస్ జగన్.. నాతో పాటు వుండేవాళ్ళు నా వాళ్లు.. 2028 ఫిబ్రవరిలో జమిలి ఎన్నికలు వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. ఆ ఎన్నికలకు ఇప్పటి నుంచే సమాయత్తం కావాలి.. పేదలకు వైసీపీ ఇచ్చిన ఇళ్ల స్థలాలు వెనక్కి తీసుకోవడం కుదరదు.. ఎక్కడైనా అలాంటి సంఘటనలు జరిగితే వారికి అండగా ఉండాలని సూచించారు.. గతంలో అసెంబ్లీకి చంద్రబాబు రాని సమయంలో కూడా ఆయన సభలో ఉంటే బాగుండేదని చెప్పా.. వాళ్లేమో సభలో వైసీపీ లేకుండా నడపాలని చూస్తున్నారు.. ఏది ఏమైనా ప్రజా సమస్యలపై ప్రజా క్షేత్రంలో పోరాడాలి అంటూ వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి..పిలుపునిచ్చారు.క్షేత్ర స్థాయిలో ప్రభుత్వం మీద వ్యతిరేకత తీవ్రంగా ఉంది. మనం యుద్ధ రంగంలో ఉన్నాం, విజయం దిశగా అడుగులు వేయాలి. ప్రజా సమస్యల విషయంలో రాజీలేని పోరాటం చేయాలని పిలుపునిచ్చారు జగన్.. నిజాయితీగా, చిత్తశుద్ధితో ప్రజల తరఫున పోరాటం చేయాలి. ప్రజలకు తోడుగా, ప్రజల్లో ఉంటే గెలుపు సాధించినట్టే. అందుకనే ప్రజాసమస్యలపై పోరాటంలో వెనుకడుగు వేయొద్దు అన్నారు.. ఈ ప్రభుత్వాన్ని చూసి భయపడాల్సిన అవసరం లేదు. ప్రతి ఒక్కరికీ నేను భరోసా ఇస్తున్నాను, అండగా ఉంటాను. ప్రతిపక్షంలో మన సమర్థతను నిరూపించుకోవడానికి ఇదొక అవకాశం.. పార్టీకోసం, ప్రజలకోసం గట్టిగా పనిచేస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది. కళ్లుమూసుకుని, తెరిచేలోగా ఏడాది గడిచిపోతోంది. జమిలి ఎన్నికలు అంటున్నారు. అదే జరిగితే ఎన్నికలు మరింత ముందుగా వస్తాయి. అందుకే ప్రజా సమస్యల విషయంలో ఎక్కడా రాజీ వద్దు.. ప్రజల తరఫున గొంతు విప్పే విషయంలో ఎక్కడా తగ్గాల్సిన అవసరం లేదు. రాజకీయాల్లో మనం విలువలు, విశ్వసనీయత పాటిస్తున్నాం. ఎన్నో క్లిష్టపరిస్థితులను అధిగమించాం. ఇంత దూరం ప్రయాణం చేశాం. అసెంబ్లీలో మనం తప్ప వేరే ప్రతిపక్షం లేదన్నారు. అయితే, ప్రతిపక్ష హోదా విషయంలో అధికార పార్టీ వైఖరిని ప్రజలకు తేటతెల్లం చేసేందుకే ఇవాళ అసెంబ్లీకి వెళ్లాం. ప్రతిపక్షహోదా ఇస్తే.. హక్కుగా మనకు సమయం ఇవ్వాల్సి వస్తుంది. సభా నాయకుడికి దాదాపు సమాన స్థాయిలో సమయం ఇవ్వాల్సి ఉంటుంది. అందుకనే ప్రతిపక్ష హోదాను ఇచ్చేందుకు ముందుకు రావడంలేదని విమర్శించారు వైఎస్ జగన్.. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. నేను ఏ అంశంపై మాట్లాడినా నిందలకు, దూషణలకు దూరం. ప్రతి అంశాన్నీ ఆధారాలు, రుజువులతో మాట్లాడతాను. అసెంబ్లీలో ఎలాగూ అవకాశం లేదు కాబట్టి, ప్రెస్‌మీట్లలో ప్రజలకు వివరిస్తున్నాను. కాని కౌన్సిల్‌లో మనకు మంచి మెజార్టీ ఉంది. దీన్ని వినియోగించుకోవాలన్నారు.. మన హయాంలో 31 లక్షలమందికి ఇళ్లపట్టాలు ఇచ్చాం. పార్టీలు చూడకుండా, పక్షపాతం లేకుండా ఇళ్లపట్టాలు ఇచ్చాం. ఎవరైనా ఇళు కట్టుకోకపోతే ప్రభుత్వం వారికి ఇళ్లు మంజూరుచేసి ఇవ్వాలి. పేదలపై కక్ష కట్టి పట్టాలు రద్దుచేయడం ఏంటి. పట్టాలు రద్దు చేస్తే తప్పకుండా కోర్టును ఆశ్రయిస్తాం అని వైఎస్ జగన్ హెచ్చరించారు.

## ఆలయాలకు ర్యాంకులు..

**విజయవాడ, ఫిబ్రవరి 24, ( వెలుతురు)**

కాణిపాకం వరసిద్ధి వినాయకుడి ఆలయం భక్తుల నుంచి మంచి మార్కులు కొట్టేసింది. ఆలయాల గురించి భక్తుల్లో ఉన్న అభిప్రాయాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా తీసుకుంటోందివసతులు, దర్శనం త్వరగా జరగడం, ప్రసాదం రుచి వంటి అంశాలపై భక్తుల నుంచి ఏపీ ప్రభుత్వం ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా అభిప్రాయాలు సేకరించింది. ఈ మేరకు పలు ఆలయాలకు ర్యాంకులు ఇచ్చింది. ఇందులో కాణిపాకం ఆలయం అగ్రస్థానంలో నిలిచింది. ద్వితీయ స్థానంలో శ్రీకాళహస్తి, తృతీయ స్థానంలో ద్వారకా తిరుమల, ఆ తర్వాతి స్థానంలో విజయవాడ కనకదుర్గమ్మ, సింహాచలం, శ్రీశైలం, అన్నవరం ఆలయాలు ఉన్నాయి..ఈ గత నెల 20 నుంచి ప్రతి వారం సగటున 30,000 మంది భక్తుల నుంచి అభిప్రాయాలు తీసుకుని పలు వివరాలు తెలిపింది. భక్తుల నుంచి వసతులు, దర్శనం త్వరగా జరగడం, ప్రసాదం రుచి గురించి అభిప్రాయాలు తీసుకున్నామని చెప్పింది. ఆయా అంశాల్లో ప్రతి ప్రశ్నకు సంబంధించి ఆయా ఆలయాలకు వేర్వేరు ర్యాంకులు వచ్చాయి.మూడింటికి కలిపి చూస్తే కాణిపాకం ఆలయం అగ్రస్థానంలో నిలిచింది. ద్వితీయ స్థానంలో శ్రీకాళహస్తి, తృతీయ స్థానంలో ద్వారకా తిరుమల, ఆ తర్వాతి స్థానాల్లో విజయవాడ కనకదుర్గమ్మ, సింహాచలం, శ్రీశైలం, అన్నవరం ఆలయాలు ఉన్నాయి.ఆ మూడు అంశాల్లో భక్తుల నుంచి కాణిపాకం వరసిద్ధి వినాయకుని ఆలయం గురించి మంచి అభిప్రాయాలు రావడంతో ఆ ఆలయం అగ్రస్థానంలో నిలిచింది. ప్రజల నుంచి అభిప్రాయాలు తీసుకోవడంలో భాగంగా దేవాలయాల్లో అందిన మౌలిక వసతులు, వాష్‌రూమ్స్, రవాణా వంటి అంశాలపై ప్రశ్నలు అడిగారు.ఏడు ఆలయాల్లో కలిపి దర్శనాల సమయంపై 78 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయా ఆలయాల్లో ప్రసాదాల నాణ్యతతో పాటు రుచిపై 84 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. అన్ని ఆలయాల్లో భక్తులు నుంచి సంతృప్తి స్థాయి 95 శాతం ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు ఆంధ్రప్రదేశ్ సర్కారు ఆదేశించింది.



# భానుడి ఉగ్రరూపం...



హైదరాబాద్ , ఫిబ్రవరి 24, ( వెలుతురు)

తెలంగాణలో భానుడు ఉగ్రరూపం దాల్చుతున్నాడు. ఈ ఏడాది చాలా త్వరగా ఎండా కాలం సీజన్ మ్మొదలైంది. జనవరి చివరి వారం నుంచే సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఇక ఫిబ్రవరి నుంచి పలు ప్రాంతాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం 8 తర్వాత కాలు బయటపట్టేందుకు ప్రజలు జంకుతున్నారు. ఉదయం 10 గంటల నుంచి ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుండటంతో హైదరాబాద్‌తో పాటు పలు ప్రధాన నగరాల్లోని రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. మధ్యాహ్నం పూట ప్రజలు బయటకు రావాలంటేనే భయపడిపోతున్నారు.రానున్న రోజుల్లో ఎండ తీవ్రత మరింత ఎక్కువగా ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు హెచ్చరిస్తున్నారు. మరీ ముఖ్యంగా మార్చి 1 నుంచి తెలంగాణ నిప్పుల కుంపటిగా మారటం ఖాయమని అంటున్నారు. రానున్న 5 రోజుల పాటు కొన్ని ప్రాంతాల్లో ఎండ తీవ్రత తక్కువగా ఉన్నా.. ఆ తర్వాత మాత్రం భానుడి భగభగలు తప్పవని అంటున్నారు. ఎండల తీవ్రత చాలా ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం 35.3 డిగ్రీల నుంచి 38.2 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని చెప్పారు. ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్‌పేటలో అత్యధికంగా 38.2 డిగ్రీలు, జగిత్యాల జిల్లా బీర్‌పూర్‌లో 38.1 డిగ్రీలు, నిర్మల్ జిల్లా గింగాపూర్‌లో 38.1 డిగ్రీలు, నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దముద్నూర్‌లో 38 డిగ్రీల చొప్పున టెంపరేచర్ రికార్డయింది.ఇక ఎండల తీవ్రతతో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగింది. శుక్రవారం రాష్ట్ర చరిత్రలోనే అత్యధికంగా 16,293 మెగావాట్లు నమోదైనట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. ఇలా అత్యధిక డిమాండ్ నమోదవడం ఫిబ్రవరి నెలలో ఇది నాలుగోసారని చెప్పారు. గత ఏడాది మార్చి 8న అత్యధిక డిమాండ్ 15,623 మెగావాట్లు నమోదు కాగా.. ఫిబ్రవరి 5న 15,820 మెగావాట్లు నమోదై ఆ రికార్డును దాటేసింది. మళ్లీ ఈ నెలలోనే 10, 19 తేదీల్లో అంతకుమించి నమోదైనట్లు చెప్పారు.తాజాగా శుక్రవారం మళ్లీ అత్యధిక డిమాండ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఎప్పుడూ మార్చిలో అత్యధిక డిమాండ్ నమోదయ్యేదని.. ఈసారి మాత్రం ముందే నమోదైనట్లు చెప్పారు. ఇక ఎండలకు బయటకు వెళ్లేవారు జాగ్రత్తగా ఉండాలని చెబుతున్నారు. ఉదయం 11 తర్వాత బయటకు వెళ్లేకపోవటమే మంచిదని సూచిస్తున్నారు. చల్లని ప్రదేశాల్లో ఉండాలని.. వడదెబ్బ తగలకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు.

## నానో టెక్నాలజీతో విమాన రాజగోపురం




నల్గొండ, ఫిబ్రవరి 24, ( వెలుతురు)

ప్రపంచ అద్భుత ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లుతున్న యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయం కొత్త రూపు సంతరించుకుంది. రాష్ట్రంలో ఏ దేవాలయంలో లేని విధంగా ఆలయ విమానం గోపురం స్వర్ణమయమైంది. బంగారు తొడుగులతో స్వామివారి ప్రతిమ దేదీప్యమానంగా వెలుగుతూ ఆకర్షణీయంగా కనువిందు చేస్తోంది. దేశంలోనే మొట్టమొదటి ఎత్తయిన స్వర్ణగోపురంగా రికార్డు సృష్టించింది.యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని మాజీ సీఎం కేసీఆర్ చరిత్రలో నిలిచి పోయేలా పునర్నిర్మాణం చేపట్టారు. ఆలయ ఉద్ఘాటన తర్వాత లక్ష్మీ నరసింహస్వామి దివ్య విమాన గోపురాన్ని125 కిలోల స్వచ్ఛమైన బంగారంతో తాపడం చేయాలని నిర్ణయించారు. ఆలయ హుండీ కానుకలు, భక్తుల దాతలతో వచ్చిన 68.84 కిలోల బంగారంతో ప్రధానాలయ విమాన గోపురానికి స్వర్ణ తాపడం చేయించారు.యాదగిరిగుట్ట ఆలయంలో బంగారు గోపురాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఆలయంలో జరిగిన దివ్య విమాన స్వర్ణ గోపుర మహా కుంభాభిషేక మహోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. మహా పూర్ణాహుతిలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పూర్ణకుంభ స్వాగతం పలికి రేవంత్ దంపతులకు వేదపండితులు ఆశీర్వాదం ఇచ్చారు. ఐదు రోజులుగా స్వర్ణ విమానావిష్కరణ, మహా సంప్రోక్షణ, మహా కుంభాభిషేకాలను ఆలయ అర్చకులు వేద పండితులు వైభవంగా నిర్వహించారు.ఆలయ ఉత్తర తిరువీధిలో నారసింహ హోమం, మహా కుంభాభిషేకంతో పాటు పంచకుండాత్మక యాగం ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. హోమ గుండాల మధ్యలో స్వామివారిని ఆవాహన చేసి ప్రతిష్టించి 108 మంది రుత్వికులు యజుర్వేదాలు ఆలపించారు. వానమామలై మధుర పీఠాధిపతి రామానుజ జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో 60మంది రుత్వికులు లక్ష్మీ, నరసింహ, సుదర్శన, రామాయణం, భాగవతం, మూల మంత్ర హవనాలు, మూల మంత్ర జపాలతో పాటు ఉదయం సాయంత్రం విష్ణు, నరసింహ, రామాయణం, భాగవత పారాయణాలతో పాటు అభిషేకాలు నిర్వహించారు.ప్రధానాలయ పంచతల విమాన గోపురం ఎత్తు 47 అడుగులతో అతి ఎత్తైన స్వర్ణ గోపురంగా రికార్డు సృష్టించింది. స్వర్ణ గోపురానికి ఆరడుగుల ఎత్తుతో సుదర్శన చక్రాన్ని రూపొందించారు. 16 కర్ణకూటములు, 16 ముఖశాలలు, నాలుగు మహా నాసికాలు, 24 కేశమూర్తి, నాలుగు తార్క్ష్య,పక్ష్య,గరుడ, సుపర్ణ మూర్తులు, నాలుగు వాసుదేవ సంకర్షణ ప్రద్యుమ్న అనిరుద్ధ మూర్తులు, ఐదు నరసింహ మూర్తులు, 8 సింగం మూర్తుల రూపాలు రూపొందించారు. విమానంపై ఉన్న నరసింహ అవతారాలు, కేశవ నారాయణ, లక్ష్మి, గరుడ మూర్తి ఆకారాలు భక్తులకు ఆధ్యాత్మిక శోభతో కనువిందు చేస్తున్నాయి.మహాబలిపురంలో రాగి తొడుగులను తయారు చేసి చెన్నైలోని స్మార్ట్ క్రియేషన్స్ కంపెనీ ద్వారా స్వర్ణ కవచాలను ఆలయ గోపురానికి ఏర్పాటు చేశారు. గత ఏడాది దసరా రోజున చేపట్టిన స్వర్ణ తాపడం పనులు ప్రారంభించారు. స్వర్ణ తాపడం పనుల కోసం స్వామి వారికి హుండీల ద్వారా 1300 కిలోల వెండి, నగల రూపంలో వచ్చిన బంగారాన్ని విమాన గోపురం తయారీకి వినియోగించింది. గర్భాలయంపై 49.5 అడుగుల ఎత్తు, 10,857 చదరపు అడుగుల మేర ఉన్న విమానానికి 68 కిలోల బంగారంతో తాపడం పనులు పూర్తి చేశారు. 50.5 అడుగులతో దేశంలోనే అత్యంత ఎత్తయిన పంచతల గోపురంగా నిలుస్తోంది. రాష్ట్రంలో ఇప్పటి వరకు ఏ ఆలయ గోపురానికి స్వర్ణ తాపడం లేదు. నానో టెక్నాలజీతో 24 క్యారెట్ల బంగారం తాపడంతో 50 ఏళ్లపాటు చెక్కుచెదరకుండా ఉండేలా పనులు చేశారు.

# ఇలా చేరి... అలా బయిటకు...

హైదరాబాద్ , ఫిబ్రవరి 24, ( వెలుతురు)




తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు ఇమడలేకపోతున్నారు. బీఆర్ఎస్ కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన కోనేరు కోనప్ప.. కొన్ని నెలలకే ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. ఇక నుంచి స్వతంత్రంగా ఉంటానని ప్రకటించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ ఆయన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతకు ప్రకటించలేదు. బీఎస్పీ అభ్యర్థి ప్రసన్నకు మద్దతుగా ఉంటానని ప్రకటించారు. గతేడాది మార్చి 6న సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన కోనప్ప ఆ పార్టీలో ఇమడలేకపోయారు. కాంగ్రెస్ లో అంతర్గత రాజకీయాలు ఎక్కువగా ఉండటం.. తనను పట్టించుకోకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.సిర్పూరు నియోజకవర్గం రాష్ట్రంలోనే నంబర్ 1 నియోజకవర్గం. కేవలం నంబర్లోనే కాదు.. రాజకీయంగా కూడా అదే స్థాయిలో కొనసాగుతుంటుంది. ఎప్పుడూ ఏదో వ్యవహారంతో రాష్ట్రస్థాయిలో నిలుస్తుంది. కొద్ది రోజులుగా జరుగుతున్న వ్యవహారం కూడా అదే స్థాయిలో వేడెక్కించింది. మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కాంగ్రెస్ పార్టీ వీడతానని స్పష్టం చేశారు. పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాల వల్ల కొద్ది రోజులుగా పార్టీకి దూరంగా ఉంటున్నారు. జిల్లాకు చెందిన ఓ నేత, ఎమ్మెల్సీ దండే విఠల్ ఇద్దరూ కలిసి సిర్పూరు నియోజకవర్గంలో దూసుకుపోతున్నారు. కోనేరు కోనప్పను పక్కనపెట్టి మరీ అన్ని కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ కార్యక్రమాలు ఇలా అన్నింటిలో కోనప్ప పాత్ర నామమాత్రంగా మారింది. ఈ వ్యవహారం నచ్చని కోనప్ప కాంగ్రెస్ వీడాలని నిర్ణయం తీసుకున్నారు.నియోజకవర్గానికి కేటాయించిన ఫ్లైఓవర్ రద్దు కావడం, గత ప్రభుత్వంలో ఆయన తీసుకువచ్చిన అభివృద్ధి పనులను సైతం పక్కన పెట్టడం కోనప్పను తీవ్ర అసంతృప్తికి గురి చేసిందని అంటున్నారు. ఇలా తన పాత్ర నామమాత్రం కావడంతో వారం రోజుల కిందట సమావేశం ఏర్పాటు చేసిన కోనేరు కోనప్ప తాను ప్రజల మనిషిని అంటూ చెప్పుకొచ్చారు. పార్టీలతో సంబంధం లేదని ప్రజల మద్దతుతో గెలుస్తున్నాని స్పష్టం చేశారు. కాంగ్రెసు దొంగల గుంపుగా విమర్శించారాయన. సిర్పూర్ కాగజ్నగర్లో కొత్త బిచ్చగాళ్లు తిరుగుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ నాయకులను గల్లా పట్టి నిలదీయాలని మాజీ ఎమ్మెల్యే కోనప్ప పిలుపునిచ్చారు. తాను ఏ పార్టీలో చేరడం లేదని.. స్వతంత్రంగా ఉంటానని కోనప్ప ప్రకటించారు. కోనప్ప నుంచి ఇలాంటి ప్రకటన రావడంతో కాంగ్రెస్ అధిష్టానం ఉలిక్కిపడింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆయన పార్టీని వీడితే తీరని నష్టం జరిగే అవకాశం ఉందని గమనించిన కాంగ్రెస్ ఆయన పార్టీ వీడకుండా చర్యలు తీసుకుంది. సీఎం కార్యాలయం నుంచి కోనప్పకు ఫోన్ వచ్చింది. ముఖ్యమంత్రి కలవాలనుకుంటున్నారని శనివారం ఉదయం రావాలన్నది ఆ ఫోన్ సారంశం. సీఎంవో నుంచి ఫోన్ రావడంతో శనివారం ఉదయం జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు కోనప్ప. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మాజీ మంత్రులు సుదర్శన్ రెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఈ సమావేశంలో ఉన్నారు. అంతా కలిసి గంటపాటు సుదీర్ఘంగా చర్చలు జరిపారు. ఓ సారి బీఎస్పీ తరపున కూడా గెలిచిన ఆయన తర్వాత బీఆర్ఎస్ లో చేరి మరోసారి గెలిచారు. అయితే గత ఎన్నికల్లో బీజేపీ సిర్పూర్ లో విజయం సాధించింది. బీఎస్పీ తరపున ప్రవీణ్ కుమార్ పోటీ చేయడంతో భారీగా ఓట్లు చీలి ఆయన ఓడిపోయారు. ప్రవీణ్ కుమార్ కూడా పరాజయం పాలయ్యారు. తర్వాత ప్రవీణ్ కుమార్ బీఆర్ఎస్ చేరడంతో అసంతృప్తికి గురైన కోనేరు కోనప్ప.. కాంగ్రెస్ లో చేరారు. అయితే కాంగ్రెస్ లో చేరినప్పటికీ.. తాను చెప్పిన పనులను మంజూరు చేయకపోవడంతో పాటు గతంలో నియోజకవర్గానికి తాను తీసుకువచ్చిన పనులు సైతం రద్దు చేస్తుండటంతో ఆయన అసంతృప్తికి గురయ్యారు. కాంగ్రెస్ నేత ఎమ్మెల్సీ దండే విఠల్ సైతం ఇక్కడ రాజకీయంగా పాగా వేసేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే కోనేరు కొనప్ప, దండే విఠల్ మధ్య ప్రచ్ఛనయుద్ధం సాగుతోంది.నిన్న మొన్నటి వరకు ఉప్పు, నిప్పులా ఉన్న కోనేరు కోనప్ప, ఆయన అల్లుడు శ్రీనివాస్ కలిసిపోయారు. కోనప్ప రాజకీయంగా ముందుకు సాగాలని చూసినా దండే విఠల్ కు పదవి ఉండటం, కోనప్పకి అలాంటిదేమీ లేకపోవడంతో ఇబ్బందికరంగా మారింది. అదే సమయంలో అధిష్టానం నుంచి సరైన మద్దతు లేకపోవడంతో ఏం చేయాలో ఆలోచనలో పడ్డారు. ఇటీవల ఓ సభలో తాను వచ్చే ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఏ రాజకీయ నిర్ణయమైనా ప్రజల ముందే తీసుకుంటానని స్పష్టం చేశారు. కేసీఆర్ దేవుడిలా వంతెన, రోడ్లు, అభివృద్ధి పనులు మంజూరు చేస్తే వాటిని రద్దు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వంలోని మంత్రులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కోనేరు కోనప్ప తిరిగి బీఆర్ఎస్ పార్టీకి దగ్గరయ్యే అవకాశం ఉందంటూ రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. అయితే ఆయనకు టిక్కెట్ గ్యారంటీ ఉంటేనే ఆ పార్టీలో చేరే అవకాశాలు ఉన్నాయి. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్వస్థలం సిర్పూర్ కాకపోయినా అక్కడి నుంచే రాజకీయం చేస్తున్నారు. ఆయనను వేరే ప్రాంతానికి పంపించి తనకు సిర్పూర్ ఇస్తే బీఆర్ఎస్ లో చేరుతానని ఆయన ప్రకటించే అవకాశం ఉంది. ఈ అంశంపై బీఆర్ఎస్ నేతలు నిర్ణయం తీసుకోనున్నారు.

# 21మరింత ఆలస్యం కానున్న శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ ప్రాజెక్టు




నల్గొండ, ఫిబ్రవరి 24, ( వెలుతురు)

ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజల చిరకాల వాంఛ శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ ప్రాజెక్టు. ఆరు నియోజకవర్గాల్లో 3 లక్షలకు పైగా ఎకరాలకు సాగునీరు.. 516 ఫ్లోరైడ్ పీడిత గ్రామాలకు తాగునీరు అందించే లక్ష్యంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పనులు.. నాలుగు దశాబ్దాల కాలంగా ముందుకు సాగడం లేదు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ ప్రాజెక్ట్ పనులను పూర్తి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ ఫుల్ ఫోకస్ పెట్టింది. దీంతో సుమారు ఐదేళ్ల తర్వాత టన్నెల్ పనులు ఇటీవల తిరిగి ప్రారంభమయ్యాయి. అంతలోనే అనుకోని ప్రమాదం జరిగింది.శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నల్గొండ జిల్లాకు నీటిని తరలించే ప్రాంతం పూర్తిగా నల్లమల అటవీ ప్రాంతం. పర్యావరణ నిబంధనల మేరకు ఓపెన్ కాలువ తవ్వి పనులు చేయాలంటే కష్టమైన పని. అందుకే టన్నెల్ ద్వారా నీటిని తరలించాని నిర్ణయించారు. ఆయకట్టుకు సాగునీటిని మళ్లించేందుకు నిర్మిస్తున్న ఎస్ఎల్‌బీసీ సొరంగం దేశంలోనే అతి పెద్దది. ఈ టన్నెల్ నాగర్ కర్నూలు జిల్లాలోని అమ్రాబాద్ మండలం దోమలపెంట దగ్గర మొదలై.. అచ్చంపేట మండలం మన్నెవారిపల్లి దగ్గర పూర్తవుతుంది.శ్రీశైలం నీటిమట్టం 826 అడుగుల నుంచి నీటిని మళ్లించేలా.. నాలుగువేల క్యూసెక్కుల సామర్థ్యంతో 43.93 కిలో మీటర్ల దూరం టన్నెల్ బోరింగ్ మిషన్‌తో సొరంగం తవ్వుతున్నారు. దీనిద్వారా వచ్చిన నీటిని డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో నింపాలి. శ్రీశైలం వైపు నుంచి చేపట్టిన ఇన్‌లైట్ సొరంగం 13.97 కిలోమీటర్ల తవ్వకం పని పూర్తయింది. నీళ్లు బయటకు వచ్చే ఔట్‌లెట్ వైపు నుంచి 20.4 కి.మీ. దూరం తవ్వారు. మొత్తమ్మీద మరో 9.6 కి.మీ. మేర సొరంగం ఇంకా తవ్వాల్సి ఉంది. ఈ క్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లాలోని దోమలపెంట సమీపంలో పనులు జరుగుతుండగా సొరంగం 14వ కిలోమీటర్ దగ్గర ప్రమాదం జరిగింది.ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్ట్‌లో భాగంగా డిండి రిజర్వాయర్ నుంచి ఆయకట్టుకు నీటిని తరలించేందుకు.. 7.130 కిలోమీటర్ల మేర మరో సొరంగం కూడా చేపట్టారు. ఈ రెండో సొరంగమార్గం ఇప్పటికే తవ్వకం పూర్తయ్యింది. ఇది నల్లగొండ జిల్లా చందంపేట మండల తెల్‌దేవరపల్లి నుంచి నేరెడుగొమ్మ వరకు ఉంది. టీబీఎంతో చేపట్టిన ఈ ప్రధాన సొరంగం పనులే పూర్తి కావాల్సి ఉంది. త్వరలోనే ఇవి పూర్తవుతాయని భావిస్తున్న తరుణంలో జరిగిన ఈ ప్రమాదం.. ప్రాజెక్ట్‌ను మరింత ఆలస్యం చేస్తోంది. భయంకరమైన ప్రాజెక్టన్న కేసీఆర్ శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నెల్‌లో జరిగిన ప్రమాదం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. తెలంగాణ రాజకీయాల్లో అగ్గి రాజేస్తోంది. శనివారం (ఫిబ్రవరి 22న) ఉదయం ఎనిమిదిన్నర సమయంలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ఒక్కసారిగా పైకప్పు కుప్పకూలింది. నాగర్ కర్నూల్ జిల్లా దోమలకుంట సమీపంలో 14 కిలోమీటర్ల తర్వాత మూడు మీటర్ల మేర పైకప్పు కూలటంతో ఈ ప్రమాదం సంభవించింది. ప్రమాద సమయంలో టన్నెల్‌లో 35 మంది కార్మికులుండగా.. పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. చాలా మంది కార్మికులు టెన్నెల్ నుంచి బయటకు వచ్చేయగా.. ఇప్పటికి కూడా అందులోనే కొంత మంది ఉండిపోయారు. వారి కోసం రెస్క్యూ ఆపరేషన్లు కొనసాగుతున్నాయి. డీఆర్ఎఫ్ సిబ్బంది, ఆర్మీ రంగంలోకి దిగి కార్మికులకు కాపాడేందుకు కృషి చేస్తున్నారు. ఉంటే.. మరోవైపు రాజకీయంగా టన్నెల్ ఓ చర్చకు దారి తీసింది. ఈ ప్రమాదానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వమే భాధ్యత వహించాలని బీఆర్ఎస్ నేతలు వాదిస్తుంటే.. కేసీఆర్ సర్కారు చేసిన నిర్లక్ష్యం వల్లే ఈరోజు ప్రమాదానికి గురైెందంటూ కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే.. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుపై కేసీఆర్ మాట్లాడిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అయితే.. ఆ వీడియో 2016లోది కావటం గమనార్హం. తెలంగాణలో బీఆర్ఎస్ మొదటిసారి అధికారంలోకి వచ్చిన సమయంలో.. గత పాలకులు చేపట్టిన ప్రాజెక్టులు, వాటివల్ల తెలంగాణకు జరిగే నష్టాల గురించి అసెంబ్లీలో ఆనాడు సీఎంగా ఉన్న కేసీఆర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రూపంలో వివరించారు. ఈ సందర్భంగా ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు గురించి కూడా వివరించారు.అయితే.. ఎస్ఎల్‌బీసీ తవ్వుతున్న క్రమంలో శ్రీశైలం నిండినప్పుడల్లా టన్నెల్‌లోకి నీళ్లు వచ్చి ముగిపోతుంటుందని.. మళ్లీ వాటిని క్లియర్ చేయాల్సి వస్తుందని కేసీఆర్ చెప్పుకొచ్చారు. అమ్రాబాద్ టైగర్ ఫారెస్ట్ కావటంతో.. అడవిలోకి జనాలు వెళ్లొద్దు.. వెళ్తే అభ్యంతరం వ్యక్తం చేస్తుంటారు.. ఎవరో ఒకరు కోర్టుకెక్కుతారన్నారు. పర్యావరణ సంఘాలు వస్తాయి.. ఇది పర్యావరణ వ్యతిరేకమంటాయి. టన్నెల్‌లోకి గాలి, వెలుతురు వచ్చేలా ఏర్పాటు చేద్దామంటే కూడా చేయటానికి వీలు లేకుండా పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టన్నెల్ రెండు చివర్ల నుంచి వచ్చే గాలి పీల్చుకుంటూనే లోపల కార్మికులు టన్నెల్ తవ్వాల్సి ఉంటుందని తెలిపారు. ఇలా ఎవరైనా పెడతారా అని ప్రశ్నించారు. నీళ్లు ఇచ్చే విధానం ఇదేనా అని నిలదీశారు. ఎస్ఎల్‌బీసీ గురించి ఎప్పటి నుంచి వింటున్నాం.. ఇంకెన్ని ఏళ్లకు కంప్లీట్ కావాలి.. ఇది ఎవరి పాపం.. తెలంగాణ ప్రజలు ఎందుకు శిక్ష అనుభవించాలంటూ కేసీఆర్ ప్రశ్నించారు.. ఇది బోర్ చేసుకుంటూ వెనుక నుంచి లైనింగ్ చేసుకుంటూ వెళ్తారని.. దాన్ని ఒకవేళ వెనక్కి లాగేద్దామంటే లాగలేమని.. ఒకవేళ లాగాలంటే వెనుక చేసిన లైనింగ్ అంతా కూల్చేయాల్సిందేనని చెప్పుకొచ్చారు. ఇప్పుడు దాన్ని కొనసాగించటం తప్ప.. గత్యంతరం లేని భయంకరమైన పరిస్థితిలో కూరుకుపోయిన మరో ప్రాజెక్టు ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు అని కేసీఆర్.. ఆనాడే అసెంబ్లీలో వివరించారు. కాగా.. ఇప్పుడు టెన్నెల్‌లో ప్రమాదం జరగటంతో.. ఈ వీడియోను ఇప్పుడు వైరల్ చేస్తున్నారు.అయితే.. 2004లోనే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం SLBC ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. కాగా.. ఆ టన్నెల్ పనులు ఆలస్యంగా జరగటంతో 2016 వరకు కూడా కాకపోగా.. అప్పుడే అది ఒక డేంజరస్ ప్రాజెక్ట్ అని కేసీఆర్ తెలిపారు. ఇక.. అప్పటి నుంచి ఆ పనులు జరగకపోవటంతో.. మళ్లీ ఇటీవలే పనులు మొదలు పెట్టారు. పనులు మొదలుపెట్టిన నాలుగు రోజులకే టన్నెల్ పైకప్పు కూలటంతో.. రాజకీయ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## పక్కదారి పడుతున్న రేషన్ బియ్యం

వరంగల్, ఫిబ్రవరి 24, ( వెలుతురు)

తెలంగాణలో రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్న కొందరు కేటుగాళ్లు వాటిని బీర్ల తయారీ కంపెనీలకు పంపుతూ సొమ్ము చేసుకుంటున్నారు. రేషన్ బియ్యాన్ని నేరుగా పంపితే, సోదాల్లో దొరికిపోతామని తెలివిగా వాటిని నూకలుగా మార్చుతున్నారు.అనంతరం తెలంగాణ సహా మహారాష్ట్ర, కర్ణాటకలోని బీర్ల తయారీ సంస్థలకు పంపిస్తున్నారు. దొడ్డు బియ్యంలో గంజి శాతం ఎక్కువగా ఉంటుంది. అలాగే, అది మిగతా పదార్థాలతో కలిసి త్వరగా పులుస్తుంది. దొడ్డు బియ్యం తక్కువ ధరకు కూడా దొరుకుతుండడంతో బెవరేజస్ సంస్థలు ఈ బియ్యాన్ని అధికంగా కొంటున్నాయి.ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు ప్రాంతాల్లోని రేషన్ బియ్యాన్ని రాత్రి సమయంలో నూకలుగా చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో 225 ఇటువంటి కేసులు గత ఏడాది నమోదయ్యాయి. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోనూ ప్రతి ఏడాది దాదాపు 150 కేసులు నమోదవుతున్నాయి.ఇటువంటి పనులకు పాల్పడుతున్న వారిలో దళారులుగా ఉన్నవారిలో అత్యధికులు రౌడీషీటర్లే. మరోవైపు, ఉమ్మడి కరీంనగర్ జిల్లాల్లోనూ ఇటువంటి తతంగమే నడుస్తోంది. బీర్ల కంపెనీలకు తరలించడం కోసం.. కొందరు దొడ్డు బియ్యాన్ని ఎలా సేకరిస్తున్నారో తెలిస్తే ఆశ్చర్యపోవాల్సిందే.రేషన్ నుంచి దొడ్డు బియ్యం అవసరం లేదని కొందరు లబ్ధిదారులు అనుకుంటారు. వారి నుంచి కిలోకు రూ.10 చొప్పున చెల్లించి కొంటున్నారు. వాటిని మిల్లర్లకు కిలోకు రూ.15 నుంచి రూ.18 చొప్పున అమ్ముతున్నారు. వాటిని మిల్లర్లు నూకలుగా చేయించి బెవరేజస్ కంపెనీలకు రూ.25 నుంచి రూ.35 మధ్య అమ్ముకుంటున్నారు

# బాలీవుడ్ కు లైఫ్ ఇచ్చిన చావా

బాలీవుడ్ లో ఇటీవలే భారీ అంచనాల నడుమ విడుదలైన 'చావా' చిత్రం బాక్స్ ఆఫీస్ వద్ద సృష్టిస్తున్న ప్రకంపనలు సృష్టిస్తున్నాయి, పుష్ప 2 తర్వాత బాలీవుడ్ బాక్సాఫీస్ మరోసారి వెలిగిపోతుంది. ఛావా సినిమాకు కలెక్షన్ల వర్షం కురుస్తుంది. విక్కీ కౌశల్ హీరోగా లక్ష్మణ్ ఉటేకర్ తెరకెక్కించిన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర సంచలన వసూళ్లు సాధిస్తుంది. 3 రోజుల్లోనే 100 కోట్ల క్లబ్బులో చేరిపోయింది ఛావా. ఈ దూకుడు చూస్తుంటే 400 కోట్లు ఈజీనే అనిపిస్తుంది.. ఛత్రపతి శంభాజీ మహారాజ్ వీరోచిత గాథను డైరెక్టర్ లక్ష్మణ్ అద్భుతంగా చూపించడంతో ఈ సినిమాకి నార్త్ ఇండియన్స్ బ్రహ్మరథం పడుతున్నారు. ముఖ్యంగా హీరో విక్కీ కౌశల్ అద్భుత నటన ప్రేక్షకుల చేత కన్నీళ్లు పెట్టించేలా చేసింది. కచ్చితంగా ఈ సినిమాతో ఆయన నేషనల్ అవార్డుని అందుకున్నా ఆశ్చర్యపోనక్కర్లేదని చూసిన ప్రతీ ఒక్కరు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. మొదటి వారంలో 247 కోట్ల రూపాయిల నెట్ వసూళ్లను రాబట్టిన ఈ సినిమా, రెండవ వారం లోనూ అదే తరహా జోరుని కనబరుస్తూ ముందుకు దూసుకుపోతుంది. 9వ రోజు ఈ చిత్రానికి కేవలం బుక్ మై షో యాప్ నుండి 9 లక్షల టిక్కెట్లు అమ్ముడుపోయాయి. కేవలం 'పుష్ప 2' కి తప్ప ఈ రేంజ్ టికెట్ సేల్స్ ఇప్పటి వరకు ఏ సినిమాకి జరగలేదు.. ఇప్పుడు సీన్ చూస్తుంటే పుష్పని కూడా చావా క్రాస్ చేస్తుందని టాక్ నడుస్తోంది. బాక్స్ ఆఫీస్ వసూళ్లు అయితే 9వ రోజు దాదాపుగా 44 కోట్ల రూపాయిల నెట్ వసూళ్లు వచ్చాయట. ఇది సాధారణమైన విషయం కాదు. ఇక పదవ రోజు అయితే బుక్ మై షో యాప్ లో దాదాపుగా 10 లక్షల టిక్కెట్లు అమ్ముడుపోయాయని టాక్. ఇండియా వెర్సస్ పాకిస్తాన్ క్రికెట్ మ్యాచ్ ఉన్నప్పటికి ఈ రేంజ్ వసూళ్లు అంటే ఆడియన్స్ లో ఈ సినిమాకి ఉన్నటువంటి మౌత్ టాక్ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. అక్కడి ట్రేడ్ పండితులు అందిస్తున్న ముందస్తు సమాచారం ప్రకారం ఈ సినిమాకి పదవ రోజు 60 కోట్ల రూపాయిల నెట్ వసూళ్లు వచ్చే అవకాశాలు ఉన్నాయట. మొత్తం మీద 9 రోజులకు 293 కోట్ల రూపాయిల నెట్ వసూళ్లను రాబట్టిన ఈ సినిమా, పది రోజులకు గాను 353 కోట్ల రూపాయిల నెట్ వసూళ్లను రాబడుతుందని అంటున్నారు. ఇప్పట్లో ఈ సినిమా వసూళ్లు తగ్గేలా కనిపించడం లేదు. వచ్చే వారం తో ఈ సినిమా 500 కోట్ల రూపాయిల క్లబ్ లోకి చేరనుంది. అయితే ఈ సినిమా తెలుగు వెర్షన్ రిలీజ్ కి డిమాండ్ మామూలు రేంజ్ లో లేదు. మన ఆడియన్స్ మేకర్స్ ని ట్యాగ్ చేసి, కచ్చితంగా ఈ సినిమాని తెలుగు లో రిలీజ్ చేయాలనీ ప్రతీ రోజు ట్విట్టర్ లో డిమాండ్ చేస్తూనే ఉన్నారు. గతేడాది స్త్రీ 2 తర్వాత మరే హిందీ సినిమాకు వందల కోట్ల వసూళ్లు రాలేదు. బాలీవుడ్ మళ్లీ గాడి తప్పుతుందా అనుకుంటున్న సమయంలో ఛావాకు వస్తున్న వసూళ్లు చూసి ఊపిరి పీల్చుకుంటున్నారు దర్శక నిర్మాతలు. ఈ ఊపు రాబోయే సినిమాలకు ఉపయోగపడితే అదృష్టమే. త్వరలోనే సికిందర్‌తో రాబోతున్నారు సల్మాన్ ఖాన్. తెలుగు లో ఈ సినిమాని రిలీజ్ చేయడానికి మేకర్స్ సిద్ధంగా ఉన్నారని, ఈ చిత్రానికి తెలుగు వెర్షన్ లో జూనియర్ ఎన్టీఆర్ డబ్బింగ్ చెప్తాడని, రాజమౌళి ప్రొమోషన్స్ లో పాల్గొంటాడని, ఇలా ఎన్నో రకాల రూమర్స్ ఉన్నాయి. వీటికి సంబంధించి అధికారిక ప్రకటన ఇంకా రావాల్సి ఉంది. ఒకవేళ తెలుగు లో రిలీజ్ చేస్తే ఫుల్ లో రన్ మరో వంద కోట్ల రూపాయిల గ్రాస్ అదనంగా రావొచ్చు.




## రాజాసాబ్‌లో నా పాత్ర ఎంతో స్పెషల్
## ప్రభాష్‌కు నేను పెద్ద ఫ్యాన్
### - మాళవిక మోహనన్

కొత్త పరిశ్రమ, కొత్త భాష అనగానే కాస్త కంగారు పడ్డా. అయితే.. నిదానంగా అలవాటు పడ్డా. కొత్త నగరంలో కొత్త సంస్కృతిని ఆకళింపు చేసుకున్నా. ముఖ్యంగా తెలుగు భాషపై ఇష్టం, ఆసక్తి రెండూ పెరిగాయి. ఆ పదాలు పలికే విధానం, శబ్దం నాకు నచ్చాయి.' అంటున్నది కేరళ కుట్టి మాళవిక మోహనన్. రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో ప్రభాస్ 'ది రాజాసాబ్' గురించి ఆమె మాట్లాడింది. అందులో తన పాత్ర గురించీ, అనుభవాల గురించి ఆసక్తికరంగా వెల్లడించింది. "ది రాజాసాబ్' హారర్ కామెడీ మూవీ. ఇప్పటివరకూ నేను చేయని జోనర్. చాలా సినిమాల్లో హీరో పాత్ర ఎదిగే కొద్దీ స్త్రీ పాత్ర తగ్గిపోతూవుంటుంది. కానీ 'ది రాజాసాబ్'లో అలాకాదు. ఇందులో ఆద్యంతం నా పాత్ర బలమైనదే. అద్భుతమైన సన్నివేశాల్లో నటించాను. 'బాహుబలి' నుంచి ప్రభాస్‌కి నేను పెద్ద ఫ్యాన్. ఆయనతో కలిసి పనిచేయాలని కలలు కన్నా. సెట్‌లో ఆయన్ను చూసి ఆశ్చర్యపోయా. అంతపెద్ద స్టార్ చాలా నార్మల్‌గా ఉంటారు. సపోర్టివ్ కూడా. ఆయన ఉన్న ప్రదేశాన్నంతా కంఫర్టబుల్‌గా మార్చేస్తారు. మనతో సరదాగా గడుపుతారు. సెట్‌లో ఉన్న టీమ్ మొత్తానికీ మంచి ఫుడ్‌ని పంపిస్తారు. దగ్గరుండి బిర్యాని తినిపిస్తారు.. కామెడీ టైమింగ్‌తో నవ్విస్తారు. నిజంగా ప్రభాస్ చాలా స్వీట్.' అంటూ తెగ పొగిడేసింది మాళవిక మోహనన్.



## ఇలాంటి అవకాశాలు ఒక్కసారే వస్తాయి : తమన్నా

మిల్కీ బ్యూటీ తమన్నా ఒకానొక సమయంలో టాలీవుడ్‌ను ఏలింది. వరుసగా సినిమాలు చేసి మంచి క్రేజ్ తెచ్చుకుంది ఈ అమ్మడు. తెలుగులో దాదాపు స్టార్ హీరోలందరి సరసన సినిమాలు చేసింది. శ్రీ సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన ఈ చిన్నది.. హ్యాపీడేస్ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ సినిమా తర్వాత తెలుగులో బిజీగా మారిపోయింది. తమన్నా ప్రస్తుతం తెలుగులో సినిమాలు తగ్గించింది. హిందీ మీద ఎక్కువ ఫోకస్ పెట్టింది ఈ చిన్నది. తెలుగులో చివరిగా చిరంజీవి హీరోగా నటించిన భోళాశంకర్ సినిమాలో చేసింది. ఈ సినిమా డిజాస్టర్ గా నిలిచింది. ఇదిలా ఉంటే తమన్నా త్వరలోనే పెళ్లి పీటలెక్కనుందని వార్తలు వినిపిస్తున్నాయి. బాలీవుడ్ నటుడు విజయ్ వర్మతో రిలేషన్ లో ఉంది ఈ బ్యూటీ. ఇటీవల స్పెషల్ సాంగ్స్ లోనూ నటిస్తూ ఆకట్టుకుంటుందో. రీసెంట్ గా విడుదలైన 'స్త్రీ 2' చిత్రంలో తమన్నా స్పెషల్ సాంగ్ సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఓ వైపు సినిమాలు ,ఆరో వైపు స్పెషల్ సాంగ్స్ చేస్తూ ఆకట్టుకుంటుంది ఈ అమ్మడు. ప్రస్తుతం తెలుగులో ఓదెల అనే సినిమా చేస్తుంది. తాజాగా తమన్నా చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. జీవితంలో ఒక్కసారే ఇలాంటి సినిమాల్లో నటించే అవకాశం వస్తుంది. కాశీలో ఈ చిత్రం ప్రారంభించిన నాటి నుంచి ఇందులో మ్యాజిక్ ఉందనే భావన కలిగింది. మేము ఏదైతే మ్యాజిక్ ఫీలయ్యామో ఆడియన్స్ కూడా అదే ఫీలవుతారని ఆశిస్తున్నా అని తమన్నా తెలిపింది.

## వారే నా బెస్ట్ హీరోయిన్స్ : సమంత

ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో బెస్ట్ హీరోయిన్ ఎవరో సమంత తెలిపారు. పార్వతీ తిరువోతు (ఉల్లొళుక్కు), సాయి పల్లవి (అమరన్), నజ్రియా (సూక్ష్మదర్శిని), అలియా భట్ (జిగ్రా), అనన్య పాండే (సీటీఆర్‌ఎల్), దివ్య ప్రభ (ఆల్ వి ఇమాజిన్ యాజ్ లైట్). వీరంతా రాక్‌స్టార్స్. ఇంకెవరినైనా మర్చిపోయి ఉంటే మరో వీడియో చేసి చెబుతా అని సరదాగా సంభాషించారు. "నెగెటివ్ ఆలోచనలను అధిగమించడానికి ప్రత్యేకంగా చేసేదేమీ లేదని, రెగ్యులర్‌గా చేసే మెడిటేషన్ తదితర వాటి వల్ల నెగెటివిటీ దూరం అవుతుందనుకుంటున్నా" అని తెలిపారు. ఇటీవల కొన్ని రోజులు ఫోన్‌కు దూరంగా ఉన్నా. మొబైల్ లేకపోవడంతో మరో ప్రపంచంలో ఉన్నట్టు అనిపించింది. దానికి ఎంతగా అడిక్ట్ అయ్యామో అర్థమైంది" అని సమంత అన్నారు. ప్రస్తుతం సమంత 'రక్త్ బ్రహ్మాండ్: ది బ్లడీ కింగ్‌డమ్'లో నటిస్తున్నారు. 'తుంబాడ్' ఫేమ్ రాహి అనిల్ బార్వే దర్శకత్వం వహిస్తున్నారు. తన నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్‌లో 'మా ఇంటి బంగారం' చిత్రాన్ని గత సంవత్సరం ప్రకటించారు. ఇప్పటిదాకా దానిపై మరో అప్‌డేట్ రాలేదు.






## ఢిల్లీలో రామ్‌చరణ్ షూటింగ్
### బర్త్‌డే సందర్భంగా టీజర్‌కు ప్లాన్



రామ్‌చరణ్ దర్శకుడు బుచ్చిబాబు సానా కలయికలో ఓ స్పోర్ట్స్ డ్రామా సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. జాన్వీ కపూర్ కథానాయిక. శివ రాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా తాజాగా హైదరాబాద్‌లో ఓ కీలక షెడ్యూల్ పూర్తి చేసుకున్నట్లు తెలిసింది. దీనిలో భాగంగా చరణ దివ్యేందులపై క్రికెట్ నేపథ్య సన్నివేశాలు తెరకెక్కించారు. కాగా, తదుపరి షెడ్యూల్ మార్చి తొలి వారం నుంచి ఢిల్లీలో మొదలు కానుందని సమాచారం. ఆ షెడ్యూల్‌లో రామ్‌చరణ్‌తో పాటు ప్రధాన తారాగణంపై కుస్తీ నేపథ్య సన్నివేశాలు చిత్రీకరించనున్నట్లు తెలుస్తోంది. కథ పరంగా ఈ సినిమాలో క్రికెట్, కుస్తీతోపాటు మరికొన్ని ఆటలకు ప్రాధాన్యముంది. చరణ్ దీంట్లో అందర్నీ ఆశ్చర్యపరిచేలా ఓ కొత్త క్యారెక్టరైజేషన్‌లో కనిపించనున్నారు. ఈ సినిమాకు 'పెద్ది' అనే పేరుతో పాటు మరో రెండు టైటిల్స్ పరిశీలనలో ఉన్నాయని తెలుస్తోంది. మార్చి 27న రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా టైటిల్ టీజర్ విడుదలయ్యే అవకాశముంది. ఈ చిత్రానికి రెహమాన్ సంగీత దర్శకుడిగా, రత్నవేలు సినిమాటోగ్రాఫర్‌గా పని చేస్తున్నారు.



## బాలీవుడ్‌లో స్త్రీ పాత్రలకు తక్కువ ప్రాధాన్యత : కంగనా

డైరెక్టర్ అనురాజ్ బసు దర్శకత్వం వహించిన గ్యాంగ్ స్టర్ చిత్రంతో కంగనా బాలీవుడ్ తెరంగేట్రం చేసింది. ఇందులో ఆమె నటనకు ప్రసంసలు అందుకుంది. ఆ తర్వాత ఫ్యాషన్ సినిమాతో సూపర్ హిట్ ఖాతాలో వేసుకుంది. ఈ చిత్రానికి ఉత్తమ సహాయ నటిగా జాతీయ అవార్డు అందుకుంది. హిందీలో క్వీన్, మణికర్ణక, తను వెడ్స్ మను వంటి చిత్రాలతో స్టార్ డమ్ అందుకుంది. తెలుగులో ప్రభాస్ నటించిన ఏక్ నిరంజన్ చిత్రంలో నటించింది కంగనా. ఈ మూవీతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యింది. ఆమె నటించిన తను వెడ్స్ మను సినిమా రూ.100 కోట్లు దాటిన తొలి హీరోయిన్ సెంట్రిక్ సినిమాగా నిలిచింది. ఇప్పుడు రాజకీయాల్లోకి అడుగుపెట్టింది. ముక్కుసూటిగా మాట్లాడడంతో బాలీవుడ్ పెద్దలు ఆమెను దూరం పెట్టారు. ఆమెకు అవకాశాలు రాకుండా అడ్డుకున్నారు. దీంతో తనే నిర్మాతగా మారి సినిమాలను నిర్మిస్తుంది. ఇప్పుడు బీజేపీ పార్టీలో చేరింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో హిమాచల్ ప్రదేశ్ లోని మండి నుంచి ఆమె ఎంపిగా పోటీ చేసి ఘన విజయం సాధించింది. తాజాగా బాలీవుడ్ పై షాకింగ్ కామెంట్స్ చేసింది కంగనా. బాలీవుడ్ సినిమాల్లో వివాహబంధాన్ని తప్పుగా చూపిస్తున్నారని ఆమె అన్నారు. అంతే కాదు బాలీవుడ్ సినిమాల్లో స్త్రీల విలువను తగ్గించే సందర్భాలెన్నో చూశాను అని కంగనా సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.

# అక్కడ కెసిఆర్.. ఇక్కడ జగన్.



**హైదరాబాద్, ఫిబ్రవరి 24, ( వెలుతురు)**
రెండు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు శరవేగంగా మారుతున్నాయి. ముఖ్యంగా ప్రతిపక్షాలు అలెర్ట్ అవుతున్నాయి. విపక్ష నేతలు బయటకు రావడం ప్రారంభించారు. అధికార పార్టీతో తేల్చుకునేందుకు సిద్ధపడుతున్నారు. దీంతో తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు వేడెక్కుతున్నాయి. తెలంగాణలో అధికారాన్ని కోల్పోయారు కేసీఆర్. అయితే ఓటమి తర్వాత ఆయన పెద్దగా యాక్టివ్ గా లేరు. సుమారు 14 నెలల అనంతరం ఆయన పార్టీ కార్యాలయానికి వచ్చారు. సమీక్షలు మొదలుపెట్టారు. ఏపీలో సైతం జగన్మోహన్ రెడ్డి జనం బాట పడుతున్నారు. పార్టీ నేతల పరామర్శతో పాటు గుంటూరు మిర్చి యార్డు రైతులను పరామర్శించారు. ఉగాది నుంచి ప్రజాక్షేత్రంలో అడుగు పెట్టాలని చూస్తున్నారు. అయితే ఆ ఇద్దరు నేతలు ఆరు నెలల వ్యవధిలోనే అధికారాన్ని కోల్పోవడం విశేషం.వరుసగా రెండుసార్లు తెలంగాణలో అధికారంలోకి వచ్చారు కెసిఆర్. 2014లో జరిగిన తొలి ఎన్నికల్లో విజయం సాధించింది కేసీఆర్ నేతృత్వంలోని టీఆర్ఎస్. 2018లో సైతం రెండోసారి అధికారంలోకి రాగలిగింది. 2023 ఎన్నికల్లో మాత్రం ఆ పార్టీ ఓడిపోయింది. కాంగ్రెస్ పార్టీ గెలిచింది. 14 నెలల అనంతరం కెసిఆర్ పార్టీ కార్యాలయానికి వచ్చారు. పార్టీ నేతలతో మాట్లాడారు. వారిలో ధైర్యం నింపే ప్రయత్నం చేశారు. కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు, ప్రభుత్వ వైఫల్యాలతో ఆ పార్టీ గ్రాఫ్ పడిపోయిందని.. వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమని తేల్చి చెప్పారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇంకా మూడున్నర ఏళ్ల కాలం ఉంది. తప్పులు సరిదిద్దుకునేందుకు సమయం కూడా ఉంది. అయితే కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం బలహీనం కావడం, తెలంగాణ కాంగ్రెస్ లో సైతం వర్గాలు నడుస్తుండడంతో కెసిఆర్ మరింత యాక్టివ్ అవుతున్నారు.ఏపీలో సైతం జగన్మోహన్ రెడ్డి చాలా రకాలుగా యాక్టివ్ అవుతున్నారు. పార్టీ నుంచి పెద్ద ఎత్తున నేతలు బయటకు వెళ్తున్నారు. అయితే వారి స్థానంలో కొత్త నియామకాలు చేపడుతున్నారు. పార్టీ నేతలపై దాడులతో పాటు కేసులను ప్రశ్నిస్తున్నారు. ఉగాది నుంచి ప్రజాక్షేత్రంలో అడుగు పెట్టాలని చూస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లో 2029 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని తేల్చి చెబుతున్నారు. అయితే ఇక్కడ కూడా టిడిపి కూటమికి నాలుగేళ్ల సమయం ఉంది. ఆపై అపర చాణిక్యుడు చంద్రబాబు ఉన్నారు. అంత ఈజీ కాదని తెలిసినా జగన్మోహన్ రెడ్డి మాత్రం పార్టీ శ్రేణుల్లో ఒక రకమైన ధైర్యం పెంచే ప్రయత్నం చేస్తున్నారు.అయితే ఒకేసారి స్నేహితులిద్దరూ తెరపైకి రావడం చర్చకు దారితీస్తోంది. వీరిద్దరూ పరస్పర రాజకీయ ప్రయోజనాలు చేసుకున్న వారే. కానీ ఇద్దరు తమ సొంత రాష్ట్రాల్లో ఓడిపోయారు. భారీ అంచనాలతో రంగంలోకి దిగి చతికిల పడ్డారు. అయితే ఇప్పుడు ఒకేసారి ఇద్దరు క్రియాశీలకం కావడం మాత్రం చర్చకు దారితీస్తోంది. ఒక ప్రత్యేక వ్యూహంతోనే ఇద్దరు ఒకేసారి జర్నీ ప్రారంభించినట్లు అర్థమవుతోంది. చూడాలి వారి వ్యూహం ఎంతవరకు ఫలిస్తుందో.

# సర్వేకు సమ్మర్ ఎఫెక్ట్...



**హైదరాబాద్, ఫిబ్రవరి 24, ( వెలుతురు)**
తెలంగాణలో జరుగుతున్న కులగణన సర్వేకు పెద్దగా రెస్పాన్స్ ఉండటం లేదు. ఎన్యుమరేటర్లు కూడా పెద్దగా పట్టించుకోవడం లేదు. ఉదయం నుంచి ఎండల తీవ్రత ఉండటంతో మొదటి విడత మాదిరిగా ఈ రీసర్వేలో మాత్రం ఎన్యుమరేటర్లు రీసర్వే చేయలేకపోతున్నారు. తెలంగాణలో ఈ నెల 16వ తేదీ నుంచి కులగణన సర్వే ప్రారంభమయింది. అయితే రీసర్వే లోనూ జనం అంతగా పాల్గొనడం లేదు. ప్రజలు ఎవరూ కులగణన సర్వేలో ఆసక్తి కనపర్చడం లేదు.గతంలో జరిగిన సర్వేలో పాల్గొనని వారి కోసం తెలంగాణ ప్రభుత్వం కొత్తగా ఈ సర్వేను నిర్వహించినా ప్రయోజనం ఎంత మాత్రం ఉంటుందన్నది అనేది సందేహంగానే కనపడుతుంది. ఇప్పటికి సర్వే ప్రారంభమై ఆరు రోజులవుతున్నా పెద్దగా సర్వే చేయలేదని సమచారం. హైదరాబాద్ నగరంలోనే తమ వివరాలను చెప్పేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. మొన్నటి సర్వేలోనూ హైదరాబాద్ లోనే ఎక్కువ మంది సర్వేకు దూరంగా ఉన్నారు. అందులో వివరాలు తమ ఆస్తుల సంగతి బయటపడతాయని భావించి భయాందోళనలకు గురవుతున్నారు. ఈ నెల 28వ తేదీ వరకూ కులగణన సర్వే జరుగుతుంది. తెలంగాణలో తొలి దశ సర్వే జరిగినప్పుడు తాళం లేని ఇళ్లు 3.56 లక్షల ఇళ్లు ఉన్నాయని గుర్తించారు. ఈ గృహాలకు చెందిన యజమానులు తిరిగి రీసర్వేలో పాల్గొనాలని ప్రభుత్వం మరో అవకాశమిచ్చింది. వి. కులగణన సర్వే ఆధారంగానే సంక్షేమ పథకాలను అందించే అవకాశాలన్నాయని తెలిసినా ప్రజలు ఆసక్తి కనపర్చడం లేద.ఇప్పటికి ఆరు రోజులవుతున్నా ఇంకా లక్ష ఇళ్ల సర్వే కూడా పూర్తి కాలేదని అధికారులు చెబుతున్నారు. ఇంకా నాలుగు రోజులు మాత్రమే సమయం ఉండటంతో మిగిలిన లక్షల్లో సర్వే పూర్తి అవుతుందన్న నమ్మకం లేదు. రీ సర్వేలోనూ పూర్తి స్థాయి సర్వే జరిగే అవకాశం లేదని తెలుస్తోంది. ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకున్నా ఫలితం లేకుండా పోయింది. తమ ఇళ్లకు రాని ఎన్యుమరేటర్లు రావాలంటే ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబర్ ను కూడా కేటాయించింది. కులగణన సర్వే లో పాల్గొనని వారు టోల్ ఫ్రీ 040,21111111 నెంబరుకు కాల్ చేయాలని కోరింది. ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపింది. అలాగే గ్రామీణ ప్రాంతాల్లోని ఎంపీడీవో కార్యాలయాలు, పట్టణాల్లోని వార్డు కార్యాలయాల్లో కులగణన సర్వే వివరాలను అందించ వచ్చని ప్రభుత్వం తెలిపింది. కానీ రెస్పాన్స్ అంతగా లేదు.

# వీణారెడ్డి ఎవరు...



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24, ( వెలుతురు)**
భారత్‌లో ఎన్నికల సమయంలో ఓటింగ్ శాతం పెంచేందుకు అంటూ బైడెన్ గవర్నమెంట్ 21 మిలియన్ డాలర్లు అంటే దాదాపుగా రూ.180 కోట్లు కేటాయించింది. అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ (యూఎస్ఏఐడీ) కింద ప్రతీ సారి ఎన్నికలు జరిగినప్పుడు ఈ నగదు ఇస్తూ ఉంటారు. అయితే ఈ సాయాన్ని ఈ సారి మేము ఎందుకు ఇవ్వాలని భారత్ దగ్గర బోలెడు డబ్బు ఉందని చెప్పి ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిలిపివేశారు. అయితే అసలు ఈ డబ్బులతో ఇండియాలో ఏం చేశారన్నది రకరకాల చర్చలను దారి తీస్తోంది. ఇప్పుడు అది మోడీని ఓడించడానికి బైడెన్ ప్రభుత్వం చేసిన పనిగా గుర్తించారు. భారత్ లో ఎవరినో గెలిపించేందుకు బైడెన్ ప్రయత్నం చేసిందని ఆయన అంటున్నారు.ఇపుడు ఇదే అంశం అధికార బీజేపీ, కాంగ్రెస్‌ల మధ్య పరస్పర విమర్శలు కొనసాగుతున్నాయి. భారత్‌లో ఓటింగ్ శాతం పెంచేందుకు యూఎస్ఏఐడీ అందజేసే సాయాన్ని నిలిపివేస్తున్నట్లు ఎలాన్ మస్క్ నేతృత్వంలోని అమెరికా గవర్నమెంట్ ఎఫిషియెన్సీ విభాగం (డోజ్) ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సాయం నిలివేతను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సమర్ధించారు. అంతేకాదు, భారత ఎన్నికల్లో జో బైడెన్ జోక్యం చేసుకున్నారని ఆయన పరోక్షంగా ఆరోపించడం సంచలనంగా మారింది.డబ్బులను కేటాయించడంతో పాటు యూఎస్ ఎయిడ్ తరపున ఎన్నికల్లో పని చేసేందుకు వీణా రెడ్డి అనే మహిళను బైడెన్ గవర్నమెంట్ ఇండియాకు పంపింది. ఇక్కడ ఆమె ఎన్నికల టైంలో చురుగ్గా వ్యవహరించారు. 2021లో భారత్‌కు వచ్చి 2024 సార్వత్రిక ఎన్నికలు ముగిసిన తర్వాత తిరిగి అమెరికా వెళ్లారని అధికార బీజేపీకి చెందిన ఎంపీ మహేశ్ జఠ్మలానీ ఆరోపించారు. ఆ సమయంలో వీణా రెడ్డి పాత్రపై విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ ట్విట్టర్ లో పోస్ట్ పెట్టారు. దీంతో వీణారెడ్డి పేరు ప్రస్తుతం వార్తల్లో నిలిచింది.వీణారెడ్డి భారతీయ అమెరికన్.. యూఎస్ ఏజెన్సీ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ (యూఎస్ఏఐడీ) ఇండియా-భూటాన్ మిషన్‌కు ఆమె 2021-24 సమయంలో డైరెక్టర్‌గా వ్యవహరించారు. భారత్‌లో ఓటింగ్ శాతం పెంచేందుకు అమెరికా సాయం చేయడంలో తాను కీలకంగా వ్యవహరించినట్లు ప్రచారం జరుగుతోంది. భారత్ ఎన్నికల్లో జోక్యం చేసుకున్నట్టు ట్రంప్ ఆరోపించారని, దీనిపై దర్యాప్తు చేపట్టాలని ఎంపీ జఠ్మలానీ కోరారు.ఇక్కడ అసలు విషయం ఏంటంటే.. 2012లో ఎన్నికల కమిషన్, యూఎస్ఏఐడీ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఇది ఓటింగ్ పెంచడానికి అని చెబుతున్నప్పటికీ బీజేపీ మాత్రం ఏదో కుట్ర ఉందని అనుమానాలు వ్యక్తం చేస్తుంది. ఇప్పుడు వీణారెడ్డి దేశంలో ఉన్న సమయంలో ఏం చేసిందో దర్యాప్తు చేయాలన్న డిమాండ్ ఈ కారణంగానే చేస్తోంది. వీణారెడ్డి ని యూఎస్ ఎయిడ్ కోసం నియమించినప్పుడు జగన్మోహన్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించిన ట్వీట్ కూడా వైరల్ గా మారింది .

# భారత్ పై ట్రంప్ పన్నుల భారం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24, ( వెలుతురు)**
భారత్ నుంచి అధికంగా ఎగుమతులు జరిగే దేశాల్లో అమెరికా మొదటి స్థానంలో ఉంటుంది. వ్యవసాయ రంగం నుంచి మొదలుకుని ఫార్మా రంగం వరకు.. అనేక రంగాల్లో మన ఉత్పత్తులు అమెరికా మార్కెట్లోకి అడుగు పెడుతున్నాయి. అక్కడ నుంచి మన దేశానికి పెద్ద ఎత్తున ఉత్పత్తులు వస్తున్నాయి. కానీ.. మన పంపించే ఉత్పత్తులపై అమెరికా నామమాత్రపు సుంకాలు విధిస్తుంటే.. భారత్ మాత్రం భారీగా సుంకాలు, టారీఫ్ లు విధిస్తోంది. ఈ విషయమై.. ఇప్పటికే అనేక సార్లు అసంతృప్తి వ్యక్తం చేస్తూ వస్తున్న ట్రంప్.. ప్రతికార పన్నుల విధానాన్ని అమలు చేస్తానంటూ ప్రతీన బూనాడు. అదే జరిగితే.. భారత్ నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే ఉత్పత్తుల ధరలు భారీగా పెరిగిపోతాయని అంచనా వేస్తున్నారు. ఈ టారిఫ్ ల విలువ ఎంతో తెలుసా.. ఏకంగా రూ.61 వేల కోట్లు. అవును.. ఈ మేరకు మన దేశీయ పరిశ్రమలు అదనంగా అమెరికాకు పన్నులు చెల్లించాల్సి ఉంటుంది.ఇటీవల మోదీ పర్యటనలోనూ ప్రతీకార ట్యాక్స్ లు ఉంటాయని తెలిపిన ట్రంప్.. ఏప్రిల్ మొదటి తారీఖున నూతన ట్యాక్సులపై క్లారిటీ ఇస్తానని ప్రకటించారు. దాంతో.. ఏం జరుగునుంది, ఏ విభాగాల్లో ట్యాక్సులు పెరగనున్నాయనే ఆందోళన దేశీయ ఎగుమతిదారుల్లో నెలకొని ఉంది. ఇప్పటి వరకు ఇరు దేశాల మధ్య ఉన్న వాణిజ్య అంతరం, ఇతర ట్యాక్స్ విధించే అవకాశాలున్న ఉత్పత్తుల జాబితాలోని వస్తువుల ఎగుమతుల పరిమాణాన్ని పరిశీలిస్తే.. ఏటా 7 బిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.61,000 కోట్లు.. మన నుంచి ట్రంప్ వసూలు చేసే అవకాశాలున్నాయంటున్నారు. అయితే.. ట్రంప్ నూతన ట్యాక్సులు ప్రకటించాకే.. పూర్తి స్థాయి క్లారిటీ వస్తుందని అంటున్నారు. అప్పుడే.. మన ఎగుమతులపై ఎలాంటి ప్రభావం ఉండనుందో అంచనాలు రాగలుగుతామని ప్రభుత్వ అధికారులు అంటున్నారుఅమెరికా- భారత్ మధ్య వాణిజ్యంలో.. భారతే పై చెయ్యిలో ఉంది. మన దేశం నుంచే అత్యధిక ఎగుమతులు జరుగుతున్నాయి. గతేడాది ఇరుదేశాల మధ్య వాణిజ్యాన్ని పరిశీలిస్తే.. భారత్ నుంచి 74 బిలియన్ డాలర్ల మేర ఉత్పత్తులు అమెరికాలోకి వెళితే.. అక్కడి నుంచి మన దగ్గరకు 42 బిలియన్ డాలర్ల మేర మాత్రమే దిగుమతులు జరిగాయి. అదే తీరుగా.. ట్రంప్ ఆరోపిస్తున్న పన్నుల విధానాన్ని పరిశీలిస్తే.. మన దేశం



అమెరికా ఉత్పత్తులపై సరాసరి 11 శాతం టారిఫ్ వసులూ చేస్తుండగా, అమెరికాలోమాత్రం 2.8 శాతమే కావడం గమనార్హం. రెండు దేశాల మధ్య టారిఫ్ వ్యత్యాసం 8.2% అధికం గా ఉండడమే ట్రంప్ ఆగ్రహానికి కారణం.ఇక విభాగాల వారీగా పరిశీలిస్తే.. భారత్ నుంచి వివిధ రసాయనాలు, లోహ ఉత్పత్తులు, ఆర్నమెంట్లు, ఆటోమొబైల్, ఫార్మా, ప్రాసెసింగ్ ఫుడ్ రంగాలపై ఎక్కువగా ప్రభావం పడనుంది. కాగా.. అభరణాల విభాగంలో.. ముత్యాలు, రత్నాభరణాలు వంటివే అత్యధికంగా.. 8.5 బి. డాలర్ల మేర ఉత్పత్తులు అమెరికాకు పంపించాము. ఆ తర్వాత అత్యధికంగా ఫార్మా 8 బి.డా, పెట్రో రసాయన ఉత్పత్తులు 4 బి.డా మేర ఎగుమతి అయ్యాయి. ఇక.. అమెరికా నుంచి మన దేశానికి వచ్చిన ఉత్పత్తుల్లో చెక్క ఉత్పత్తులు, మెషినరీ ఐటమ్స్ పై 7%, పాదరక్షలు, రవాణా సామగ్రిపై 15-20% శాతం పన్నులు వసూలు చేసిన భారత్.. ఆహార వస్తువులపై 68% శాతం టారిఫ్ లను రాబట్టింది. దేశీయ ఆహార పరిశ్రమను రక్షించుకునేందుకు ఇలా.. భారీ సుంకాల్ని అమలు చేస్తున్నట్లు చెబుతున్నారు. కానీ.. ఇరువైపుల నుంచి చూసినప్పుడు ఇది ఆమోదయోగ్యం కాదు అంటున్నారు.. అమెరికన్ అధికారులు.ఇక.. ఈ రంగాల కంటే వ్యవసాయ ఉత్పత్తులు, మోటార్ సైకిళ్లపై విధిస్తున్న పన్నులపై ట్రంప్ తీవ్ర ఆగ్రహంగా ఉన్నారు. అత్యంత ప్రాధాన్య దేశం (ఎమ్ఎఫ్ఎన్) కింద మన వ్యవసాయ ఉత్పత్తులపై అమెరికా కేవలం 5% టారిఫ్ నే వసూలు చేస్తోంది. కానీ.. మనదేశం మాత్రం అమెరికా నుంచి వచ్చే వ్యవసాయ ఉత్పత్తులపై ఏకంగా 39% పన్నులు రాబడుతోంది. అలాగే.. అమెరికా మోటార్ సైకిళ్లపై అయితే 100% సుంకం అమలు చేస్తూ.. దిగుమతుల్ని నియంత్రించేందుకు శతవిధాల ప్రయత్నాలు చేస్తోంది. ఇదే సందర్భంలో.. మన దేశం నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే మోటార్ సైకిళ్లపై అమెరికా 2.4% టారిఫ్ మాత్రమే విధిస్తున్నట్లు వాషింగ్టన్ స్పష్టం చేస్తోంది. ఇలా.. అనేక రకాల వివాదాలున్న నేపథ్యంలో.. ట్రంప్ ప్రతీకార టారిఫ్ లను విధిస్తే.. మన ఎగుమతిదారులకు మరింత భారం తప్పదు అంటున్నారు. ఈ పరిస్థితుల నుంచి తప్పించుకునేందుకు అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడం మేలని అంటున్నారు.

# 37 కిలోమీటర్లు..24 స్టేషన్లు

## మెట్రో అప్ డేట్ డిటైల్స్...

**హైదరాబాద్, ఫిబ్రవరి 24, ( వెలుతురు)**
హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణపై కీలక ప్రకటన వచ్చేసింది. ఇన్ని రోజులు ప్రతిపాదనలు, డీపీఆర్ అంటూ రకరకాల ఊహాగానాలు తెరపైకి వచ్చాయి. ఇప్పుడు మాత్రం హైదరాబాద్ మెట్రోరైలు సంస్థే అధికారికంగా ప్రకటించింది. స్టేషన్లు, విస్తరణ ప్రాంతాలు అన్నింటినీ మ్యాప్స్‌తోపాటు ఎక్స్ ఖాతాలో షేర్ చేసింది. మెట్రో రైలు మార్గాన్ని శంషాబాద్ ఎయిపోర్టు వరకు విస్తరించాలని ఎప్పటి నుంచే ప్రతిపాదనలు ఉన్నాయి. ఇప్పటి వరకు ప్రభుత్వాలు ప్రకటించడమే తప్ప అధికారిక ప్రకటన రాలేదు. తొలిసారి హైదరాబాద్ మెట్రో సంస్థ దీనిపై స్పష్టమైన ప్రకటన చేసింది. రెండో దశ మెట్రో నాగోల్ నుంచి రాజీవ్ గాంధీ ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్టు వరకు విస్తరించబోతున్నట్టు తెలిపారు. దాదాపు 37 కిలోమీటర్లు ఉండే ఈ రూట్‌లో 24 స్టేషన్లు రానున్నాయి. మెట్రో సంస్థ చెప్పినట్టు ఆ స్టేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి. ఈ రూట్‌ను ప్రత్యేకంగా ఉంచోతున్నట్టు స్పష్టమవుతోంది. అందుకే స్టార్టింగ్ పాయింట్ కనెక్టింగ్ పాయింట్స్‌కు ఎయిర్‌పోర్టు అని ప్రత్యేకంగా మార్కింగ్ చేశారు. నాగోల్(ఎయిర్ పోర్టు), నాగోల్ ఎక్స్ రోడ్డు, అల్కాపురి, కామినేని హస్పిటల్, ఎల్బీనగర్(ఎయిర్ పోర్ట్), బైరమాల్‌గూడ, మైత్రీనగర్, కర్మాన్‌ఘాట్, చంపాపేట్, ఓవైసీ హస్పిటల్, డీఆర్డీఓ, కంచాన్ బాగ్, బాలాపూర్ రోడ్డు, చాంద్రాయన్ గుట్ట, బండ్లగుడ రోడ్, మైలార్‌దేవ్‌పల్లి, కాటేదాన్, ఆరాంఘర్, న్యూ హైకోర్టు, గగన్ పహాడ్, శాతంరాయి, సిద్దాంతి, శంషాబాద్, కార్గో, రాజీవ్ గాంధీ అంతర్జాతీయ ఎయిర్ పోర్ట్ లను ప్రత్యేక స్టేషన్‌లుగా చేయనున్నారు. ప్రస్తుతం సర్వీస్ అందిస్తున్న మెట్రో కేవలం 69 కిలోమీటర్లు మాత్రమే. ఇప్పుడు దాదాపు 161.4 కిలోమీటర్ల మేరకు విస్తరంచబోతున్నారు. దీంతో మొత్తం కలిసి 230 కిలోమీటర్లకుపైగా ప్రాంతానికి మెట్రో సర్వీస్లు అందుతాయి. ఇప్పటి వరకు ఢిల్లీ మెట్రో మాత్రమే ఎక్కువ దూరం సర్వీస్లు అందిస్తోంది. రెండో దశ పూర్తి అయితే ఢిల్లీ స్థాయికి హైదరాబాద్ మెట్రో చేరుకుంటుంది. హైదరాబాద్ ఏ మూల నుంచి ఏ మూలైనా వెళ్లేలా రెండో దశ మెట్రో విస్తరణ చేపడుతోంది ప్రభుత్వం. ఆ ప్లాన్‌తోనే డీపీఆర్ రెడీ చేసి కేంద్రానికి పంపించారు. కేవలం ఎయిర్ పోర్టు వరకే కాకుండా కొత్త నిర్మిస్తున్న ఫోర్త్ సిటీ వరకు కూడా సేవలు అందుబాటులోకి తీసుకురానున్నారు. ఫోర్త్ సిటీ వరకు నిర్మించే కొత్త రూట్‌ను ఔటర్ రింగు రోడ్డు పై నుంచి తుక్కుగూడ, కొంగరకలాన్, రంగారెడ్డి కలెక్టరేట్ మీర్‌ఖాన్‌పేట వరకు కొత్తగా మెట్రో రూట్ నిర్మించనున్నారు. ఈ నిర్మాణంతోపాటు ఇప్పుడు ఉన్న రూట్‌లను పొడగించనబోతున్నారు. అంటే ఎల్బీనగర్ నుంచి మియాపూర్ వరకు ఉన్న కారిడార్-1 కేవలం 29 కిలోమీటర్లే ఉంది. దీన్ని మరో ఇరవై కిలోమీటర్లకు విస్తరిస్తారు. మియాపూర్ నుంచి పటాన్‌చెరు వరకు దాదాపు 13 కిలోమీటర్లు విస్తరిస్తారు. అటు ఎల్బీ నగర్ నుంచి హయత్‌నగర్ వరకు ఏడు కిలోమీటర్లు విస్తరిస్తారు. ఇలా ఈ కారిడార్ -1ను యాభై కిలోమీటర్ల వరకు విస్తరిస్తారు. జేబీఎస్ నుంచి ఎంజీబీఎస్ మధ్య ఉన్న రెండో కారిడార్ ప్రస్తుత నిడివి 11 కిలోమీటర్లే. దీన్ని దాదాపు 30 కిలోమీటర్ల వరకు పొడిగిస్తారు. ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు ఏడున్నర కిలోమీటర్లు విస్తరిస్తారు. జేబీఎస్ నుంచి శామీర్‌పేట వరకు 22 కిలోమీటర్లు పొడిగిస్తారు. ఇదే రూట్‌లో అంటే ప్యారడైజ్ వద్ద ఉన్న స్టేషన్ నుంచి బోయిన్‌పల్లి, సుచిత్ర, మేడ్చల్ వరకు 23 కిలోమీటర్లు విస్తరిస్తూ కొత్త రూట్ వేస్తారు. మూడో కారిడార్ నాగోల్ నుంచి రాయదుర్గం వరకు ఉంది. 29 కిలోమీటర్లు ఉన్న ఈ కారిడార్‌ను కూడా ముప్పైకిపైగా కిలోమీటర్లు విస్తరిస్తారు. నాగోల్ రూట్‌ను శంషాబాద్‌వరకు పొడిగించడమే కాకుండా అక్కడ ఎల్బీనగర్‌కు అనుసంధానిస్తారు. అటు రాయదుర్గం మెట్రోస్టేషన్ నుంచి కోకాపేట నియోపోలీస్ లేఅవుట్ వరకు కొత్త రూట్ నిర్మిస్తారు. ఇలా హైదరాబాద్‌లో ఏ ప్రాంతం నుంచి ఏ ప్రాంతానికి చేరుకోవాలన్నా తక్కువ టైంలోనే చేరుకునేలా మెట్రో రూట్ సిద్ధం చేసి కేంద్రానికి పంపించారు. అక్కడి నుంచి అనుమతి వచ్చిన వెంటనే పనులు ప్రారంభించబోతున్నారు.



Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com